
గత సారంగుల పై మెయిన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
22-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 352, పేజీలు : 10+4 వెల : 6.50

సముద్ర తీరంలో ప్రధాని మోడీ ప్రాణాయామం



2లో



## అసోం ప్రభుత్వం బెదరించినా నా యాత్ర ఆగదు: రాహుల్

**బిశ్వనాథ్‌చరియాలి(అస్సాం), జనవరి 21:** అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను తాను చేపట్టిన భారత్‌జోడో న్యాయ్‌యాత్రకు వెళ్లవదనదని బెదిరింపులకు గురిచేస్తోందని ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ఆదివారం కూడలి సమావేశంలో అసోం ముఖ్యమంత్రి, బిజెపిలపై నిప్పులు కురిపించారు. రాష్ట్రప్రభుత్వం, బిజెపి బెదిరింపులకు గురిచేస్తున్నా ప్రజలు తనను కలిసేందుకు వస్తున్నారని, ప్రభుత్వ హెచ్చరికలు లక్ష్యపెట్టడంలేదన్నారు. అలాగే అసోం ప్రభుత్వం ఇప్పటికే తమ యాత్రకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తోందని స్పష్టంచేసారు. బిశ్వనాథ్ చరియాలిలో హాజరయిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిజెపిపై కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. యాత్రలో తాము సుదీర్ఘప్రసంగాలేమీ చేయడంలేదని, ప్రతి రోజు ఏడెనిమిది కిలోమీటర్లుప్రయాణిస్తున్నట్లు తెలిపారు. అనేక బృందాలతోను, ప్రజలతోను నేరుగా ముఖాముఖి చర్చలుజరిపి వారి సమస్యలను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటంచేసేందుకే ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో బిజెపిని మట్టికరిపిస్తుందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఎన్ని హెచ్చరికలు ఎదురయినా, దాడులు జరిపినా ప్రజలకోసమే పనిచేస్తున్నారని చెప్పారు. అసోంలో నాలుగోరోజు న్యాయ్‌యాత్ర కొనసాగుతోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో రాత్రి బసచేసిన తర్వాత మళ్లీ ప్రారంభించారు.



# అదిగో అయోధ్య... బాలరాముడదిగో!

## వైభవోపేతంగా నేడే ప్రతిష్ఠాపన మహోత్సవం

### ప్రధాని మోడీచే విగ్రహ ప్రాణప్రతిష్ఠ

### ప్రపంచం దృష్టంతా అయోధ్యపైనే

### అధికసంఖ్యలో హాజరైన దేశ, విదేశ ప్రతినిధులు

### జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన అయోధ్య

### ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రామ మందిరం

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తు ప్రజానీకం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. శతాబ్దాలనాటి కల నేడు నెరవేరబోతోంది. హిందూధర్మం నలుచెరగులా కదలాడే అయోధ్యలో అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతోంది. రికార్డు కాలంలోనే అద్వితీయ రూపశిల్పనైపుణ్యంతో ఈమందిరం నిర్మించారు. మరికొంత నిర్మాణపనులు ఉన్నప్పటికీ ముందుగా నిశ్చయించిన తేదీ 22వ తేదీ మధ్యాహ్నం 12.20 గంటలనుంచి ఒంటిగంటలోపే ఈ విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవం జరుగుతాయి. గర్భగుడిలోనికి కేవలం అతికొద్దిమందిని మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రధానిమోడీతోపాటు యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్, అయోధ్యరామమందిర నిర్మాణట్రస్టు ఛైర్మన్ చంపత్‌రాయ్ మరో ఇద్దరు మినహా మరెవ్వరికీ అనుమతినివ్వలేదు. మిగిలిన ప్రముఖులంతాకూడా గర్భగుడి బయటినుంచే వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేసారు. కాశీనుంచి విచ్చేసిన ప్రధాన ప్రముఖ అర్చుకుని ఆధ్వర్యం ≫2



## ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ వసతులు

### ప్రతి పాఠశాలలో అంతర్జాలం

### అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన: సిఎం జగన్

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** చదువు అనేక సమస్యలకు పరిష్కారమని గుర్తించినందునే ప్రభుత్వం పేదలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తుందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు, మన ప్రభుత్వ బడి పిల్లలు అంతర్జాతీయ వేదికపై అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ, మన విద్యా విధానాన్ని గురించి వివరిస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎక్కడ పేదలకు విద్యను అందించేవిషయంలో మనం రాజీపడే ప్రసక్తి లేదు. ఈ పరిస్థితిని చూసి కొందరు కడుపుమంటంతో ఇబ్బంది పడుతున్నారు. అస్సలు ప్రభుత్వ విద్యనే నిర్వీర్యం చేయాలని భావించిన వారికి మన అమలు చేస్తున్న విధానాలు నచ్చక విలువలు మరచి మాట్లాడుతున్నారన్నారు. నాడు, నేడు రెండో విడుత పనులకు సంబంధించి విద్యారంగ అధికారులకు ఆయన కీలకాదేశాలను ఇస్తూ పనులు



తక్షణం పూర్తికావాలన్నారు. ఈ నెలాఖరుకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలన్నారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు. ≫2

# 'హోదా' సాధనలో సర్కార్ విఫలం



ఆదివారం విజయవాడలో షర్మిలకు నియామకపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేతలు

### జగన్, చంద్రబాబు ఇద్దరూ రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు

### రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే వైఎస్ ఆశ

### పిసిసి చీఫ్‌గా ప్రమాణం చేసిన షర్మిల

### ఆమె కాన్వాయ్‌ని అడ్డుకొన్న పోలీసులు

### 24న ఇచ్ఛాపురం నుంచి షర్మిల పర్యటనలు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో విఫలమైందని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఈ విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం, ఇప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేదని వ్యాఖ్యానించారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ, టిడిపి దొందూ దొందనేని, ఇవి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మలన్నారు. విజయవాడలో ఆదివారం ఆమె కానూరులోని ఓ ప్రత్యేక సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి షర్మిల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపైన, విపక్షం తెలుగుదేశంపైన ఘాటుగా విరుచుకుని పడ్డారు. ప్రత్యేక హోదా విషయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుతముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ≫2

## అసైన్డ్ ల్యాండ్స్‌కు మార్కెట్ విలువ మేరకే పరిహారం

### - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రయోజనాల కోసం, భూసేకరణ నిమిత్తం పేదలకు పంపిణీ చేసిన ఎసైన్ట్ ల్యాండ్స్‌ను వెనక్కు తీసుకుంటే వాటికి మార్కెట్ విలువను అనుసరించి మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ అంశాన్ని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎసైన్‌మెంట్ చట్టం-1977 చట్టంలో పలు సవరణలు చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ నోటిఫికేషన్ జారీ చేసారు. వీటిని అనుసరించి ఎసైన్డ్ భూములు కలిగిన వారికి ఇతర భూములు యాజమానులతో సమానంగానే మార్కెట్ విలువల్ని అనుసరించి చెల్లింపులు జరుగుతాయని, ఈ విషయంలో సంప్రదింపులకు అవకాశం లేదని పేర్కొన్నారు. భూసేకరణ చట్టం-2013 ప్రకారం, భూముల్ని సేకరించినప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ కంటే యాజమానులు ఎక్కువ డిమాండ్ చేసిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ≫2

## బాబును సిఎం చేయడం షర్మిల లక్ష్యమా?

### -ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును ఎలా సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉనికి లేని పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వైఎస్ఆర్ కుటుంబాన్ని బజారున పడేసిన కాంగ్రెస్‌కు షర్మిల నాయకత్వం వహించడం అన్యాయమన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన సజ్జల షర్మిల వాడిన భాష, యాస సరికాదన్నారు. వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా సిఎం జగన్ నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ వారసుడిగా సిఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.

వైఎస్ఆర్ మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ ఇబ్బందులకు గురిచేసిందన్నారు. సిఎం వైఎస్ జగన్‌పై పెట్టినవి అక్రమ కేసులని గులాం నబీ అజాదే చెప్పారు. వైఎస్సార్ పేరును ఎఫ్‌ఐఆర్‌లో చేర్చింది కాంగ్రెస్సే అన్నారు. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ గురించి ఏం తెలుసునన్నారు. షర్మిల తెలంగాణా నుంచి ఏపీకి హఠాత్తుగా ఎందుకొచ్చారు. ఆ పార్టీ తరపున షర్మిల ఇక్కడకు వచ్చి ఏం చేస్తారన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ షర్మిలను ఎందుకు గుర్తించలేదన్నారు. తెలంగాణాలో పోటీ చేస్తానన్న షర్మిల ఎందుకు వెనకడుగు వేసారు. ఎపిలో ఎవరికి ఆయుధంలా ఉపయోగపడాలని ≫2





అసోంలోని రాజీఘర్ వద్ద ఆదివారం భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ

# సర్కార్ విఫలం

>>ప్రయోజనాలను తాకట్టుపెట్టారన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు రావడంతో పాటు పన్ను రాయితీలు లభిస్తాయన్నారు.యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దాన్ని తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారన్నారు.హోదా కోసం చంద్రబాబు ఎప్పుడైనా ఉద్యమం చేసారా? ఉద్యమించే వాళ్లను జైల్లో పెట్టారన్నారు.జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం నిరాహారదీక్షలు కూడా చేసారు.సిఎం అయిన తరువాత జగన్ ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేసారా అన్నారు. రాజధాని అమరావతిని చంద్ర బాబు పూర్తి చేయలేదు.జగన్ మూడు రాజధా నులని చెప్పి ఒక్కటీ చేయలేదన్నారు. రాజధాని ఏదంటే ఇప్పుడు ఏమీ అర్ధంకాని పరిస్థితి. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలోనే పోలవరం ప్రాజెక్టు కుడి,ఎడమ కాల్వల పనులు పూర్తి అయ్యాయి,చంద్రబాబు వచ్చి చేసిందేమిటి? ఇప్పటి ప్రభుత్వం ఏమీ చేస్తుందన్నారు.అప్పులేని రైతు ఉన్నాడా,రైతులు ఆత్మహత్యలు చేసుకుం టుంటే ఎవ్వరు పట్టించుకునే వారెవ్వరు అన్నారు. విదేశాల్లోని నల్లధనం తీసుకుని వస్తామన్న భారతీయ జనతా పార్టీ హామీ ఏమైందన్నారు.22 మంది వైకాంగ్రెస్పార్టీ ఎంపీలు,ముగ్గురు తెలుగు దేశం పార్టీ ఎంపీలు కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ చేతుల్లో ఉన్నారన్నారు.ఆ పార్టీ ఏం చెబితే అది చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న అప్పు రూ.లక్షకోట్లు,చంద్రబాబు రూ.రెండు లక్షల కోట్లు చేస్తే, ప్రస్తుతం సీఎం జగన్ ప్రభుత్వం భారీగానే అప్పులు చేసిందన్నారు. కార్పోరేషన్ రుణాలు ఇతర బకాయిలన్ని కలిపితే రూ.10లక్షల కోట్లు అప్పుల భారం రాష్ట్రంపై ఉందన్నారు.ఇంత అప్పు చేసినా రాష్ట్ర అభివృద్ధి జరిగిందా? అని భూతద్దంలో వెతికినా కనిపించద న్నారు. రాష్ట్రానికి రాజధాని ఉందా? విజయ వాడలో కనీసం ఒక మెట్రో అయినా ఉందా?ఈ పదేళ్లలో కనీసం 10 పరిశ్రమలు వచ్చాయా? రోడ్డు వేసుకోవడానికి కూడా నిధుల్లేని పరిస్థితి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి అన్నారు.దేనికి డబ్బులేదు, అభివృద్ధి జరుగడం లేదు,దళితులపై దాడులు మాత్రం పెరిగాయి,ఎక్కడ చూసినా ఇసుక అక్రమ తవ్వకాలు,దోపిడి జరుగుతున్నాయన్నారు.అధికార పార్టీకే కాదు,విపక్షం అక్రమాలు చేస్తుందన్నారు. దేశంలో భారతీయ జనతాపార్టీ లౌకిక రాజ్యం ఉనికి లేకుండా చేస్తోందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న తన తండ్రి ఆశయాన్ని నెరవేరుస్తామన్నారు.అంతకు ముందు ఆంధ్రరత్నకి కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను స్వీకరించిన షర్మిల ప్రయాణిస్తున్న కాన్వాయ్ను పోలీసులు అడ్డుకు న్నారు. ఎనికేపాడు దగ్గర కాంగ్రెస్ పార్టీ ర్యాలీగా వెళ్తున్న వాహనాలను దారి మళ్లించారు.దాదాపు 20 నిమిషాల పాటు రోడ్డు మీదనే షర్మిల కారును పోలీసులు నిలిపివేసారు.దీంతో తమ పార్టీ వాహనాలను డైవర్ట్ చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీతో పాటు,పలువురు కార్యకర్తలు రోడ్డు మీద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సంగతి తెలిసి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బందరు-విజయవాడ రోడ్డుపై రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తు దని షర్మిల తీవ్ర ఆరోపణలు చేసారు.చివరికి కాన్వాయ్ ముందుకు సాగింది.ఈ పరిణామాల నడుమ ఆంధ్రరత్నభవన్కు షర్మిల చేరుకున్నారు. పిసిసి చైర్మన్ బాధ్యతలను స్వీకరించి పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 24 నుంచి రాష్ట్ర పర్యటనను ఇచ్ఛాపురం నుంచి ప్రారంభిం చాలని నిర్ణయించారు.

# బాలరాముడదిగో!

>>లోనే ప్రతిష్ట జరుగుతుంది. భక్తజనం నేల నలుదెరగులనుంచి రావడంతోఇప్పుడు రామనామ జపంతో మారుమోగుతోంది. భక్తుల నుదిటిపై జైశ్రీరామ్ నినాదాలే కనిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా భక్తబృందం భజనలతో అయోధ్య నిండిపోయింది. రామనామ జపంతోపాటు భజనలు, శ్రీరాముడు సీత రామాయణం సమగ్ర కథనం వివరించేపాటలతో అయోధ్య దద్దరిల్లిపోతోంది. చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా రామాలయ ప్రారంభోత్సవం జరుగుతోంది. కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్యరామమందిరంలోకి బాలరాముడు ప్రవేశించేందుకు మార్గం సుగమం అయింది. ప్రపంచంలోనే అతిపెద్ద మూడో హిందూ దేవాలయంగా అయోధ్య రామమందిరం రూపుదిద్దుకుంది. సుమారు 1300 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తి అయింది. మూడు దశలుగా ఈ ఆలయ నిర్మాణం పూర్తిచేయనున్నారు. ప్రధాన మార్గం ఇరువైపులా జైశ్రీరాం జెండాలు, శ్రీరాముని ఫ్లెక్సీలతో నింపివేశారు. శ్రీలంకలో రావణ వధ అనంతరం వచ్చినసీతారాములకు అయోధ్యలో అంగరంగవైభవంగా పట్టాభిషేకం జరిగిన దృశ్యాలను మొదటి అంతస్తులో ఏర్పాటుచేసారు. సీతారామ లక్ష్మణభరత శత్రుఘ్నులు ఆంజనేయుడి విగ్రహాలను రాజస్థాన్ తెల్లరాయితో నిర్మించారు. అయోధ్యకు దేశ నలుమూలలనుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. రామాలయ సందర్శనం కోసం విదేశీ యాత్రికులు, దేశంలోని ప్రముఖ పర్యాటకులందరూ విక్షించేవిధంగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానసర్వీసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ సెలబ్రిటీలతోపాటు వివిధ రంగాల ప్రముఖులు, క్రికెట్ సెలబ్రిటీలకు ఆహ్వానాలు స్వయంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వెళ్లి అందించడంతో వారంతా ఇప్పటికే అయోధ్యకు చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉగ్ర కార్యకలాపాలకు దుర్భేద్యంగా అయోధ్యను తీర్చిదిద్దడంలో యూపి ప్రభుత్వం సఫలం అయింది. సుమారు 40వేలమందికిపైగా పోలీసులతో బందోబస్తును ఏర్పాటుచేసారు. స్పెషల్బలగాలు, యుపిఎస్పి, సిపిఎఫ్, సిఐఎస్ఎఫ్ వంటివే కాకుండా మరోవైపు కేంద్ర నిఘా ఏజెన్సీలు కూడా అయోధ్యపై దృష్టిపెట్టాయి.

**మూలవిరాట్గా కొత్త విగ్రహం, ఉత్సవ మూర్తిగా పాతవిగ్రహం**

దిగువ అంతస్తులో బాలరాముడు, మొదటి అంతస్తులో పట్టాభిరాముడు దర్శనం ఇస్తుండటం ఒక విశేషం అయితే దిగువ అంతస్తులోనే బాలరాముడితోపాటు పురాతన విగ్రహం కూడా దర్శనానికి ఏర్పాటుచేసారు. 1947లో రాముడి విగ్రహం వెలుగుచూసింది. గుర్తించిన వెంటనే సమీపంలోనే ఉంచి పూజలుచేస్తున్నారు. ఆలయప్రాంగణంలోని తాత్కాలిక మందిరంలో బాలరాముడు పూజలందుకుంటున్నాడు. కొత్తవిగ్రహం ప్రాణప్రతిష్టకు సిద్ధంచేసిన తరుణంలో పాతవిగ్రహాన్ని కూడా దిగువ అంతస్తులో బాలరాముడి విగ్రహం ముందే పాతవిగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించనున్నారు. 30 అడుగుల దూరంనుంచి భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. దశాబ్దాలుగాపూజలందుకుంటున్న పాతవిగ్రహాన్ని కూడా గర్భాలయంలోనే ప్రతిష్టించాలని నిర్ణయించారు. కొత్తవిగ్రహాన్ని మూల విరాట్గాను, పాతవిగ్రహాన్ని ఉత్స మూర్తిగాను మారుస్తున్నారు. ప్రత్యేక పూజాదికాలకోసం ఉత్సవ విగ్రహం వివిధప్రాంతాలకు సైతం వెళుతుంది. మూలవిరాట్ గర్భాలయంలోనే స్థిరంగా ఉంటుంది. ఆదివిగ్రహం 15 అడుగుల ఎత్తు 20 అడుగుల పొడవుతో జటాయువు కంచు విగ్రహాన్ని కూడా రూపొందించారు. అక్కడే కుబేరటీలాపై ప్రతిష్టించే విగ్రహం మూలామూర్తివైపు ధ్యానముద్రలోచూస్తు ఉండేలా ప్రముఖ శిల్పి పద్మభూషణ్రామ్ సుతార్ సిద్ధంచేసారు.దక్షిణాది శైలిలో కాకుండా ఉత్తరాది శైలి అంటే నాగరశైలిలో రూపొందిస్తున్నారు. ఆలయ ప్రవేశం వద్ద భారీ ఎత్తున గాలిగోపురం నిర్మించేందుకు నిర్ణయించారు. దేశం నలుమూలలనుంచి ఇటుకలను పంపించారు. నాలుగు లక్షలగ్రామాలనుంచి నాలుగు న్నర లక్షల ఇటుకలు అయోధ్యకు చేరాయి. ఆలయాన్ని పూర్తి రాతికట్టడంగానిర్మిస్తున్నందున ఇటుకల వాడకం సాధ్యం కాలేదు. అయితే వాటిని ఆలయ పునాదుల్లో వినియోగించింది. ఇప్పుడు ఈ ఇటుకలన్నీ ఆలయ పునాదిలో శాశ్వతంగా నిలుస్తాయి. అలాగే 60 కిలోల బంగారంతో తలుపులకు బంగారు తాపడంచేస్తున్నారు. అన్ని తలుపులకు కలిపి 60 కిలోల బంగారం వినియోగిస్తున్నారు. తలుపులపై ఉన్న నగిషీల తరహాలోనే బంగారు తాపడంపైనా సిద్ధంచేస్తారు.

**ఆరంభం అయిన వేడుకలు**

బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈనెల 16 నుంచే మొదలయ్యాయి..హోమాలు, జపాలు ఇతరప్రధాన క్రతువులతోపాటు బాలరాముడి విగ్రహానికి శోభాయాత్ర నిర్వహిస్తారు. తెల్లవారుజామునే సరయూనదిలో విగ్రహానికి స్నానం చేయించి నేత్రపర్వంగాశోభాయాత్రతో పట్టణానికి తరలిస్తారు. అక్కడ అతిపురాతన ఆలయాల సందర్శన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్ఠకు తరలిస్తారు. అప్పటివరకూ విగ్రహ నేత్రాలను కప్పి ఉంచుతారు. బాలరాముడు అప్పట్లో అయోధ్యలో స్నానపానాదులుచేస్తూ సంచరించిన తరహాలోనే ఈ వేడుక నిర్వహిస్తున్నారు.



రిపబ్లిక్డే వేడుకలకోసం ఢిల్లీలో ఆదివారం రిహార్సల్ జరుపుతున్న జవాన్లు

# సముద్ర తీరంలో ప్రధాని మోడీ ప్రాణాయామం

**చెన్నై, జనవరి 21:** రామసేతు వద్ద ప్రధాని నరేంద్ర మోడీప్రాణాయామం చేసారు. సముద్ర నీటితో ప్రార్థనలు చేసారు. తీరంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణంతో సంబంధం ఉన్న తమిళనాడులోని అరిచల్మునై జిల్లాలో ప్రధానిమోడీ పర్యటించారు. రాత్రి రామేశ్వరంలో బసచేసిన మోడీ రామసేతు నిర్మించిన ప్రదేశంగా పేరుపొందిన అరిచల్మునైకి వెళ్లారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రదేశాలను మూడురోజుల పర్యటనలోప్రధానిమోడీ ముగించారు. చెన్నైలో ఖేలో ఇండియా ప్రారం భించిన తర్వాత శ్రీరంగంలోని రంగనాథస్వామి, రామేశ్వరంలోని అరుల్మిగు రామనాథస్వామి ఆల యాలు సందర్శించారు. అయోధ్య రామమందిరంలో జనవరి 22న బాల రాముని ప్రాణప్రతిష్ఠ జరగనుంది. ఇందు కోసంప్రధానిమోడీ 11రోజులపాటు అనుష్ఠానం కూడా నిర్వహించారు. సుమారు ఎనిమిదివేల మందికిపైగా వస్తున్న విశిష్ట అతిథులతోపాటు లక్ష లాదిగా భక్తులు కూడా అయోధ్యకు పోటెత్తు తున్నారు. ప్రత్యేకించి రామాయణ కాలం నాటి రామసేతు ప్రాంతంలో ప్రధాని పూజలుచేసి ప్రత్యేక ప్రార్థనలుచేసారు. అక్కడే సముద్ర తీరంలో ప్రాణాయామం చేసారు.

# జనసేనలో చేరుతున్నా

## - మచిలీపట్టణం ఎంపి వల్లభనేని బాలశౌరి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర అవమానాలను తట్టుకోలేకనే వైఎస్సార్సీపీకి రాజీనామా చేసానని మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేసారు.ఇప్పటికే పవన్ కళ్యాణ్ను కలిసానన్నారు. త్వరలోనే జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఆదివారం కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామిని దర్శిం చుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్తో ఇటీవల రెండు గంటల పాటు చర్చించానన్నారు.రాష్ట్ర అభివృద్ధి పోలవరం ప్రాజెక్టు సహ అన్ని అంశాలపై ఆయనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు.పవన్ నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించుకున్నా, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అంకితం చేయడమే తన ధ్యేయం అన్నారు.మచిలీపట్టణం,అవనిగడ్డ ఎప్పుడు నా గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు.

# పరిహారం

>>సంప్రదింపులు జరుపుతారు.ఇరువర్గాల వారికి ఆమోదయోగ్యమైన ధరను ప్రకటిస్తారు.అయితే ఎస్సైన్డ్ భూముల విషయంలో ఇలాంటి అవకాశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇక రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సాగు భూములపై 20 ఏళ్ల,ఇంటి స్థలాలపై పదేళ్ల అనంతరం యాజమాన్య హక్కులు లభించే వారి జాబితాల్ని మండల తహసీల్దార్ ప్రకటిస్తారు.అభ్యంతరాలు స్వీకరించాక తుది జాబితాల్ని ప్రభుత్వం నిర్దేశించిన ఫాం-6,ఫాం-7 ద్వారా జిల్లా కలెక్టర్కు నివేదిస్తారు.ఆయన ఆమోదించిన అనంతరం భూముల్ని జిల్లా నిషిద్ధ జాబితా(22ఏ) నుంచి తప్పిస్తారు.

# కార్పొరేట్ వసతులు

>> చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలిగిస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నార నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసా మన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పొరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగివున్నా యన్నారు.పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటు న్నారన్నారు.నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామ న్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివా లయంలో 12వేల మంది ఇంజినీర్లు, సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. స్కూల్లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారు.

నాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతి గదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు,ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్బుక్ యాక్టి విటీస్ నిర్వహిస్తారు. వర్క్బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్బుక్స్ను కరెక్ట్ చేసి పిల్లలకు తగిన సూచనలను అందులోనే పొందుపరుస్తారు. విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్.స్పోర్ట్స్ డ్రస్,మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు.స్కూళ్లలో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరి తప్పని సరిగా అందివ్వాలన్నారు.పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు,ఇంగ్లీషుల్లో విద్యార్థి అధ్యయనం చేసే దిశలో శిక్షణ ఇవ్వాలన్నారు.8,9,10 తరగతి విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్కు వీలైన పరిస్థితులుండాలన్నారు.రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినీలకు కచ్చితంగా దిశ యాప్పై అవగాహన కల్పిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులుపై ప్రత్యేకం మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థు లకు మత్తుమందుల వలన కలిగే అనర్థాలు,ఇతర ప్రమాదాలపైన ఫ్యోక్సో చట్టంపైన అవగాహన కల్పిస్తామన్నారు.ఈ విద్యాసంవత్సరం నుంచి 8వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను అందిస్తామని,ఇందుకు కోసం రూ.960కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఇది రూ.200కోట్లు అదనమన్నారు. ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ ఉండాలన్నారు. విద్యావిధానం విధి విధానాలపై ప్రత్యేకంగా సాఫ్ట్వేర్ ఉండాలన్నారు.ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు- మ్యాపింగ్, పాఠ్యాంశాలవారిగా ఉపాధ్యా యులు, ఇంగ్లీషు బోధన,డిజిటల్ లెర్నింగ్,మండలానికి రెండు జూనియర్ కళాశాల ఏర్పాటు, పాఠశాల విద్య, మనబడి నాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై సిఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు.

సిఎం జగన్ నూతన విధాన ముసాయిదాకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను, అపిట్యూడ్ టెస్టు ప్రణాళికలను పరిశీలించారు. దశలవారిగా ఏర్పాటవుతున్న స్కూళ్లకు అనుగుణంగా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యా యులను పెట్టే కార్యక్రమం జూలై2024 నాటికి పూర్తి కావాలన్నారు.

ప్రతి హైస్కూల్, హైస్కూల్ ప్లస్ స్కూళ్లన్ని కుడా సిబిఎస్ఇ అఫిలియేషన్లో ఉండాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతరపనులకు వినియోగించ వద్దని సిఎం స్పష్టం చేసారు.

# గవర్నర్ జస్టిస్ నజీర్తో ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ భేటీ

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అహ్మద్ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్కుమార్ మర్యాద పూర్వకంగ బేటీ అయ్యారు.ఆదివారం రాజ్భవన్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్కుమార్ మీనా జనవరి25వ తేదిన నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరు అభ్యర్థించారు.2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతున్న తరుణంలో రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతున్న అంశాలను పలు కార్యకలాపాలను మీనా గవర్నర్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఓటర్ల తుది జాబితా విడుదలకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రణాళికను వివరించారు. గవర్నర్ జస్టిస్ నజీర్కు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ ఓటర్ల దినోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు.కార్యక్రమానికి హాజరవుతానని గవర్నర్ తెలిపారు.

# షర్మిల లక్ష్యమా?

>> వచ్చారో అందరికి తెలుసునన్నారు.ఇదంతా చంద్రబాబు ఎత్తుగడే, చంద్రబాబు కుట్రలో చివరి అస్త్రంగా షర్మిలను ప్రయోగించారు. ఎపిలో కాంగ్రెస్ కనుమరుగైంది. టిడిపి వెంటిలేటరుపై ఉంది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్కు వచ్చాయన్నారు. చంద్రబాబు తన హాయంలో ప్రజలకు ఏం చేసారో చెప్పలేకపోతున్నారు.రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైఎస్ జగన్ రాజీ పడరు. కేంద్రంతో సఖ్యతగా ఉండి సీఎం జగన్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారన్నారు.చివరగా వైఎస్ తనయురాలిగా, వైఎస్ జగన్ చెల్లెలు షర్మిలను అభిమానిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.52, మృగశిర తె.4.57
వ.ఉ.9.43-11.23, దు.మ.12.49-1.34
2) మ.3.04-3.49
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్ప ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మద్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 293296
2nd Prize Rs.7000/- 26506
3rd Prize Rs.3500/-
14318 15641 42494 58372 66730
68201 70228 78245 81623 98590
4th Prize Rs.200/-
1727 1957 5048 5637 6509 7735 8570
9028 9584 9783
5th Prize Rs.100/-
0020 0274 2415 2573 3290 4098 7867
7996 8193 8670
6th Prize Rs.50/-
0004 1408 3138 4324 5842 7049 8519
0072 1449 3177 4343 5852 7070 8908
0108 1621 3375 4346 6393 7267 8997
0114 1717 3465 4362 6468 7273 9046
0151 1968 3518 4363 6526 7411 9235
0168 2020 3577 4467 6631 7642 9551
0204 2043 3578 4496 6636 7649 9851
0304 2055 3598 4508 6773 7894 9877
0512 2216 3857 4558 6783 7933 9935
0819 2371 3869 4578 6830 8024 9948
0972 2462 3883 4829 6846 8153
1072 2748 4047 5158 6897 8178
1128 2765 4186 5315 6954 8331
1159 2832 4201 5742 6971 8344
1345 2906 4293 5776 7045 8486

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 632558
2nd Prize Rs.7000/- 80055
3rd Prize Rs.3500/-
15006 22265 30662 38954 55532
60653 63696 76642 76871 84260
4th Prize Rs.200/-
1409 1624 2767 4704 5908 7826 8520
8620 9459 9725
5th Prize Rs.100/-
0800 0836 3093 3207 4871 5183 6087
6371 7621 7944
6th Prize Rs.50/-
0160 1945 2747 4153 5445 7127 8960
0216 2034 2877 4220 5641 7143 9001
0223 2051 2929 4279 5738 7159 9223
0260 2096 3065 4357 5844 7254 9288
0324 2098 3088 4432 5856 7406 9387
0582 2176 3091 4571 6089 7425 9423
1214 2217 3130 4691 6152 7606 9531
1273 2225 3261 4694 6181 7669 9591
1296 2292 3308 4720 6582 7784 9831
1350 2418 3390 4823 6590 8103 9836
1489 2521 3627 4892 6647 8424
1535 2539 3663 4930 6940 8468
1547 2612 3837 4964 6957 8587
1755 2718 3872 5034 7052 8693
1937 2739 3920 5258 7068 8764

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:21/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 378203
2nd Prize Rs.7000/- 27825
3rd Prize Rs.3500/-
10201 18466 20420 29047 40594
44700 60975 75670 87974 90775
4th Prize Rs.200/-
0247 1663 2087 2517 2652 2907 4147
4614 6622 8207
5th Prize Rs.100/-
1661 2665 6852 7367 7875 7973 7989
8823 9533 9823
6th Prize Rs.50/-
0198 1831 3487 5004 6673 8037 9230
0352 2121 3503 5204 6750 8233 9307
0481 2235 3684 5298 6779 8273 9312
0499 2332 3851 5329 7024 8307 9538
0560 2394 3940 5397 7058 8605 9544
0621 2436 3954 5478 7268 8636 9596
0653 2545 4048 5549 7285 8730 9773
0833 2603 4615 5805 7311 8777 9812
0883 2613 4642 5839 7338 8804 9846
1005 2664 4685 5840 7410 8828 9890
1011 2700 4730 5893 7427 9013
1126 2947 4778 5985 7817 9017
1185 3121 4824 6086 7871 9026
1404 3304 4875 6503 7978 9039
1567 3458 4963 6551 8035 9135

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 776575
2nd Prize Rs.7000/- 13126
3rd Prize Rs.3500/-
07282 08616 10273 18844 32197
41067 60196 69127 74086 78286
4th Prize Rs.200/-
0451 1616 2006 2392 5352 6213 6986
7210 7501 8187
5th Prize Rs.100/-
0814 1907 2298 2326 2700 3114 4600
6632 9025 9915
6th Prize Rs.50/-
0133 1332 2684 4246 6053 7534 9087
0191 1426 2718 4456 6124 7605 9260
0258 1485 2916 4526 6157 7614 9319
0298 1747 3104 4690 6400 7786 9433
0394 1749 3218 4819 6555 7835 9458
0447 1861 3222 4905 6566 7910 9540
0455 2032 3306 5019 6580 8042 9591
0738 2050 3345 5209 6760 8159 9646
0818 2084 3420 5466 6823 8184 9701
0974 2183 3700 5478 6826 8254 9805
0976 2365 3823 5666 6875 8335
1050 2433 3915 5716 6929 8481
1051 2565 3918 5794 6956 8677
1152 2573 3962 5940 6984 8820
1282 2631 4139 5994 7148 8934

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 951104
2nd Prize Rs.7000/- 54143
3rd Prize Rs.3500/-
08958 19199 31480 49993 53444
67985 69445 78376 91163 92524
4th Prize Rs.200/-
1128 1145 2782 3580 4467 4568 6633
7447 7945 9335
5th Prize Rs.100/-
0854 2728 3809 4134 5588 7034 7429
7596 8186 9433
6th Prize Rs.50/-
0069 1674 3050 4934 6138 7538 8825
0209 1806 3134 4999 6167 7547 8834
0328 1920 3162 5059 6202 7735 9250
0335 2056 3252 5238 6487 7760 9298
0591 2091 3352 5328 6593 7792 9330
0650 2243 3620 5367 6763 7802 9383
0757 2384 3702 5617 6960 7874 9529
0853 2392 3902 5660 7040 7920 9650
0855 2422 3936 5684 7191 7925 9704
0937 2523 4021 5718 7217 8002 9878
1135 2625 4030 5766 7243 8429
1267 2812 4069 5906 7276 8438
1342 2871 4254 5950 7399 8579
1357 2933 4588 6005 7423 8591
1579 3045 4791 6048 7503 8745

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139930
2nd Prize Rs.7000/- 21300
3rd Prize Rs.3500/-
04732 34414 35935 51099 59534
80096 82842 86777 92412 96320
4th Prize Rs.200/-
0737 0738 2349 3026 3342 3829 4461
4900 7988 8765
5th Prize Rs.100/-
0516 0801 0872 0893 1427 3518 3877
7798 8650 9954
6th Prize Rs.50/-
0139 1475 2777 4906 6783 8330 9255
0203 1576 2823 4948 6815 8434 9277
0444 1644 3316 4989 7006 8469 9364
0697 1781 3350 5340 7126 8480 9437
0712 1790 3385 5353 7175 8550 9506
0722 2137 3654 5409 7232 8606 9512
0762 2227 3920 5423 7422 8664 9572
0871 2253 4121 5536 7518 8755 9696
0916 2288 4330 5714 7843 8954 9735
0975 2291 4391 5775 7844 8994 9849
0978 2315 4454 5899 8066 9020
0979 2343 4462 6023 8125 9047
1064 2482 4494 6184 8223 9120
1358 2565 4661 6253 8244 9178
1446 2730 4784 6629 8250 9192

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 415349
2nd Prize Rs.7000/- 85562
3rd Prize Rs.3500/-
00671 11429 16679 23621 27590
28126 30408 50739 66790 76688
4th Prize Rs.200/-
0381 0448 0879 2962 5394 6466 8006
8282 8732 9916
5th Prize Rs.100/-
0803 2686 3532 4142 6053 6689 7180
7213 8375 8643
6th Prize Rs.50/-
0173 1034 2134 3546 6304 7688 8951
0188 1040 2227 3623 6488 7968 8992
0190 1208 2296 3919 6492 7999 9074
0200 1370 2355 4280 6512 8028 9191
0384 1484 2511 4453 6606 8056 9218
0442 1571 2512 4515 6718 8075 9321
0477 1585 2556 4879 6723 8090 9573
0506 1610 2587 4981 6796 8217 9624
0563 1730 2594 5017 6802 8285 9840
0668 1810 2627 5100 6809 8386 9888
0692 1820 2724 5117 6859 8387
0809 1839 2926 5302 6873 8393
0861 1897 2991 5325 7019 8435
0899 1929 3387 5417 7033 8780
0905 2065 3405 5445 7599 8936

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 574359
2nd Prize Rs.7000/- 29337
3rd Prize Rs.3500/-
13736 17983 23998 33627 36594
38556 44809 48826 90469 97852
4th Prize Rs.200/-
0407 0477 2879 4989 6288 6617 7854
9257 9534 9973
5th Prize Rs.100/-
1066 1875 1904 4404 7150 7202 7261
8260 9115 9940
6th Prize Rs.50/-
0013 1978 3846 5657 6843 8036 9446
0082 2363 3913 5728 7001 8104 9527
0145 2556 3936 5771 7007 8111 9596
0163 2558 3971 5885 7031 8372 9735
0237 2628 4632 5888 7059 8460 9772
0365 2638 4696 5892 7088 8842 9789
0636 2642 4733 5906 7113 8860 9853
0701 2680 4874 6238 7199 8883 9933
0875 2723 4916 6314 7361 8897 9951
1494 2748 4976 6437 7384 8906 9972
1649 2961 5225 6458 7757 9031
1701 3261 5228 6484 7798 9167
1742 3489 5364 6667 7875 9268
1846 3648 5526 6677 7958 9376
1895 3688 5587 6836 7975 9387

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 823551
2nd Prize Rs.7000/- 43487
3rd Prize Rs.3500/-
06140 10214 20586 24159 30521
35932 42712 55741 73944 98463
4th Prize Rs.200/-
0676 1449 2282 3076 6239 6538 6935
7757 7947 9681
5th Prize Rs.100/-
0771 1288 1698 2540 3959 5670 6288
7613 7748 9531
6th Prize Rs.50/-
0127 1306 3113 4416 5674 6915 8930
0235 1542 3307 4421 5744 7098 8949
0265 1600 3350 4651 5786 7313 9004
0343 1689 3713 4675 5827 7356 9068
0484 2222 3740 4688 5842 7400 9184
0535 2240 3837 4864 6064 7472 9422
0568 2429 3839 4987 6110 7574 9575
0575 2457 3919 5068 6349 7662 9654
0615 2472 4083 5082 6357 7872 9742
0906 2609 4085 5277 6380 7962 9760
0979 2835 4172 5352 6587 8172
0996 2851 4183 5386 6673 8253
1071 2877 4263 5435 6693 8572
1148 2985 4284 5554 6695 8784
1241 3109 4363 5588 6862 8889

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 536504
2nd Prize Rs.7000/- 74914
3rd Prize Rs.3500/-
03676 04361 06700 08341 17153
23226 43542 61937 62384 90141
4th Prize Rs.200/-
2430 3136 4059 5815 6606 7388 7882
8069 8547 9979
5th Prize Rs.100/-
0954 1299 4131 4502 4774 6663 6738
8001 9070 9753
6th Prize Rs.50/-
0076 1176 2420 3707 5209 6759 8747
0099 1439 2527 3959 5417 7029 8808
0194 1533 2619 3986 5426 7121 9373
0302 1541 2633 4158 5496 7156 9503
0404 1732 2826 4196 5668 7238 9545
0433 1800 2838 4416 5848 7279 9629
0502 1870 2872 4478 6011 7485 9688
0514 1956 2945 4496 6019 7563 9721
0566 1972 2995 4554 6034 7690 9784
0606 2097 3097 4566 6265 8086 9940
0627 2114 3274 4605 6365 8133
0724 2130 3376 4614 6425 8217
0789 2330 3463 4889 6617 8273
0945 2365 3465 5045 6728 8348
1139 2381 3507 5089 6735 8447

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 742815
2nd Prize Rs.7000/- 97525
3rd Prize Rs.3500/-
18761 29533 31119 42143 53335
53526 64424 64725 75925 86685
4th Prize Rs.200/-
1225 1712 3361 3689 5414 7357 7577
8193 8803 9880
5th Prize Rs.100/-
0075 0682 4105 5826 6149 6240 6701
7931 8257 9325
6th Prize Rs.50/-
0094 1904 3399 4945 6869 7923 9218
0169 2239 3486 5043 6876 8064 9410
0316 2242 3588 5050 6941 8363 9571
0330 2273 4000 5213 7012 8457 9588
0431 2436 4013 5313 7077 8475 9654
0652 2527 4088 5518 7150 8499 9724
0758 2550 4102 5618 7232 8505 9806
0957 2652 4152 5673 7278 8526 9821
0989 2745 4169 5731 7379 8530 9897
1104 2757 4180 5732 7554 8630 9903
1291 2781 4222 5738 7629 8647
1340 2885 4247 6570 7737 8763
1468 2892 4509 6665 7798 8765
1507 3271 4630 6697 7825 8922
1608 3308 4707 6810 7877 9062

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139705
2nd Prize Rs.7000/- 63844
3rd Prize Rs.3500/-
17333 28308 39465 39814 41794
52689 63537 74803 85749 96531
4th Prize Rs.200/-
0675 1385 1432 2521 2530 2985 3386
4981 6448 7919
5th Prize Rs.100/-
0794 1610 1664 2292 2293 2515 3557
4253 4788 6880
6th Prize Rs.50/-
0010 1768 3034 4463 6144 7501 8924
0063 1785 3228 4470 6169 7619 9302
0408 1836 3414 4489 6193 7669 9340
0412 1950 3512 4533 6374 7694 9341
0437 1980 3564 4682 6489 7718 9362
0587 2037 3571 4943 6700 7746 9525
0872 2331 3943 4988 6702 7963 9646
0925 2386 3964 4993 6921 8060 9653
0955 2408 3975 5100 7004 8112 9724
1030 2563 3992 5142 7017 8132 9795
1183 2565 4161 5318 7071 8392
1245 2629 4291 5402 7164 8413
1559 2670 4298 5646 7167 8438
1618 2676 4309 5966 7312 8466
1685 2969 4420 6120 7354 8579

## దొంగ ఓట్లకు అడ్డా తిరుపతి జిల్లా

### వాటిని తొలగించాలంటూ తెలుగుయువత వినూత్న నిరసన



ఆదివారం గాంధీ విగ్రహం వద్ద కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుయువత నాయకులు

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని వైసిపి ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా నమోదు చేశారని, దొంగ ఓట్లతో వైసిపి నాయకులు గెలవాలని చూస్తున్నారని తెలుగుయువత నాయకులు మండిపడ్డారు. దొంగ ఓట్లు భారీగా నమోదు చేయడం, అడ్డదారిలో గెలవాలని చూడటాన్ని నిరసిస్తూ దొంగ ఓట్లు తొలగించాలనే డిమాండ్‌తో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ నాయకుడు హేమంత్ రాయల్,రాష్ట్రఅధికారప్రతినిధి పెరుమాళ్ మధుబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, తోటవాసు, కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, లోకేష్ రాయల్, నవీన్, నాగరాజు, యుగంధర్, సురేష్, పవన్, రూపేష్, నాగేంద్ర, సాయితో కలసి తిరుపతిలోని గాంధీవిగ్రహం వద్ద ఆదివారం ఉదయం కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మాట్లాడుతూ దొంగ ఓట్లకు కేరాఫ్ అడ్రస్‌గా తిరుపతిజిల్లాను మార్చేశా రని, తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు కలిసి 40వేలదొంగఓట్లు నమోదుచేయించారని, చంద్రగిరిలో లక్షఓట్లు నమోదు చేశారని ఆధారాలతో సహాఫిర్యాదు చేసినా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టడంలేదని,విచారణ చేపట్టిన తరువాతే కొత్తఓటరు జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.తిరుపతిలో వెంకన్నను కూడా దొంగఓట్లకు వాడుకోవడంసిగ్గుచేటన్నారు. కేంద్రఎన్నికల కమిషన్ తిరుపతి,చంద్రగిరిపై ప్రత్యేకదృష్టి సారించి, దొంగ ఓట్లు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారు సిపిటి తప్పనిసరిగా పాస్ కావాలి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కారుణ్య (కాంపాసినేటివ్)నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారంతా కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు(సీపీటీ)లో తప్పనిసరిగా పాస్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీచేసింది.గతంలోనే అమలు తెచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్యనియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా సీపీటీ పాస్ కావాల్సిందేని సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. టైపిస్టు,లోయర్ డివిజన్ టైపిస్ట్, అప్పర్ డివిజన్ టైపిస్ట్, టైపిస్ట్ కం అసిస్టెంట్ పోస్టులకు ఇంగ్లీషు, తెలుగు టైప్ రైటింగ్ పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలన్న అర్హతను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఉద్యోగాలు పొందిన రెండేళ్లలోగా ఉద్యోగులు సీపీటీలో అర్హత సాధించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.సీపీటీలో అరత్హ సాధించిన తరువాతే సర్వీసును రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులో ప్రభుత్వ పేర్కొంది.ఈ నిబంధన ఎప్పటి నుంచో అమలవుతున్నా, ఇందుకు సంబంధించి తాజా ప్రభుత్వం మరొక ఉత్తర్వు జారీ చేసింది.నిజానికి ఉద్యోగ నియమకానికి ముందే ఈ పరీక్షను నిర్వహిస్తారు. సాధారణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారికి సీపీటీ కావాల్సి ఉంటుంది.పాలనా వ్యవహారాల్లో కంప్యూటర్ వినియోగం పెరిగిన తరువాత ప్రభుత్వం ఈ అంశాన్ని తప్పని సరి చేసింది.ఈ ఉత్తర్వులను తాజాగా అన్ని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు, జిల్లా కలెక్టర్లుకు సమాచారం కోసం పంపించింది.

## తిరుమల సమాచారం



## అయోధ్య రామయ్యసేవలో వెంకన్న ప్రథమసేవకుడు

### సాంప్రదాయదుస్తుల్లో ఆలయ సందర్శన

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** మరో హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవానికి కొన్నిగంటల ముందు తిరుమలతిరుపతిదేవస్థానం ప్రథమసేవకుడు భూమన కరుణాకర్‌రెడ్డి అయోధ్యకు చేరుకున్నారు. అక్కడ ఆయన ఎర్రటి దుస్తులు ధరించి నుదుటిన శ్రీరామనామం, నామాలతో సాంప్రదాయబద్ధంగా అయోధ్య ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. శ్రీరామమందిరం వద్దకు చేరుకున్న ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డికి రామమందిర ట్రస్టు ప్రతినిధి సాధ్విరితంబరి సాదర స్వాగతం పలికారు. నేడు అయోధ్యలో జరిగే బాలరాముని విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొననున్నారు. ఆదివారం రామమందిరంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. కలియుగంలో తిరుమలలో స్వయంభువుగా శ్రీవేంకటేశ్వరస్వామి వెలిశారని, త్రేతాయుగంలో శ్రీరామచంద్రమూర్తి శ్రీవేంకటేశ్వరస్వామి అని పేర్కొన్నారు. టిటిడి ఛైర్మన్‌గా ఉన్న తనకు రామమందిరం ప్రారంభోత్సవంలో పాల్గొనే అదృష్టం దక్కడం పూర్వజన్మసుకృతమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి సహకరించినవారికి, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న భక్తులందరికీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించారు. రామాలయం భక్తజనంతో విరాజిల్లాలని కరుణాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. నేటి ఉదయం జరిగే రామమందిరం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు ఇప్పటికే టిటిడి తయారు చేయించిన 25 గ్రాముల లక్ష లడ్డూలను స్వయంగా ఆయన ట్రస్టు ప్రతినిధులకు అందజేశారు.

## రాములోరి ప్రతిష్ఠ అంటే ఊరంతా పండుగే

### మేళతాళాల నడుమ ఇంటింటికి అక్షింతల పంపిణి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో రాముడి ప్రతిష్ఠ అంటే దేశంలోని ప్రతీ ఊరులోనూ పండుగ వాతావరణమే. సోమవారం అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరుగుతున్న నేపథ్యంలో గత రెండు వారాలుగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ అయోధ్య రాములోరి అక్షింతలు ఇంటింటికి పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతుంది. అల్లవరం మండలంలోనూ దాదాపు అన్ని గ్రామాల్లోనూ అక్షింతల పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేశారు. మండలంలోని సామంతకుర్రు గ్రామంలో అక్షింతల కళశాన్ని నెత్తిన పెట్టుకుని మేళతాళాల నడుమ గ్రామమంతా ఊరేగుతూ అక్షింతలు ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళలంతా సమిష్టిగా పాల్గొని శ్రీరామునిపై తమకున్న భక్తిని చాటుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆలయ నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో సాకార మవ్వటం తమ తరంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం జరుగుతుండటం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. శ్రీరాముని జీవిత చరిత్ర అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడిస్తే ఎక్కడా ఏ ఇబ్బందులు రాకుండా సుఖ సంతోషాలతో జీవించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన పెద్దవీధి, చిన్నవీధి, గాంధీనగరం, చాకలిపాలెం ఇలా గ్రామమంతా అక్షింతలు పంచారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు గ్రామస్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భగవంతుని సేవకు అంకితం కావడం పూర్వజన్మ సుకృతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** భగవంతుని సేవకు అంకితం కావడం పూర్వజన్మ సుకృతమని, ఆ మార్గంలో నడుస్తున్న వడిశలేరుకు చెందిన వల్లూరి సత్తిరాజును పలువురు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ భజే నారాయణ స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ మావిరెడ్డి నెహ్రూ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామం వల్లూరి వారి వీధిలో ఉన్న రామాలయం వద్ద సుమారు 50 ఏళ్ళుగా నిరంతర నామ స్మరణతో, కాషాయ వస్త్రధారణతో ఆనందమయంగా జీవిస్తున్న సత్తిరాజు ఆదర్శనీయుడన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణ కార్యక్రమానికి కరసేవకునిగా, ఇటుకలు ఊరేగింపులోనూ, అయోధ్య సేవలోనూ, స్థానిక రామాలయ సేవలోనూ, విశిష్టమైన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, సేవలందించిన సత్తిరాజును ఈనెల 22న అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా వడిశలేరులో రామాలయం వద్ద ఘనంగా సత్కరిస్తున్నట్లు మావిరెడ్డి నెహ్రూ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక భజన మండలి సభ్యులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## భక్తిసాగరంలో అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణంకోసం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం 6వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు నిరవధికంగా సాగిన ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 18వ సర్గనుండి 21వ సర్గ వరకు నాలుగుసర్గాల్లో 199 శ్లోకాలు ,యోగ వాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 224 శ్లోకాలను పారాయణం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల పండితులు డాక్టర్ కె.రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, డాక్టర్ మారుతి శ్లోకపారాయణం చేశారు. అఖండపారాయణంలో తిరుమల ధర్మగిరి వేదపాఠశాల,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు,ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, శాస్త్ర పండితులు,భక్తులు పాల్గొన్నారు. రామదాసు కీర్తనలు తిరుమలగిరులను పులకింపజేశాయి.

## రాజంపేటలో శోభాయమానంగా శ్రీరామ శోభాయాత్ర

**రాజంపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త :** ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడు ఉదయించిన అయోధ్య నగరంలో భగవాన్ బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ జరపనున్న నేపథ్యంలో రాజంపేట పట్టణంలో ఆదివారం ఉదయం శ్రీరామ భక్తసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో రైల్వేకోడూరులోని శ్రీ వాసవిమాత వనము జమ్మిచెట్టు నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పాతబస్టాండు, ఆర్ అండ్ బి బంగ్లా, ప్రభుత్వ ఆసుపత్రి, నూనెవారిపల్లెరోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా తిరిగి వాసవీమాత వనానికి చేరుకుంది. పాతబస్టాండులో గల శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా నరహరి విచ్చేసిన భక్తాదులకు అన్న వితరణ గావించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు సుమేర్‌సింగ్ సోలంకి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, తెలుగుదేశంపార్టీ బాధ్యులు బత్యాల చెంగల్‌రాయులు, చమర్తి జగన్‌మోహన్ రాజు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు కాకర్ల రాముడు, బొల్లా శ్రీనివాసులు నాయుడు, జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, కార్యదర్శి రెడ్డయ్యరాజు, కోశాధికారి తుంగా వెంకటరమణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం గ్రంధే సత్యనారాయణగుప్తా, ఉపాధ్యక్షులు పబ్బిశెట్టి సుబ్రమణ్యం, తదితరులు శోభాయాత్రలో పాల్గొని సీతారాములకు పూజలు చేశారు.

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు శ్రీ రాఘవేంద్ర, ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య వివాహ సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇస్కాన్, భక్తబృందం, శ్రీవారి భక్తసేవా సమితి ప్రతినిధులు, భగవాన్ గీతా సేవా సంఘం ప్రతినిధులు, సరస్వతీ విద్యామందిరం, విద్యార్థులు వివిధ భక్తబృందాలు, విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు, ఆర్యవైశ్యలు, మహిళలు, రాజస్థానీ మార్వాడి సంఘం యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శోభాయాత్ర ఆద్యంతం శ్రీరామ నామస్మరణలు, కోలాటాలు, ఆనంద్ ఆర్ట్స్, శివాజి ఆర్ట్స్ వారి కర్రసాము, భక్తబృంద హరినామ సంకీర్తనలు, గోవిందనామ స్మరణలు, జానపద గేయాలు, భక్తి గీతాలతో అత్యంత వైభవంగా జరిగింది.

## పెళ్లికి ముందు వెంకన్న ఆశీస్సులతో సంతోషం

### తేజస్విని మనోజ్ఞ

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ఇలవేల్పు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తన కెరీర్‌లో ఎంతో మార్పువచ్చిందని డివైన్ మిస్ ఎర్త్ఇండియా అవార్డు గ్రహీత తేజస్విని మనోజ్ఞ తెలిపారు. తన తొలి శుభలేఖను స్వామివారి ముందువుంచి ఆశీస్సులందుకున్నానన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆమె శుభలేఖను స్వామివారి హుండీలో వేశారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## లోక సంక్షేమార్థం సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సూర్యోపాసనను పండితులు నిర్వహించారు. సూర్యనమస్కారాలతో ప్రారంభమై, అరుణ పారాయణ, ద్వాదశ సూర్యోపాసన, ఆదిత్య హృదయం పఠిస్తూ దినకరుని పూజించారు.

**నిత్య అన్నదాన విరాళం:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు కడప జిల్లా యర్రగుంట్ల మహాత్మానగర్‌కు చెందిన సుధామల వెంకటరెడ్డి, వరలక్ష్మి'లు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్యకు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవల్లో యధావిధిగా నిర్వర్తించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నిత్య ఆర్జిత సేవల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు. అలాగే ధర్మపదం వేదికపై నృత్య ఆచార్య శ్రీ భాగవతుల శ్రీనివాస్ శర్మ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించారు. వీరిని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు అభినందించి ప్రోత్సహించారు.



ధర్మపదం వేదికపై నృత్యకళాకారులను అభినందిస్తున్న పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు

## రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది

### వైఎస్సార్సీ మాటల ప్రభుత్వమే..చేతల ప్రభుత్వం కాదు

### బిజెపి, జనసేన పొత్తు కొనసాగుతుంది

### తెలుగుదేశం పార్టీతో పొత్తు అధిష్టానం చూసుకుంటుంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని చేతల ప్రభుత్వం కాదని, ప్రజల జీవితాలతో అడుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ ఆరోపించారు. నంద్యాలలో జిల్లా అధ్యక్షరాలు బైరెడ్డి శబరి, నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనరు అభిరుచి మధు అధ్వర్యంలో సౌజన్య ఫంక్షన్‌హాల్‌లో శక్తి కేంద్ర ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవి తాలతో ఆడుకుంటుందని పేర్కొన్నారు రాష్టానికి ఒక్కపరిశ్రమ తీసుకొనిరాలేని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు.టిడివి, వైసీపీ ప్రభుత్వాలు తమ స్టిక్కర్లు వేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలు హైజాక్ చేశాయని అరోపించారు. ఓర్వకల్లు విమానాశ్రయం ఏర్పాటుకు బిజెపి నిధులు ఇచ్చిన విషయం గుర్తిచేశారు. అయోధ్యలో బలరాముడు విగ్రహప్రతిష్ఠకు అన్నిరాష్ట్రాలు సెలవు ప్రకటిస్తే ఏపీ ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడం




ఆదివారం నంద్యాల జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

ప్రముఖులు పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో టిడిపి వైసీపీ ప్రభుత్వాలపై నిప్పులు చేరిగారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టిపెట్టి ప్రపంచ దేశాలు మనవైపు చూసేవిధంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేశారన్నారు. ఆంధ్రరాష్ట్ర రాష్ట్రాభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి బలం, రాజకీయ కార్యచరణపై చర్చించేందుకు నంద్యాలకు వచ్చానన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదన్నారు. వైసీపీ ప్రభుత ్వం ఆడుకుందారా..కాదు శోచనీయం అన్నారు. బిజెపి జనసేన పొత్తు కొనసాగుతుందని, తెలుగుదేశంతో పొత్తు అదిష్టానం చూసుకుం టుందన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఏమిచేసిందని అభియోగం మోపుతుందన్నారు. రాష్ట్రానికిచెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పిన విషయం గుర్తుచేశారు. నంద్యాలలో బిజెపి నాయకుల్లో కొత ఉత్సాహంతో అంకితభావంతో బైరెడ్డి శబరి, భూమా కిశోర్‌రెడ్డి, అభిరుచి మధుతో పాటు కార్యకర్తలు అభిమానులు ఉన్నారని బిజెపి విజయం దిశగా అడుగులు వేయాలన్నారు.ఈసమావేశంలో పార్లమెం టులోని అసెంబ్లీ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కొత్త డిఆర్ఎం బాధ్యతల స్వీకరణ

### బెంగళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్ పాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించాలి

### అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను అదనపు స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేయాలి

### స్వాగతం పలుకుతున్న సమస్యలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 21 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కొత్త డిఆర్ఎంగా నియమితులైన వినీత్ సింగ్ నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ముందున్న పరిష్కరించ వలసిన అనేక సమస్యలు ఆయన రాకకై ఎదురు చూస్తున్నాయి. డివిజన్‌లోని గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య నూతన రైలు మార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం అమరావతి రాజధాని అయ్యాక, విజయవాడ వెళ్లేప్రయాణికుల సంఖ్య గతంలో కంటే అధికంగా పెరిగింది. దీంతో ఈ మార్గంలో తగినన్ని రైళ్లులేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రిజర్వేషన్‌లు చేసుకున్నా కూడా ఫలితం శూన్యం. దీనికి పరిష్కారం,




కోవిడ్-19 మహమ్మారితో రద్దు చేసిన బెంగళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్‌ల మధ్య తిరిగిన నెంబర్ 57333/34 పాసింజర్ రైలు సర్వీసులను తక్షణం పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12 నుంచి నర్సాపూర్ వరకు పొడిగించారు. అసలే చాలీచాలని బోగీలతో నెట్టుకొస్తున్న అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులకు మూలిగే నక్క మీద తాటి పండు పడిన చందంగా తయారైంది. గతంలో గేజ్ మార్పిడికి ముందు అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు గుంతకల్లులో ఫస్ట్ క్లాస్ బోగీ ఒకటి, రెండు స్లీపర్, రెండు జనరల్ బోగీలతోపాటు, మరో ఎస్ఎల్ఆర్ బోగీలను జత చేసేవారు. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు గుంతకల్లు-నర్సాపూర్-గుంతకల్లు మధ్య అదనంగా మరో 05 స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలను జత చేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తద్వారా వినియోగదారులతోపాటు రైల్వే శాఖకు రెవెన్యూ లభిస్తుంది. గుంతకల్లు పట్టణం మీదుగా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గుత్తి-రేణిగుంట, గుత్తి-ధర్మవరం వైపు వెళ్లే రైళ్లను గుత్తి-పెండేకల్లు మీదుగా మళ్లించిన రైళ్లను గుంతకల్లు డివిజనల్ కేంద్రం మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు

**రైల్వే ఆసుపత్రి సమస్యలు :** స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నెలకొన్న అనేక సమస్యలు రైల్వే కుటుంబాలకు తీవ్రంగా వేదిస్తున్నాయి. సిబ్బంది కొరతతో ఇటు ఆసుపత్రి వర్గాలు, రైల్వే కుటుంబాలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా గ్యాస్ట్రోంట్రాలజిస్టు, జనరల్ సర్జన్, కార్డియాలజిస్టు, న్యూరాలజిస్టు, పాంథాలజిస్టు, పల్మనాలజిస్టు, రేడియాలజిస్టు వంటి విభాగాలకు పర్మినెంట్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తగినంతగా లేకపోవడంతో అనంతపురం, కర్నూలు కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. కోట్లాది రూపాయల బడ్జెట్ గల ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్, గుండె జబ్బుల నిర్ధారణకు సంబంధించిన 2 డిఇకో, సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ లాంటి యంత్ర పరికరాలు కూడా ఆసుపత్రిలో లేకనే పోవడంతో రోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గత ఏడాది స్థానిక రైల్వే ఆసుపత్రి వర్గాల పూర్తి నిర్లక్ష్యం కారణంగా అనేక దుస్సంఘటణలు జరిగిన విషయం పాఠకులకు విధితమే. గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ముఖ్యంగా వృద్ధులు, హృద్రోగ పేషంట్లు, గర్భిణీ స్త్రీలు, రిటైరింగ్ రూంలకు వెళ్లేందుకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫాంలో పనిచేస్తున్న లిఫ్ట్ ఎలాగో ఉంది. ఈ లిఫ్ట్ నుంచి రిటైరింగ్ వెళ్లేందుకు 25 మీటర్ల పాథ్‌వే నిర్మిస్తే సమస్య పరిష్కారం అయిపోతుంది. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించవలసిన బాధ్యత వినీత్ సింగ్‌పై ఉంది.

వార్త

ఇతరుల సంపాదనను అక్రమంగా ఆశించేవారు నికృష్టులు. తన సంపాదనను అనుభవించేవారు శ్రేష్టులు.

-సోక్రటీస్

# రగులుతున్న సరిహద్దు మంటలు!

ప్రపంచంలో ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలిస్తామని చెపుతున్న దేశాలకు సరిహద్దు చొరబాట్లు,మిలిటెంట్ దాడులు నిరంతరం తప్పని పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఒకప్పుడు తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని, ఉగ్రవాదులు అంటూ ఎవరూలేరని భీరాలు పోయిన దేశంఇప్పుడు విచిత్రంగా పొరుగుననే ఉన్న మరో అగ్రరాజ్యం నుంచి భీకర దాడులు ఎదుర్కొంటున్నది. దాయాది పాకిస్థాన్‌కు అటు ఇరాన్‌నుంచి వస్తున్న దాడులు ఇప్పుడు కంటిమీద కునుకులేకుండాచేస్తున్నాయి. తమ దేశానికి వ్యతిరేకంగా ఏర్పడిన వేర్పాటువాద, తిరుగుబాటు గ్రూప్ జైష్ అల్ అదిల్ పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్ కేంద్రంగా తమపై దాడులు చేస్తున్నదని పక్కనేఉన్న ఇరాన్ ఆరోపిస్తోంది. అక్కడితో ఆగకుండా ఆ మిలిటెంట్ గ్రూపునే లక్ష్యంగా చేసుకుని తాము దాడులుచేయక తప్పదని కూడా ఇరాన్ హెచ్చరించింది. ఈహఠాత్పరిణామానికి ఒకింత విస్తుపోయిన పాకిస్థాన్ తేరుకుని మళ్లీ ప్రతీకారదాడులకు పాల్పడింది. ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా పాక్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఉగ్ర గూపులనే టార్గెట్ చేసుకుని దాడులుచేసామంటూ జరిపిన దాడుల్లో సుమారు తొమ్మిదిమంది హతులయ్యారు. ఉగ్రవాదాన్ని అరికట్టే నెపంతో ఈ దేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నాయి. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాయి. ఇక్కడితో ఈ పరిస్థితి ఆగుతుందా అంతే స్పష్టంగా చెప్పలేని పరిస్థితులున్నాయి. పరస్పర దాడులతో ఈ మంటలు చల్లారడంలేదు.పాకిస్థాన్, ఇరాన్‌లమధ్య సుమారు వెయ్యికిలోమీటర్లమేర సరిహద్దు ఉంది. ఇక పాక్‌ప్రావిన్స్‌ల్లో అతిపెద్దదైన బెలూచిస్తాన్‌ప్రావిన్స్ రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైంది.భారత్ పాక్ విభజనసమయంలో తమను బలవంతంగా పాక్‌లో విలీనంచేసారని,ఎప్పటికైనా తాము భారత్‌తోనే కలిసుంటామని తిరుగుబాటు, ఉద్యమాలు చేస్తూనేఉంది. అయితే వారి స్వేచ్ఛాఉద్యమంపై పాకిస్థాన్ మిలిటరీ అణిచివేత కొనసాగిస్తోంది. ప్రభుత్వాలు మారినా ఈ అణిచివేత ఎక్కడా తగ్గడంలేదు.ఓపక్క తమదికాని జమ్ముకాశ్మీర్‌పై అంతర్జాతీయవేదికలపైకూడా జోక్యం చేసుకుంటున్న పాకిస్థాన్‌కు ఇప్పుడు ఇరాన్ దాడులతో బుద్ధిమారింది. బుద్ధిమాంద్యం తగ్గిందనే భావించాలి. తాను తీసుకున్న గోతిలో తానే పడినట్లయింది. ఉగ్రవాద గ్రూపులు పాకిస్థాన్ స్థావరంగా చేసుకుని ఉన్నాయన్న అంశం మరోసారి రూఢీఅయింది. అమెరికాకు వ్యతిరేకంగా నిలిచే ఏ దేశానికైనా పెద్దన్నగా నిలుస్తామనిముందుకువచ్చే చైనా రెండుదేశాలమధ్య తాజాగా జోక్యంచేసుకుంది. మధ్యవర్తిత్వం చేస్తామని ఉద్రిక్తతలను సడలిస్తామంటూ ముందుకువచ్చింది. అగ్రరాజ్యాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటివి ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని చెపుతూ వచ్చాయి. చైనా మరో అడుగు ముందుకేసి మధ్యవర్తిత్వం పాటపాడుతోంది. ఇప్పుడుఈ ఇరుదేశాల్లో ఉన్న ఉద్రిక్తతలు మధ్యప్రాచ్య దేశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పవచ్చు.ఇదిలాఉంటే రెండుదేశాలమధ్య కూడా శాంతియుత వాతావరణం ఇప్పట్లో నెలకొనే పరిస్థితులు కూడా కనిపించడంలేదు. పాక్ దాడులకుప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ ఛాందసవాదులు అక్కడి సర్కారుపై ఒత్తిడిని మరింతపెంచే అవకాశం ఉంది. ఈ సమయంలో బెలూచిస్తాన్ ప్రాంతంలోని మిలిటెంట్‌గ్రూపులుమరోసారి కీలకంగా మారతాయి.రెండుదేశాలకు కూడా తిరుగుబాటు సంస్థ ఉగ్రసంస్థగా భావిస్తున్న జైష్ అల్ అదిల్ నుంచి తీవ్రస్థాయి ముప్పు ఎదురవుతుందనే పేర్కొంటున్నాయి. అందుకే ఇదే అవకాశంగా తీసుకుని రెండుదేశాలు పరస్పరదాడులకు పూనుకుంటున్నాయి. ఇవి ఆయాదేశాల భద్రతకు సవాల్‌గా మారుతున్నాయని మాత్రం గ్రహించడంలేదు. మరోపక్క ఇరాన్‌పై హమాస్,హిజ్బుల్లా,హౌతీ తిరుగుబాటుదారుల నుంచి కూడా ఒత్తిడిపెరిగిందని, అందుకే జైష్‌అల్‌అదిల్‌ను నిర్మూలించే లక్ష్యంతో వాటి స్థావరాలు పొరుగుదేశంలో ఎక్కడఉన్నా తిరుగుబాటుకు ఉపక్రమిస్తున్నట్లు అంతర్జాతీయ పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం కూడా లేకపోలేదు.ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా ఉన్నఈసంస్థ సునీముస్లింల హక్కులపరిరక్షణకు కృషిచేస్తోంది. పాక్‌కు సరిహద్దుగా ఉన్న ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్, పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లోని నిమ్రుజ్, హెల్మండ్‌ప్రాంతాల్లోనే ఎక్కువ మిలిటెంట్ కార్యకలాపాలుంటున్నాయన్నది నిర్వివాదాంశం. తాజాగా పాక్ జరిపినదాడులు ఇరాన్‌లోని బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, బెలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ స్థావరాలపైనేనని చెప్పుకుంటుంటే,ఇరాన్ మాత్రం పాక్ స్థావరంగా ఉన్న జైష్‌అల్ అదిల్‌సంస్థ టార్గెట్‌గా దాడులు చేసినట్లు సమర్థించుకుంది.ఈసంస్థ ఆధ్వర్యంలోనే2005లో ఇరాన్ మాజీఅధ్యక్షుడు మహ్మద్ అహ్మదీ నెజాద్‌పై దాడులు జరిగాయని ఇరాన్‌వాదిస్తోంది. 2009లో జైష్ అల్ అదిల్ అధినేత అబ్దుల్‌మాలిక్‌రెగిని అరెస్టు చేసింది. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుమరింతగా పెరిగాయని ప్రస్తుతం జరిగిన దాడులకు కేంద్ర బిందువు రెగీని అరెస్టుచేయడమేనని తేలిపోయింది. ఈదాడులను బట్టిచూస్తుంటే పాకిస్థాన్ ఇప్పుడు ఉగ్రస్థావరాలకుకేంద్రంగా మారిపోయిందని స్పష్టంగాతెలుస్తోంది. జైషేమహ్మద్, లష్కరేతాయిబావంటి సంస్థలతోపాటు ఇతరకీలకసంస్థలు కూడా పనిచేస్తున్నాయి.ఇరాన్ వంటిదేశం నుంచే దాడులను ఎదుర్కొంటున్నదంటే బెలూచిస్తాన్ కేంద్రంగా ఇంకెన్ని స్థావరాలున్నాయోనన్న ఆందోళన కూడా ఇతర దేశాల నుంచి వ్యక్తమవుతోంది.ఈక్రమంలోనే ఈ రెండుదేశాలను శాంతిపచేయకపోతే భవిష్యత్తులో ఈమంటలు మరింతగా రగులుకుంటూనే ఉంటాయి.ఈప్రభావం చమురువాణిజ్యంపై అత్యధికంగా చూపిస్తుందని నిష్కర్షగా చెప్పుకోవచ్చు.

గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



వివేకానంద

## ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్కసారక్క మహాజాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది.మరో రెండునెలల్లో ఈజాతరప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాలకోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు.రహదారులనిర్మాణం,విద్యుత్‌సౌకర్యాలు, మంచి నీటి వసతులు,ఇంకా చాలాపనులుపూర్తి కావాల్సి ఉంది. కావునాఅధికారులు వీలైనంత త్వరగా అన్నిపనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామజిల్లా

### వృద్ధాశ్రమాలను నెలకొల్పాలి

ప్రభుత్వం ప్రతిజిల్లాలో వృద్ధాశ్రమాలనునెలకొల్పాలి. వృద్ధాప్యం రెండవ బాల్యం అంటారు. వారికి సేవ చేయడానికి 24 గంటలూ అటెండర్లు ఉండాలి. నామమాత్రపు ఫీజు కొన్ని, మరీ పేదవారికి అసలు ఫీజు లేకుండా చూడాలి. బాగా పెన్షన్ వచ్చేవారిపై ప్రైవేట్ వ్యక్తులు కన్నేశారు. చాలా వృద్ధాశ్రమాలు కార్పొరేట్‌స్థాయిలో నడుస్తున్నాయి. వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఇదో వ్యాపారం అయింది. చాలా ప్రైవేట్ వృద్ధాశ్రమాలు వెలుస్తున్నాయి. వీటి మీద ప్రభుత్వ నిఘా లేదు.అందిన కాడికి దోచేస్తున్నారు. కొందరు పిల్లలు విదేశాల్లో బాగా గడిస్తున్నారు. వారు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తున్నారు.

-కె.శశికళ, విశాఖపట్నం

### పోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉన్న శాంతినగర్ పోస్టాఫీస్‌ను పూర్తిస్థాయిలో కంప్యూటీకరణచేయాలి. కంప్యూటీకరణ లేని కారణంగా కొన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. శాంతినగర్ మున్సిపాలిటీగా మారి మంచివ్యాపార కేంద్రంగా విరాజిల్లుతుంది. ఇక్కడ చాలా విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. ఈపోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయడం వల్ల మరిన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

-అరుణసాగర్, హైదరాబాద్

### ఆధార్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల నేపథ్యంలో ఆధార్ కార్డుల్లో వివరాల మార్పుకై ప్రజలు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కష్టంచేస్తే కానీ కడుపు నిండని పేద ప్రజలు ప్రతిరోజూ ఆధార్‌కేంద్రం దగ్గరపనులు పోగొట్టుకుని రోజుల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుంది. సరిపడా కేంద్రాలు లేకపోవడం ఒక్కొక్క చోట రోజుకు 100 టోకెన్లు మాత్రమే ఇస్తుండడంతో తెల్లవారు జామునుంచి ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో 20వేల జనాభా ఉన్న మునిసిపాలిటీతోపాటు చుట్టుపక్కల అన్ని గ్రామాలకు రెండుఆధార్ కేంద్రాలు ఉండడం చాలా ఆశ్చర్యకరం కలిగిస్తుంది.ఒక్కొక్క రోజు సర్వర్‌పనిచేయకపోవడంవల్ల ప్రజలకు చాలాఇబ్బందిగా ఉంది.

-బలుపాల సుధాకర్, వనపర్తి జిల్లా

### పెరుగుతున్న దొంగతనాలు

ఈమధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తూ హల్‌చల్ చేస్తున్నారు.సిసి కెమెరాలు వంటి టెక్నాలజీ మెండుగా గల అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినాపోలీసువారు దొంగతనాలకు ఆస్కారం ఉన్నప్రాంతాల్లో రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేసి, నిత్యం పికెటింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యంగా నగరాల్లో రోజురోజుకుదొంగతనాలు శృతిమించిపోతున్నాయి. అదే విధంగా ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి ఏదైనా పనిమీద పక్క ఊర్లకో, వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు తమకు చెబితే ఆ ఇళ్లపై నిఘా పెడతామని పోలీసు డిపార్ట్‌మెంట్ వారు ఒకవైపు హెచ్చరిస్తున్నప్పటికీ వారిమాటలు పెడచెవిన పెట్టడంతోప్రజలు అందుకు భారీమూల్యం చెల్లించాల్సి వస్తున్నది.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రజల కోసం పనిచేయాలి

ఏ పార్టీ అయినా ప్రజలకోసం పనిచేయాలి.కులాలవారీగా మనుషులను విడగొట్టి వారి ఓటుబ్యాంకులను పదిలంగా కాపాడుకోవడం కోసం కాదు. ఈ లోకంలో కులాలు, మతాలు మానవ కల్పితాలు. మత మార్పిడులు అంగీకరిస్తున్న రాజ్యాంగం కుల మార్పిడులు కూడా అంగీకరించాలి. ఈ లోకంలో రెండే కులాలు ఉన్నాయి.ఒకటి ఉన్నవాడు, రెండు లేనివాడు. ఉన్నవాడికి అవసరం లేనివి లేనివాడికి అవసరమవుతాయి.ఆహారం, విద్య,వైద్యం, వృద్ధాప్యంలో ఆసరా వగైరా లేనివాళ్లకి ఇవ్వాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రత్యేక బడ్జెట్లే రైతు ఆత్మహత్యలకు పరిష్కారం

**రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం,విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



పులిరాజు

గత మూడు రోజులుగా స్విట్జర్లాండ్ పర్యటనలో భాగంగా దావోసులో జరిగిన ప్రపంచ వార్షిక ఆర్థిక సదస్సు వేదికగా (వరల్డ్ ఎకనామిక్ ఫోరం డబ్ల్యుఈఎఫ్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సదస్సులో మాట్లాడుతూ నేను రైతు బిడ్డను. వ్యవసాయం మా సంస్కృతి, కష్టపడి, చెమటోడ్చి పనిచేసే మానవ వనరులు మాకున్న పెద్ద ఆస్తి. సమాజానికి ఆహార ఉత్పత్తులు అందిస్తున్న రైతన్నకు ప్రపంచం అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్పొరేట్ సంస్థల్లో పెట్టిన పెట్టుబడులకు అధిక లాభాలు గడిస్తుంటే, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు ఎల్లక అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతకు కూడా లాభాలు లభించేలా చూస్తే 99 శాతం రైతు ఆత్మహత్యలు ఉండవని, కనీసం మద్దతు ధర కంటే అధికంగా, పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మా ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మేము 'రైతు భరోసా' పేరుతో నగదు ఆర్థిక సాయం ఇస్తున్నామని అన్నారు. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఈ రైతు ఆత్మహత్యలు దేశానికి, సమాజానికి తలవంపని, సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని, రైతుల ఆత్మహత్యలు మాకు పెద్ద సామాజిక సమస్యగా మారిందని, మా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, సరైన ఆదాయ భద్రత లేకపోవడంతో, బ్యాంకులు సరిగా రుణాలు అందించకపోవడంతో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ప్రపంచ దేశాలకు ఈ నిజాన్ని తెలియచేయడం బహుశా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఇది మొదటిసారి. మనదేశంలో ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా నాయకుడైనా వార్డు మెంబర్ నుంచి ప్రధాన మంత్రి వరకు దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఒప్పుకోవడానికి ఇష్టపడరు.దాదాపుగా లేవనే చెబుతుంటారు. మొదటిసారిగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో కుండబద్దలు కొట్టినట్లు మా దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని, ప్రపంచ దేశాలు రైతులకు అండగా నిలవాలని పిలుపునివ్వడం ఒక మంచి పరిణామం. ఈ మాట తన పదవీకాలం ఉన్నంతవరకు నిజాన్ని నిర్భయంగా చెబుతాడని ప్రజలు ఆశిస్తున్నారు. గత ప్రభుత్వం మంత్రులనుండి ముఖ్యమంత్రి వరకు కూడా రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో లేవని చాలా సందర్భాల్లో అన్నారు. అంతేకాకుండా ఆత్మహత్య చేసుకుంటున్న కొంత మంది రైతులు వ్యవసాయంలో వచ్చిన నష్టాలతో కాదు, కుటుంబ కలహాలతో, మద్యానికి బానిసై మాత్రమే ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పిన వారి చావులను అవహేళన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని చెప్పడానికి కూడా ఇష్టపడని నాయకులు ఉన్న సమాజం మనది. ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన



రైతుల ఆత్మహత్యలు ఆగవు. దేశవ్యాప్తంగా వ్యవసాయ విధానంలో మార్పు వస్తే రైతులు ఆత్మహత్యలు ఉండవు. ఎన్‌సిఆర్‌బి రిపోర్టు ప్రకారం దేశవ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 3,97,540 మందిరైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు రిపోర్టు తెలియచేసింది. తెలంగాణ వ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 32,538 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రిపోర్టు తెలియచేస్తుంది. రైతుల ఆత్మహత్యలలో 1995 నుండి 2022 వరకు వరుసగా కింది రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థానాలలో ఉన్నాయి. పై రైతు ఆత్మహత్యలు కేవలం రికార్డుచేసిన ఆత్మహత్యలు మాత్రమే. ఇంకా రికార్డు కానీ రైతుల ఆత్మహత్యలు ఇంతకంటే ఎక్కువగా ఉంటాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు. రైతులు అప్పుల్లో పుట్టి అప్పుల్లో చనిపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక 'అడ్డికి పావు సేరు' లెక్కన అమ్ముకొని కనీసం పెట్టుబడులు కూడా రాక అటు ప్రభుత్వం, ఇటు ప్రకృతి కరుణించకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఆదాయ భద్రత లేని ఏకైక వ్యక్తి రైతు మాత్రమే. కేవలం 22 రకాల పంటలకు మాత్రమే నామమాత్రపు మద్దతు ధరలు ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుంటుంది. ఆ మద్దతు ధర శాస్త్రీయంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాల పైన ఆధారపడి రైతులు వారి పంటలు అమ్ముకుంటున్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం 18శాతం పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 11 శాతం మాత్రమే పంట రుణాలు ఇస్తున్నారు. ఆ కొద్దిపాటి పంట రుణాలు కూడా చిన్న,సన్నకారు రైతులకు అందడం లేదు. దేశంలో ప్రతి అరగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ప్రతిరోజు దాదాపు రెండువేల మంది వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. మిగతావారు లాభాలు వచ్చి కాదు ఉన్న ఊరు కన్నతల్లిదండ్రులను వదిలిపెట్టలేక సుమారు 40 శాతం మంది వ్యవసాయం ఇష్టం లేకున్నా చేస్తున్నారు. ఇప్పుడు వచ్చే యువతకైనా వ్యవసాయంపైన భరోసాతో పాటు ఆదాయ భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. దశాబ్దాల తరబడి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఆత్మహత్యలకు గల అసలు కారణాలు గుర్తించే దిశగా ఏ ప్రభుత్వాలు పనిచేయడం లేదు. ప్రభుత్వాలు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన వ్యవసాయ రంగంలో మార్పురాదు. వ్యవసాయ చట్టాలు వ్యవసాయ విధానంలో సమగ్రమైన మార్పులు వస్తేనే వ్యవసాయం సంక్షోభం నుండి బయటపడుతుంది. రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం,విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు. •

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళకు రక్షణ కరవే!

మోటె చిరంజీవి

రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. మైనర్లను ప్రేమ పేరుతో ట్రాప్‌చేసి మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి మరికొంత పెరిగాయి. వరకట్నం కేసులతో పాటు వేధింపుల కేసులు రెట్టింపు అయ్యాయి.మహిళా పోలీసు స్టేషన్లలో గత యేడాదికంటే ఈసారి అధిక మొత్తంలో ఫిర్యాదులు పెరిగాయి. మహిళలపై అత్యాచారాలు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2018తో పోలిస్తే 2021నాటికి అత్యాచారాలు 22శాతం, దాడులు 15శాతం, ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసులు 13శాతం మేర పెరిగాయి. ఒక పక్క దేశంలో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతుంటే కొన్ని రాష్ట్రాలు ఈ విషయంలో టాప్‌లో ఉన్నాయి. అయితే వాస్తవాలను మరుగున పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి మాత్రం వాటిని అదుపు చేయలేకపోయింది. మహిళలపై జరిగిన లైంగికదాడి, హత్య నేరాలలో 2017 నుంచి 2021మధ్య 218 కేసులతో యూపి మొదటి స్థానాన్ని ఆక్రమించింది. దీని తర్వాత స్థానాల్లో అసోం 191, మధ్యప్రదేశ్ 166, మహారాష్ట్ర 133 ఉన్నాయి. దేశంలోరోజూ 88 లైంగిక దాడులు జరుగుతున్నాయి. స్నేహం ముసుగులో, ఆన్‌లైన్ ఫ్రెండ్షిప్ పేరుతో, పెళ్లి చేసుకుంటామని మరికొందరు ఇలా చాలారకాలుగా మహిళలను మభ్యపెట్టి వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. దేశంలో ప్రతిరోజు దాదాపు 88 మంది మహిళలు అత్యాచారానికి గురవడం ఆందోళన కలిగించే విషయం. అత్యధిక మంది మహిళలు తెలిసినవారు, అయినవారి చేతుల్లోనే లైంగిక దాడికి గురవుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సినటువంటి వారే కాటేస్తుంటే బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని నోళ్లు నొక్కేస్తున్నారు. ఇల్లు మొదలుకొని ఆఫీస్ వరకు మహిళలకు ఎక్కడ కూడా రక్షణ లేకుండాపోతున్నది అనేది నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా 2022లో అత్యాచార కేసులు 96.6 శాతం నమోదయ్యాయి. 18నుంచి 30 సంవత్సరాల వారిపైన అత్యధికంగా 21,063కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్న విషయం. 30నుంచి 45ఏళ్ల వయసు గల వారిపైన 8,644 లైంగికదాడుల కేసులు నమోదయ్యాయి. మొత్తం 31,516 కేసుల్లో 31,982 మంది బాధితులు ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో తెలిపింది. ఎక్కువగా మహిళలపై జరుగుతున్నటువంటి దాడులలో సహోద్యోగులు, యజమానులు, తెలిసినవారు, కుటుంబ సభ్యులు, బంధువులే వారిని నమ్మించి వంచించినట్లు తెలుస్తుంది. 2,324 మంది కుటుంబ సభ్యుల చేతుల్లో లైంగిక దాడికి గురయ్యారు. అంటే ఆవేదన కలగక మానదు. వారందరూ కూడా బయటికి వచ్చి ఫిర్యాదు చేసినవారు.ఇంకా ఫిర్యాదు చేయనివారు కోకొల్లలుగా ఉన్నారు. దేశవ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో ఒక వెయ్యి అరవై రెండుమంది లైంగికదాడికి గురయ్యారు. 2022లో నమోదైనటువంటి అత్యాచారాలకేసుల్లో 14,4582 కేసులు స్నేహం, ప్రేమ, పెళ్లిపేరిట ఉన్నవే. తెలంగాణ రాష్ట్రంలో 814 లైంగికదాడి కేసులు నమోదుకాగా 523మందిని అరెస్టు చేశారు. రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల్లో 812 మంది తెలిసిన వారిచేతుల్లో అఘాయిత్యానికి గురయ్యారు. మిగతా రెండు కేసుల్లో నిందితులు గుర్తుతెలియనివారే. 2022లో రాష్ట్రాలవారీగా నమోదైన లైంగికదాడి కేసులను చూసినట్లయితే రాజస్థాన్‌లో 5,399,ఉత్తరప్రదేశ్‌లో 3,690,మధ్యప్రదేశ్‌లో 3,029,మహారాష్ట్రలో 2,904, హర్యానాలో 1,787, ఒడిశాలో 1,464, జార్ఖండ్‌లో 1,298, ఛత్తీస్‌గఢ్‌లో 1,246 లైంగిక దాడి కేసులు నమోదయ్యాయి.అత్యాచార బాధితులను గుర్తించేందుకు గాను వారిలో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసు ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసింది. మహిళల కోసమే షీటీమ్స్, భరోసా సెంటర్లు,హ్యూమన్ ట్రాఫికింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు అరికట్టేందుకు సాహస్ వంటి వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తుంది. ఏదిఏమైనా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అందరూ చింతించాల్సిన అవసరం ఉంది. సమాజంలో చైతన్యంరావాలి.తప్పు చేయాలంటేనే భయపడిపోయేలా కఠిన శిక్షలుండాలి.తప్పు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షస్తే మరోవ్యక్తి తప్పు చేయడు. •



# పొత్తులతో ఎన్నికల్లో విజయం సాధ్యమా?

రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరగడానికి ఇక కొద్ది కాలం మాత్రమే ఉంది. ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలను అమలుచేసి ఎన్నికల రణరంగంలో అత్యంత బలవంతుడిగా కనబడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి ప్రత్యర్థులు సరైన వ్యూహాలను పన్నవలసిందే. అందునా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇది ఆఖరి పోరాటంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. పొరపాటున చంద్రబాబుకి ఈ ఎన్నికలలో ఓటమి ఎదురైతే తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆగమ్య గోచరమవుతుంది. కాబట్టి జగన్‌తో ఒంటరి పోరాటం ఆత్మహత్యాసదృశ్యం అని తెలుసు. కాబట్టే చంద్రబాబు పవన్ కళ్యాణ్ గతం మరిచి కూటమితో జతకట్టారు. సీట్ల సర్దుబాటు చర్చలు ప్రారంభించి ముందడుగు వేశారు. అయినా సరే ఆంధ్రప్రదేశ్ ఒక శాతం మించి ఓటు బ్యాంకులేని బిజెపి పొత్తుకోసం ఇరువురు నాయకులు తాపత్రయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. బహుశా మూడు నెలలలో జరగబోయే ఎన్నికల అనంతరం కేంద్రంలో బిజెపినే అధికారం చేపడుతుందని, నరేంద్రమోడీయే ప్రధానమంత్రి అవుతారని మీడియా ప్రచారం జరుగుతోంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో టగ్‌ఆఫ్‌వార్‌గా జరగబోయే ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యాక ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మేజిక్ ఫిగర్ 88కి పదో పరకో సీట్లు తక్కువపడితే ఆ తరువాత జగన్,చంద్రబాబు మధ్య జరగబోయే రాజకీయ రంగులరాట్నంలో విజేతలు కావాలంటే కేంద్రంలోని నరేంద్రమోడీ, అమిత్‌షాల ఆశీస్సులు అవసరం.వారిని కాదని మొండిగా రాజకీయ రంగులరాట్నం సినిమా మొదలు పెడితే దివంగత జయలలిత నెచ్చెలి శశికళ తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీప్రమాణాల ముహూర్తంలోనే జైలు ఊచలు లెక్కపెట్టినట్లు, మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే శివసేన పార్టీతోపాటు నిలువు దోపిడీకి గురైనట్లు అనుభవాలు ఏపీ నేతలకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంది. ఇది ఊహించే వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్ కేంద్రంలోని బిజెపి పెద్దలను విభజనలు అంటూ ఇబ్బంది పెట్టకుండా సన్నిహితంగా మెదులుతున్నాడు. ఇటు ప్రాణ మిత్రుడైనా బాబు,పవన్ కళ్యాణ్‌లకు ఇదే ఆలోచనవచ్చింది. కాబట్టి వారు సైతం జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓట్లు చీలకూడదు కాబట్టే పొత్తుప్రయత్నాలు అంటూ బిజెపి అండ కోసం నానారకాల విన్యాసాలు చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పినవాడు. భారత ప్రధానులుగా హెచ్‌డి దేవగౌడ, ఐకె గుజ్రాల్‌ను ఎన్నిక చేసినవాడు.ఎన్డీడే కన్వీనర్ హోదాలో అటల్ బీహారీ వాజ్‌పేయ్ ప్రధాన మంత్రి కావడానికి సహకరించినవారు. భారత రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతిపాదించినవారు. చెప్పుకుంటూ వెళితే చంద్రబాబు భుజ కీర్తులకు తక్కువ ఏమీ కానీ ఈ కీర్తి కిరీటాలు కాలంతోపాటు కనుమరుగయ్యాయి. నేడు చంద్రబాబుది ఆయన తెలుగు దేశం పార్టీది అస్తిత్వ పోరాటం. జరగబోవు ఎన్నికలలో ఆరునూరైనా కూడా రెండోసారి అధికారంలో ఉన్న జగన్ దూకుడును తట్టుకొని 2029 వరకు రాజకీయ రంగంలో నిలదొక్కుకోవటం చాలా కష్టంఅని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కనుక కేంద్రంలోని బిజెపి పెద్దల మద్దతు పొందితే కొంత వరకు జగన్ దూకుడుకు చెక్‌పెట్టే అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ తెలిసినవాడు కాబట్టే చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాలపాటు తనఇగోను పక్కనపెట్టి ఎంత నిరాదరణకు గురవుతున్నా బిజెపి కటాక్ష వీక్షణలకోసం, నరేంద్ర మోడీ అనుగ్రహం కోసం చకోర పక్షిలా ఎదురు చూస్తున్నాడు. నరేంద్రమోడీ మనసును కరిగించేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నంలేదు.బిజెపితో తెలుగుదేశం పార్టీకి కటీఫ్‌కు కారణమైన ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్‌ను అటకెక్కించాడు.కోవిడ్ 19ఆపద నుంచి నరేంద్రమోడీ సమర్థ నాయకత్వం వల్లనే భారతదేశం సురక్షితంగా బయటపడిందని ప్రశంసించాడు. కేంద్రప్రభుత్వం అమలు చేయబోయిన మూడు వ్యవసాయ చట్టాలను రైతులు ముక్తకంఠంతో తిరస్కరించినా ఏపీత్రిమూర్తులు సమర్థించారు. ఈ సందర్భంలోనే జరిగిన లకీంపూర్ ఖేరి దుస్సంఘటనపై నోరు మెదపలేదు.జమ్మూఅండ్ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించినా 370 రాజ్యాంగ అధికారణాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేయటాన్ని,జమ్మూ అండ్ కశ్మీర్‌ను మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించటాన్ని సమర్థించారు. ఈ సందర్భంలోనే ఒకప్పటి మిత్రుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా నిరసనకు కూటమిలో ప్రవేశాన్ని కోల్పోయారు.ఇటు అధికార ఎన్డీఏ కూటమిలోకి అనుమతిరాక త్రిశంకు స్వర్గంలో పడ్డారు.చివరికి నరేంద్ర మోడీతో చెడిన స్నేహం పునరుద్ధించుకోవడానికి చంద్రబాబుచివరి ప్రయత్నం ఎలా ఉండబోతోంది,ఎన్టీఆర్ నటించిన సీతారామ కళ్యాణం సినిమాలో పరమ శివుడు ఆగ్రహానికి గురైన రావణుడు శివుడు అనుగ్రహం పొందడం కోసం శత విధాల ప్రయత్నాలు చేస్తాడు.అవి ఫలించకపోయేసరికి చివరికి కైలాస ద్వారాం ముందు కూర్చుని తన కడుపు చీల్చి పేగులను లాగి వాటిని తంత్రులుగా వీణ వాయిద్యం చేసి శివుడ్ని మెప్పించి శివానుగ్రహం పొందుతాడు.చంద్రబాబు ఇంతటి దుస్సాహసానికి పూనబోడు కదా.. అయితే కటిక చీకటిలో చిరుదీపం మాదిరి చంద్రబాబు బిజెపిపొత్తుపై ఒక ఆశ అంటూలేకపోలేదు. బిజెపితో పొత్తుఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కూడా పొత్తుకు కలిసి రావాలని, ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి జనసేన బిజెపి కలిసి కూటమిగా ఎన్నికలలో పోటీ చేయాలని అగ్రనాయకత్వాన్ని కోరుతున్నాడు.ఏపి బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా చంద్రబాబుతో పొత్తుకు సానుకూలంగాఉన్నారు. బిజెపిలో ఉన్న బాబు శ్రేయోభిలాషులది ఇదే అభిప్రాయం. కాబట్టే జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓటు చీలకపోదు అన్న ఉద్దేశంతో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రయత్నాలు ఫలించి బిజెపి అగ్రనేతలు చివరి నిమిషంలో పొత్తుకు అంగీకరించే అవకాశం ఉంది.ఇలా జరిగిన టిడిపి జనసేన, బిజెపి కూటమికి సానుకూల ఫలితాలు లభిస్తాయా అనేది విశ్లేషకులు చేయాల్సిన అంశం. ఎందుకంటే విభజన హామీలు అమలు చేయడంలో బిజెపినాయకత్వం ఏపికి మొండిచేయిచూపింది. అయితే ఈ వైఫల్యం మొత్తం బిజెపిపై నెట్టివేయడం సరైనది కాదు. జగన్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కూడా ఈ వైఫల్యంలో భాగంగా ఉంది.అదీకాక ఈ ఐదు సంవత్సరాల కాలంలో బిజెపి నాయకత్వం చంద్రబాబు పట్ల నిరాదరణ చూపింది. ఒకానొక సందర్భంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు అది వివరించడానికి చంద్రబాబు ఢిల్లీవెళ్లి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ కోరితే తిరస్కారమే ఎదురైంది.స్కిల్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేస్తే కేంద్రనేతలు నుంచి మౌనమే సమాధానమైంది. నామ్‌కే వాస్తే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో అమిత్‌షా సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ఏపిలో జనసేన మాత్రమే బిజెపి మిత్రపక్షమని రాష్ట్ర స్థాయి బిజెపి నేతలు పదేపదే ప్రకటించారు. పొత్తు కోసం చంద్రబాబు పవన్ ఆరాటాన్ని బిజెపి తృణీకారాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ రావడానికి కొద్దిసమయం మాత్రమే ఉన్న ఈ తరుణంలో ఎవరికీ ప్రభుత్వాన్ని అప్పగించాలో ఒక స్థిర నిర్ణయానికి ప్రజలువచ్చే ఉంటారు.ఆలస్యం అమృతం విషం కాబట్టి బిజెపితో పొత్తు ప్రయత్నాలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విరమించాలి. మిత్రులిద్దరూ అధికార వైసీపిని ఎదుర్కోవడానికి ధీటైన వ్యూహాలను రూపొందించాలి. •



# అన్ని దారులు అయోధ్య వైపే..

# బాల రాముని పైకి సూర్య కిరణాలు

## శ్రీరామ నవమినాడు తాకే విధంగా అద్భుత ఏర్పాటు

## వెయ్యేళ్ల జీవిత కాలం అంచనాతో రామమందిర నిర్మాణం

**అయోధ్య, జనవరి 21:** అత్యంత సుందరంగా నిర్మిస్తున్న రామమందిరంలో అన్ని విభాగాల్లోను ప్రత్యేకతలున్నాయి. శ్రీరామనవమి నాడు బాలరాముడి నుదుటిపై సూర్యకిరణాలునేరుగా ప్రసరించేటట్లు నిర్మాణం జరిపారు. దిగువ అంతస్తు గర్భాలయంలోని బాలరాముడి విగ్రహ నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరిస్తాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆకాంక్షమేరకే ఇలా నిర్మాణం జరుగుతోందని ట్రస్టు వివరించింది. కిరణాలునేరుగా బాలరాముడిని తాకే విధంగా గర్భాలయ ద్వారం ఎత్తు, విగ్రహ ఎత్తును ఖరారుచేసారు. చాలా విశాలమైన దేవాలయం కావడంతో సహజసిద్ధంగా సూర్యకిరణాలు లోనికి వచ్చే వీలు ఉండదేమోనన్న ఉద్దేశ్యంతో ప్రతిబింబం రూపంలో సూర్యకాంతి లోపలకు వచ్చేలా ఏర్పాట్లుచేసారు. నిర్మాణం పూర్తికాకముందే భక్తుల తాకిడిపెరిగింది. ఆలయనిర్మాణం ప్రారంభానికిముందు రోజుకు సగటున 1500నుంచి రెండువేల మందివరకూ వచ్చేవారు. ఆలయపనులు ప్రారంభించాక ఆ సంఖ్య ఒక్కసారిగా పదివేలకు పెరిగింది. ఇపుడు నిత్యం 40 వేలనుంచి 50వేలమంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. ప్రాణప్రతిష్ట జరిగినతర్వాత ఆసంఖ్య లక్షకు దాటుతుందని కూడా చెపుతున్నారు. అలాగే ఆలయానికి చేరువలో భక్తులకు వసతి మందిరం ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం 25వేల మందివరకూ ఉండవచ్చు. లక్షమంది భక్తులకు వసతి ఉండేలా గదులు సిద్ధంచేసే ఆలోచనలో ట్రస్టు ఉంది. సొంతంగా ఏర్పాటుచేయాలా, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలా అన్నది పరిశీలనచేస్తున్నారు. కాగా రామాలయం వేయి సంవత్సరాలవరకూ పటిష్టంగా ఉండేలా నిర్మిస్తున్నారు. పెద్దపెద్ద భూకంపాలను తట్టుకుని నిలబడే నిర్మాణం అవసరం. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చి సంస్థ నిపుణులు నిర్మాణ డిజైన్‌లో పాలుపంచుకున్నారు. నేపాల్‌నుంచి అయోధ్య వరకూ గతంలో సంభవించిన భూకంపాల తీవ్రతను పరిశీలించి వాటికి 50రెట్లు పెద్ద భూకంపాలను కూడా తట్టుకునేవిధంగా డిజైన్‌చేసారు. ఇపుడున్న మందిరం వద్దకు వరదనీరు వచ్చినా, వరదలు పోటెత్తినా ఎలాంటి గండం లేకుండా గుడిని నిర్మిస్తున్నారు. ఇందుకు సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సిఫారసులు తీసుకున్నారు. కాకతీయులు అనుసరించిన శాండ్‌బాక్స్ టెక్నాలజీని వినియోగించి వెయ్యేళ్ల జీవిత కాలం ఉండేలా నిర్మాణంజరిగింది. ఇందుకు తెలంగాణలోని రామప్ప, వేయిస్తంభాల దేవాలయాలపై నిర్వహించిన పరిశోధన పత్రాలను జతచేసారు. ఐఐటి మద్రాస్ నిపుణులు కాంక్రీట్‌పైల్స్ డిజైన్ ఇచ్చినా వందేళ్లు మాత్రమే జీవితకాలం కావడంతో వెయ్యేళ్ల జీవితకాలానికి ప్రాధాననయతనిచ్చారు. వరంగల్ నిట్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావురాసిన లేఖపై స్పందించిన ప్రధానికార్యాలయం, ట్రస్టుప్రతినిధులు డిజైన్‌కు సమ్మతించారు. నిర్మాణ ప్రాంతంలో సరయూ నది వందల ఏళ్లకింద ప్రవహించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. భూమి పొరల్లో ఇసుకమేటలు ఉన్నట్లు గుర్తించారు. తర్వాత 50 అడుగులమేర మట్టిని తొలగించి రీఇంజనీర్డ్ ఇసుక కొన్ని రసాయనాలు, స్వల్పమొత్తంలో సిమెంట్ కలిపి పొరలుగా వేసి కంప్రెస్ చేయాలని సిఫారసులు వెళ్లాయి. పాండురంగారావు సూచనమేరకే కొత్తపునాది ప్రణాళికలు అమలుచేసారు.





### రామమందిర ఉంగరాలకు

## భలే డిమాండ్

**సూరత్, జనవరి 21:** అయోధ్య రామమందిర రూపంలో తయారుచేసిన గులాబీ రంగు బంగారు ఉంగరాలకు భారీగా డిమాండ్ పెరిగింది. సూరత్‌లోని వ్యాపారులు వీటిని తయారు చేస్తున్నారు. ఇవి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షల మధ్య లభిస్తాయి. 38 గ్రాముల బరువుతో ఈ ఉంగరాలను తయారుచేస్తున్నారు. వీటిని ఈ నెల 22వ తేదీన చెన్నై,ముంబయిలలో ఆవిష్కరించనున్నారు.

# మందిరంలో అద్భుత శిల్పకళా సంపద

**అయోధ్య, జనవరి 21:** శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామభక్తులకల నెరవేరుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిర్మాణంజరిగిన అయోధ్యరామమందిరానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆలయ పరిసరాలు మొత్తం 90 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. సుప్రీంకోర్టు తీర్పులో ట్రస్టుకు 72 ఎకరాలు సంక్రమించింది. ఇతర భూమిని ప్రైవేటు సంస్థలు, వ్యక్తులనుంచి ట్రస్టుకొనుగోలుచేసింది. ఇందులో 2.7 ఎకరాల్లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన దేవాలయం రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం 235 అడుగుల వెడల్పు 350 అడుగుల పొడవు, 161 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఆలయ నిర్మాణం ఆగమశాస్త్రం నాగర విధానగుర్జర చాళుక్యశైలిలో రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం మూడు అంతస్తుల్లో ఉంది. ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఒక్కో అంతస్తులో నృత్య రంగ కుడు కీర్తన ప్రార్థన పేర్లతోఐదు మండపాలుంటాయి. ప్రధాన ఆలయంలో 366



స్తంభాలుంటాయి. ఒక్కోదానిపై 30 వరకూ శిల్పాలు ఇతర నగిషీలు ఉంటాయి. స్తంభాలపై శివుడు వినాయకుడు దశావతారాలు యోగినులు సరస్వతి ఇతర దేవతామూర్తుల రూపాలను చిత్రించారు. గర్భాలయం అష్టభుజి ఆకృతిలో చెక్కారు. లేత గులాబీరంగు ఇసుకరాయితో నిర్మించారు. ఇందుకు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌జిల్లా బన్సీ పహాడ్‌పూర్ క్వారీనుంచి ఐదు లక్షల ఘనపుటడుగుల లేతగులాబిరంగు రాయి, గర్భాలయం కోసం ఇదే రాష్ట్రంలోని మక్రానా నుంచి లక్ష ఘనపుటడుగుల తెలుపురంగు చలవరాయినిరప్పించారు. ఆలయానికిప్రధానిమోడీ 2020 ఆగస్టు ఐదోతేదీ భూమిపూజచేసారు. ఆలయ పనులు మూడు షిఫ్టుల్లో కొనసాగించారు. దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన 3500 మంది కార్మికులు ఈపనుల్లో ఉన్నారు. ఎల్అండ్‌టీ నిర్మాణ సంస్థకాగా పనుల పర్యవేక్షణ బాధ్యత టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌కు అప్పగించారు. శిల్పాలను తీర్చిదిద్దేందుకు ఒడిశానుంచి ఎక్కువమంది శిల్పులు వచ్చారు. సిమెంట్ లాంటి బైండింగ్ మెటీరియల్ వినియోగించారు. రాళ్లుజోడించడమే క్లిష్టమైన ప్రక్రియ ఈ ప్రక్రియలో విశేష అనుభవం ఉన్న రాజస్థాన్ నిపుణులకు ఆబాధ్యత ఇచ్చారు. కాపర్ క్లిప్స్ మాత్రమే వాడిరాళ్లను అనుసంధానించారు.



## పదివేల వజ్రాలతో రామమందిర రూపం

**అయోధ్య, జనవరి 21:** గుజరాత్‌లోని సూరత్ అంటేనే ప్రపంచప్రఖ్యాతిచెందిన వజ్రాలకు ప్రసిద్ధి. అయోధ్య రామమందిరప్రాణప్రతిష్ట జరగబోతున్న వేళ సూరత్‌లోని ఒకళాకారుడు రాములవారి కళాకృతిని పదివేలకు పైగా వజ్రాలతో రూపొందించారు. నల్లటిఅట్టపై ఈవజ్రాలను వరుసగాపేర్చి అయోధ్య రామమందిరంతో కూడిన శ్రీరాముడి కళాకృతిని డిజైన్ చేసారు. ఒక వజ్రాలవ్యాపారి ఐదు వేల వజ్రాలు, రెండు కిలోల వెండిని ఉపయోగించి రామాలయం నెక్లెస్‌ను కూడా తయారుచేసాడు.



## అయోధ్య ప్రాణప్రతిష్ఠ వేడుకకు వస్తున్నా.. -నిత్యానంద

**కైలాస, జనవరి 21:** దేశంనుంచి పరారయి ప్రత్యేక దీవిని సొంత దేశంగా ఏర్పాటుచేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్న నిత్యానందన తనకు అయోధ్య రాముని ఆహ్వానం అందిందని ప్రకటించాడు. కైలాస దేశంగా ప్రకటించి హిందూమతానికి సుప్రీం అధిపతిగా చెప్పుకుంటున్న నిత్యానంద 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టకు ఆహ్వానం అందిందని తాను వస్తున్నట్లుప్రకటించాడు. ఈ చారిత్రకమైన, అసాధారణమైన సంఘటనను మిస్ అవ్వకండి. సాంప్రదాయ ప్రాణప్రతిష్ట సమయంలో రాముడు లాంఛనంగా ఆలయ ప్రధాన విగ్రహంలోనికి ఆవాహనం అవుతాడు. యావత్‌ప్రపంచాన్ని కరుణించేందుకు భూమిపైకి వస్తాడు అని వ్యాఖ్యలు సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లోప్రకటించాడు.

### ప్రాణప్రతిష్ఠ వేళ అయోధ్యలో

## 10 లక్షల దీపాలు

**అయోధ్య, జనవరి 21:** శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకుని అయోధ్య నగరాన్ని సోమవారం నయనానందకరంగా తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం పది లక్షల దీపాలతో అలంకరించ నున్నట్లు రామజన్మభూమి ట్రస్టు తెలిపింది. అందుకోసం దేశీయంగా తయారుచేసిన మట్టి ప్రమిదలనే ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. రామ మందిరం సహా రామ్ కీ పైడీ, కనక్ భవన్, గుప్తర్ ఘాట్, సరయు ఘాట్, లతామంగేష్కర్ చౌక్, మని రామ్‌దాస్ చవానీ వంటి ప్రముఖ ప్రదేశాలన్నింటినీ దీపాలతో అలంకరిస్తామని తెలిపింది.
దేశవ్యాప్తంగాప్రతిఒక్కరూ సోమవారం సాయంత్రం తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో దీపాలు వెలిగించాలని ఇప్ప టికే ప్రధాని మోడీ పిలుపునిచ్చిన విషయం విదితమే. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత ఏడేళ్లుగా అయోధ్యలో దీపోత్సవం నిర్వహిస్తోంది. 2017లో రాష్ట్ర ప్రభుత్వం 1.71లక్షల దీపాలతో దీనిని ప్రారంభించింది.


# అయోధ్యలో అందుకే కొత్త విగ్రహం

## ఆలయ నిర్మాణానికి రూ. 1,100 కోట్లకుపైగా వ్యయం!

**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య ముస్తాబైంది. 161 అడుగుల ఎత్తుతో మూడు అంతస్తులుగా (జి+2) చేపడుతున్న మందిర నిర్మాణానికి ఇప్పటివరకు రూ.1,100 కోట్లకుపైగా ఖర్చయినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. మొత్తంపనులు పూర్తి చేసేందుకు మరో రూ. 300కోట్లు అవసర మవుతాయని చెప్పారు. తాత్కాలిక మందిరంలోని పాత రామ్ లల్లా మూర్తిని కొత్త విగ్రహం ముందు ఉంచుతామని తెలిపారు. 51 అంగుళాల బాలరాముడి విగ్రహాన్ని గురువారం ఆలయ గర్భగుడి లోకి చేర్చిన విషయం తెలిసిందే. మొత్తం మూడింటిలో.. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్ చెక్కిన శిల్పాన్ని ఎంపిక చేశారు. మిగతా రెండింటినీ ఆలయంలో ఉంచుతామని గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. వాటిలో ఒకదాన్ని రాముడి వస్త్రాలు, ఆభరణాలకు సంబంధించిన కొలతలు తీసుకునేందుకు ఉపయోగిస్తామన్నారు. 'పాత విగ్రహం ఐదారు అంగుళాల ఎత్తు ఉంది. 25-30 అడుగుల దూరం నుంచి ఇది స్పష్టంగా కనిపించదు. అందుకే పెద్ద మూర్తి అవసరమైంది' అని చెప్పారు. 'మూడు విగ్రహాల్లో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా కష్టమైంది. అవన్నీ అందంగా ఉన్నాయి. దివ్యమైన మెరుపుతో కూడిన పిల్లవాడి ముఖం, రాముడు ఆజానుబాహుడు కాబట్టి.. చేతులుపొడవుగా ఉండటం వంటి ప్రమాణాలను పాటించారు. మేం ఎంపిక చేసిన ప్రతిమ శరీర పుష్టి, మంచి వ్యక్తిత్వం కనబడేలా చక్కగా కుదిరింది.
పిల్లవాడి సున్నిత స్వభావం దాని అందాన్ని పెంచింది. విగ్రహాలను చెక్కేందుకు నాలుగైదు నెలలు పట్టిందని వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# బాబ్రి మసీదు నుంచి.. రామమందిర్ దాకా

**అయోధ్య, జనవరి 21:** అయోధ్యలో రామమందిర నిర్మాణం వెనుక సుదీర్ఘపోరాటం ఉంది. శతాబ్దాల క్రితం నాటి రామాలయాన్ని దక్కించుకునేందుకు కరసేవకులు ప్రాణత్యాగాలే చేసారు. బాబర్ కాలం నాటి ఈ మసీదు నిర్మాణా నికి సంబంధించిన చరిత్రను మరోసారి పునరావలోకనంచేస్తే ఆసక్తికరమైన విషయాలు దాగి ఉన్నాయి.
మొఘల్ చక్రవర్తి బాబర్ హయాంలో 1528వ సంవత్సరంలో ఆయన జనరల్ మీర్‌బాఖీ ఈ మసీదును నిర్మించారు. అప్పట్లో ఈస్థలంలో ఉన్న రామమందిరాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని చరిత్రచెపుతోంది.
దీనితో అప్పటినుంచి పోరాటాలుప్రారంభం అయ్యాయి. 1843లో వివాదాల కారణంగా అప్పటి బ్రిటిష్ పాలకులు రామ్‌కోట్‌లోని ఈ మసీదుచుట్టూ కంచెను నిర్మించారు.
అప్పటి మొఘల్ రాజ్యంలోని అవధ్ పాలకుడు నవాబ్ వాజిద్‌షా ఆధ్వర్యంలో హిందుముస్లింల మధ్య పెద్ద పోరాటమే నడిచింది. ఆరేళ్ల తర్వాత కంచె రావడంతో కొంత సద్దుమణిగింది
అయితే ముస్లింలకు మసీదులోకి అనుమతించి హిందువులకు మసీదు బయట స్థలంలో ప్రార్థనలకు కోర్టు అనుమతించింది
1885 జనవరిలో మహంత్ రఘుబీర్‌దాస్ ఫజియాబాద్ జిల్లాకోర్టులో పిటిషన్‌వేసి రామ మందిరం నిరినమంచేందుకు అనుమతించాలని కోరారు. ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు.
ఆ తర్వాత 1949లో గోపాల్‌సింగ్ విశారద్ ఫైజాబాద్‌కోర్టులో పిటిషన్ దాఖలుచేసి మసీదులో శ్రీరాముని విగ్రహాలున్నాయని వాదించారు. తమకు పూజలుచేసేందుక అనుమతించాలని



సూచించారు.
అదే సమయంలో హాసీమ్ అన్సారి విగ్రహాలను తొలగించి మసీదును ముస్లింకే కేటాయించాలని వాదించారు. అయితే ప్రభుత్వం ఈప్రాంతాన్ని తాళం వేసి రోజువారి పూజలకు అనుమతించింది.
1986వరకూ కొనసాగుతున్న ఈ వివాదంలో చివరకు హిందువులకు పూజలు చేసేందు అనుతించింది.
ఆ తర్వాత డిసెంబరు ఆరవ తేదీ 1992లో జరిగిన అతిపెద్ద రథయాత్రలో బాబ్రి మసీదును కర్‌సేవక్‌లు కూల్చివేసారు. విహెచ్‌పి, శివసేన, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
1990లో అధ్వాని ఆధ్వర్యంలో సోమ్‌నాథ్‌నుంచి అయోధ్యవరకూ రథయాత్ర నిర్వహించారు. 300 కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది.
1990 అక్టోబరు 23న ఆనాటి ప్రధాని విపిసింగ్ అప్పటి బీహార్‌సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు అధ్వానిని అరెస్టుచేసేందుకు అనుమతినిచ్చారు
అప్పటినుంచి కొనసాగుతూ వచ్చిన హిందూ ముస్లింలమధ్య హింస చివరకు 2వేల మందిప్రాణాలను బలిగొంది. గుజరాత్‌లోని సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో ఎస్6 బోగీ మొత్తం తగులబెట్టారు.
అయోధ్యనుంచి వస్తున్న కరసేవకులు ఎనిమిది మంది సజీవదహనమయ్యారు. తదనంతరం గుజరాత్‌లోని అల్లర్లలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.
2003లో పురవాస్తుపరిశోధన శాఖ వివాదస్పద స్థలంలో సర్వేనిర్వ హించింది.
2010లో అలహాబాద్ హైకోర్టు మూడు భాగాలుగా తీర్పుచెప్పింది.
2011లో ముగ్గురు పార్టీలు నిర్మోహి అఖారా, రామ్‌లల్లా విరాజ్‌మాన్, సున్నీ వక్ఫ్‌బోర్డు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో అప్పీలుచేసాయి. ముందుస్టే విధించిన సుప్రీం ఆ తర్వాత
2019 నవంబరు తొమ్మిదవ తేదీన వివాదస్పద స్థలం 2.77 ఏకరాలనున ట్రస్టుకు బదలాయిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. అదనంగా ప్రభుత్వం ఐదెకరాల భూమిని సున్నీ వక్ఫ్‌బోర్డుకు ఇవ్వాలని మసీదునిర్మాణానికి కేటాయించాలని తీర్పుచెప్పింది. నాడు చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ పదవీ విరమణకు ఏడురోజుల ముందు ఈ తీర్పు చెప్పారు.
2020 ఆగస్టు ఐదవ తేదీ రామమందిర నిర్మాణానికి ప్రధానిమోడీ భూమి పూజ నిర్వహించారు.
అప్పటినుంచి నిరాఘాటంగా నిర్మాణం జరుగుతూ 2024 జనవరి 22వ తేదీ విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతోంది.

# ప్రాణప్రతిష్ఠ వివరాలు ఇలా..

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తూ ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కళ్లకు పవిత్ర వస్త్రాన్ని చుట్టిన బాలరాముడి విగ్రహానికి ఉన్న ఆ వస్త్రాలను తొలగించడంద్వారా ప్రధానిమోడీ ఈ విగ్రహ ప్రాణప్రతిష్టను పూర్తిచేసినట్లవుతుంది. ఇందుకోసం ప్రధానితోపాటు అతిరథ మహారథులందరూ అయోధ్యకు విచ్చేస్తున్నారు. ఇప్పటికే బాలివుడ్, టాలివుడ్, కోలివుడ్‌ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు వంటి వారు అయోధ్యకు చేరుకున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ పవిత్రకార్యక్రమం వీక్షించేందుకు తరలివచ్చారు. 22వ తేదీ కూడా మరింతగా భక్తులు వస్తారని ట్రస్టుప్రతినిధులు చెపుతున్నారు. తెల్లవారు ఝామునుంచే విగ్రహప్రాణప్రతిష్టకార్యక్రమాలు, యాగశాలలో ప్రత్యేక యజ్ఞాలు, గర్భగుడిలో పవిత్రపూజాకార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

- సోమవారం తెల్లవారుఝామున బ్రహ్మముహూర్తంలో బాలరాముడికి సరయూనదిలో పుణ్యస్నానం ఆచరింపచేస్తారు.
- అక్కడినుంచి బాలరాముడి విగ్రహంతో శోభాయాత్ర మొదలవుతుంది.
- అయోధ్యకు అనుసంధానంగా మార్గం వెంబడి ఉన్న ఆలయాలన్నింటినీ బాలరాముడు సందర్శిస్తాడు.
- ఇవన్నీ పూర్తయిన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్టకు తరలిస్తారు.
- బాలరాముడు అయోధ్యలో స్నానపానాదులు చేస్తూ సంచరించినతరహాలో ఈ వేడుక నిర్వహిస్తారు.
- 6.30 గంటలకు శృంగార్, జాగరణ్ ఆర్తి ఉంటుంది
- 12 గంటలకు భోగ్ ఆర్తికూడా ఇస్తారు
- రాత్రి 7.30 గంటలకు సంధ్యా ఆర్తి షెడ్యూలులో చేర్చారు.
- ఉదయం పది గంటలకల్లా ప్రధానిమోడీ ఇతర కేంద్ర మంత్రులు అయోధ్యకు చేరుకుంటారు.
- అప్పటికే ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు ఉంటారు.
- మధ్యాహ్నం 12.15 గంటలకు రామాలయం గర్భగుడిలోపూజలునిర్వహిస్తారు.
- మధ్యాహ్నం 12.30 గంటలకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయి.
- విగ్రహానికి ఉన్న పవిత్ర వస్త్రాలను మోడీ స్వయంగా తొలగించడంతో ప్రతిష్టాపన ముగుస్తుంది.
- 22వ తేదీ భక్తులకు అనుమతి ఉండదు. 23వ తేదీనుంచి భక్తులందరికీ బాలరాముడి దర్శనం ఉంటుంది
- విగ్రహ ప్రతిష్టాపన ముగిసిన అనంతరం అయోధ్య ఆవరణలోనే ప్రధానిమోడీ ప్రసంగిస్తారు
- ఇదే సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌కూడా జాతినుద్దేశించి ఉపన్యసిస్తారు.
- ఇదే వేదికపైనుంచి యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇతర కేంద్రమంత్రుల ప్రసంగాలుంటాయి.

# అయోధ్యలో భక్తులకు ఉచిత ఆహారం



**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి, ఆ తర్వాత దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత ఆహారాన్ని అందించేందుకు వీలుగా సామాజిక వంటశాలలు ఏర్పాటయ్యాయి. నిహాంగ్ సింగ్స్, ఇస్కాన్ వంటి సంస్థలు ఈ ఏర్పాట్లను చేశాయి. రాం కీ రసోయ్ నుంచి లంగర్ వరకూ వంటశాలలను ఏర్పాటు చేశాయి. అయోధ్యలోని ప్రతి వీధిలో ఇవి ఏర్పాటయ్యాయి. కిచిడీ, ఆలూ పూరీ, కధీ చావల్, ఆచార్, పాపడ్‌లను భక్తులకు అందించనున్నారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో వేడి టీని భక్తులకు ఇస్తారు. బాబా హర్జీత్‌సింగ్ రసూల్‌పుర్ నేతృత్వంలో నిహాంగ్ సిక్కుల గ్రూపు శుక్రవారం అయోధ్య చేరుకుంది. ఛార్‌ధామ్ మఠలో వారు 2 నెలలపాటు లంగర్‌ను ఏర్పాటు చేసి ఆహారాన్ని అందించనున్నారు. పట్నాకు చెందిన మహావీర్ ఆలయ ట్రస్టు రోజుకు 10,000 మందికి ఆహారాన్ని అందించేలా రాం కీ రసోయ్ వంట గదిని సిద్ధం చేసింది. ఇస్కాన్ మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. రోజుకు 5,000 మందికి ఆహారాన్ని అందించనుంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# వానరాల పట్ల ధర్మరాజు ధర్మ గుణం

ప్రభాతవార్త నిడమర్రు : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆరాధ్య దైవం ఆంజనేయస్వామి వారసులు వానర స్వరూపులు ( కోతులు).జి కొత్తపల్లి అడవిలో రోడ్ల ప్రక్కనవందల సంఖ్యలో కోతులు ఉంటాయి. అడవి కావడంతో వాటికి మంచినీరు దొరకక దాహంతో అల్లాడుతుంటాయి. వాటికి దాహార్తిని తీర్చడం కోసం జనసేన లక్ష్మీనారాయణ ఫౌండేషన్ అధ్యక్షులు ఉంగుటూరు నియోజకవర్గం ఇన్చార్జి పచ్చమట్ల ధర్మరాజు వానరులు కు మంచినీటి తొట్టెలను ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా వాటిని మంచినీళ్లు పెట్టె ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ ఇష్టదైవం అయిన వానరులకు మంచినీళ్లు పోయడం మంచి కార్యక్రమం కావడంతో ఏర్పాటు చేయడం జరిగిందని ధర్మరాజు అన్నారు.

# తణుకులో శోభాయాత్ర



అత్తిలి- జనవరి 21( ప్రభాత వార్త ):అయోధ్యలో రామ మందిర విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా తణుకు లో అయోధ్య రామ వైభవ యాత్ర ఘనంగా నిర్వహించారు. తణుకు వేల్పూర్ రోడ్లో వీరనారాయణ టాకీస్ నుండి బయలుదేరి ఆర్ట్స్ కాలేజీ వరకు యాత్ర సాగింది. విశ్వహిందూ పరిషత్ ,సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల వేషధారణ ల తో, భజనల తో,సాంస్కృతిక నృత్యాలు తో, కోలాటాలతో, వివిధ రకాల వాహనాలతో స్వామివారి కళ్యాణ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తూ ఆర్ట్స్ కాలేజీ వద్దకు చేనుకున్నది. సీతారాములవారి తో భారీ ర్యాలీ నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు ర్యాలీ లో పాల్గొన్నారు. తణుకు రోడ్లన్నీ జైశ్రీరామ్ నినాదంతో మారుమోగింది నగనందా సరస్వతి ,పసుపులేటి వెంకట రామారావు ఆధ్వర్యం లో కార్యక్రమం జరిగింది.



# జిల్లా అంతా జైశ్రీరామ్

## - వాడవాడలా అయోధ్య పండుగ

- వాడవాడలా రామనామం
- ప్రతి రామాలయం వద్ద అన్నదానం
- అయోధ్యలో బాల రాముని విగ్రహావిష్కరణకు జేజేలు
- ప్రతి ఇంట రాముని అక్షితల పంపిణీ








అయోధ్యలో శ్రీరాముని విగ్రహావిష్కరణకు ప్రతి వాడనుండి రామాలయాల్లో వేడుకలు మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో మూడు రోజుల నుండి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగే అయోధ్య భారీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని రామాలయాలు వద్ద భక్తులు పూజలు అన్నదాన కార్యక్రమాలు అక్షితల పంపిణీ చేస్తున్నారు. దాదాపు 600 సంవత్సరాలుగా దేశంలోని హిందువులు ఎదురు చూస్తున్న అయోధ్యలోని శ్రీరాముని ఆలయ ఆరంభం ప్రతి ఒక్కరి హృదయాల్లోనూ ఆనందపు వెలువలతో పులకరిస్తున్నాయి. అయోధ్య అద్భుత ఘట్టాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదిస్తున్నారు. అయోధ్య రామాలయ నిర్మాణం ఆలయ అలంకరణ ప్రధాని తీసుకున్న చర్యలు ప్రతి నోటా చర్చనీయంగా ఉన్నాయి. యూట్యూబ్లో అయోధ్య మందిర చిత్రాలు పూల అలంకరణ సరయు నది కాంతులు చక్కర్లు కొడుతున్నాయి. వాట్సాప్ గ్రూపులో ప్రతి ఒక్కరూ అయోధ్యను పంచుకోవడం విశేషం. పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ జైశ్రీరామ్ నినాదం వెల్లువెత్తింది. ఆలయాల వద్ద భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. భీమవరం తణుకు తాడేపల్లిగూడెం ఏలూరు నరసాపురం పాలకొల్లు తదితర పట్టణాల్లోనూ శ్రీరాముడి ఫ్లెక్సీలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఎక్కడ చూసినా ఎక్కడ విన్నా రామ నామమే. రామ భక్తులు అయోధ్య ఆరంభం వేళ పులకించిపోతున్నారు. అయోధ్య ఆరంభం కోర్టు సన్నివేశం తీర్పు ఆ తరువాత పరిణామాలపై అనేకమంది యూట్యూబ్లో చరిత్ర గుర్తు చేస్తున్నారు. అంతగా అయోధ్యకు అంతర్లేనంగా కలిసిపోయారు. కేవలం విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ వారే కాకుండా హిందూ మతస్తులు రామభక్తులు ఈ ఆనందాన్ని పాలుపంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.









సోమవారం స్థానికంగా ఆలయాలను అంగరంగ వైభవంగా అలంకరించడంతోపాటు ఆలయాల వద్ద భారీ టీవీలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అయోధ్య సంఘటనలు రామ నామ స్మరణలతో భజనలతో నిండిపోయేలా చేశారు. పలు ప్రాంతాల్లో అంజనీపుత్రుని ఆలయాలను కూడా అయోధ్యతో నింపి వేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరిలో రామాలయాల వద్ద అయోధ్య పండుగ జరుగు తోంది. **ప్రభాతవార్త.... ఏలూరు - పశ్చిమ**

# దళిత బిడ్డ శ్రీనుకు బెయిల్ ఇవ్వాలి

## - సీఎం జగన్ ముందుకు రావాలి



ప్రభాతవార్త నరసాపురం : దళితులను జగన్ రెడ్డి తన నియంతృత్వ పాలనతో అణచి వేస్తున్నారని , రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా తన నివాసంలో జరిగిన పత్రికా సమావేశం లో ఆమె మాట్లాడుతూ 25 - 10-2018 12. 42 నిమిషాలకు జగన్ అభిమాని, జగన్ కు మైలేజి రావడం కోసం చిన్న కత్తితో సెంటిమీటర్ కూడా లేని గాయం చేస్తే అప్పటి ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ మీద నమ్మకం లేదని, హైదరాబాద్ సిటీ న్యూరో హాస్పిటల్ కి వెళ్ళి తొమ్మిది కుట్లు వేయించుకుని ఇదంతా చంద్రబాబు చేయించారని నానా యాగీ చేసి, అధికారం కోసం కోడికత్తి దాడిని వాడుకుని అధికారం లోకి వచ్చాక పట్టించు కోలేదు సరికదా దళిత బిడ్డ శ్రీనుకు బెయిల్ కూడా రాకుండా కుట్రలు చేస్తున్నాడని డా. రాజ్యలక్ష్మి దుయ్యబట్టారు. తల్లిని, చెల్లిని తన స్వలాభం కోసం వాడుకుని వదిలేసి ఇప్పుడు తన అధికారం కోసం కోడి కత్తి శ్రీనుని కూడా వాడుకుని వదిలేసి జగన్ రెడ్డి వాడుకుని వదిలేయడంలో సిద్ధహస్తుడని నిరూపించుకున్నాడని డా. రాజ్యాలక్ష్మి ఎద్దేవా చేశారు. ఆమాయకుడు, పేద దళిత బిడ్డ కు, పేదరికం , వృద్దాప్యం లో ఉన్న అతని తల్లిదండ్రుల కు జగన్ కన్నీటి ఘోషను మిగులుస్తున్నాడని , దానికి తగినంత మూల్యం భవిష్యత్తు లో చెల్లించు కోక తప్పదని ఈ సందర్భంగా డా. రాజ్యలక్ష్మి హెచ్చరించారు. సుమారుగా 5 సంవత్సరాల నుండి జైల్లో మగ్గుతున్న దళిత బిడ్డ శ్రీనుని తక్షణమే విడుదల చేయాలని డా. రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి అలవల తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ వల్లూరి మాధురి, చల్లా పద్మావతి, తోట ఆరుణ,తోట నాగమణి తదితరులు పాల్గొన్నారు .





మొగల్తూరు పట్టణం కెనాల్ రోడ్,వెలిధివారి విధి లో శ్రీ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. నిర్వాహకులు ఆయనను స్వాగతించి ఘనంగా సత్కరించారు. ప్రభాతవార్త మొగల్తూరు

# వైసీపీతోనే బహుజనుల సమగ్రాభివృద్ధి సాధ్యం : ఆళ్ల నాని

## -ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్ ని పరిచయం చేసిన ఆళ్ల నాని

## -అట్టహాసంగా వైసీపీ ఏలూరు జిల్లా సర్వసభ్య సమావేశం



ప్రభాతవార్త-ఏలూరు : వైసీపీతోనే బహుజనుల సమగ్రాభివృద్ధి సాధ్యమని వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. వైసీపీ ఏలూరు జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ఆధ్వర్యంలో స్థానిక క్రాంతి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ, జగన్ పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి, జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని అన్నారు. ఒంటరిగా గెలవలేమనే భయంతో అరాచక శక్తులన్నీ ఏకమై జగన్ పై కుటిల రాజకీయాలు చేస్తూ దాడి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు ప్రజలపై ప్రేమ లేదని, అక్రమంగా గద్దె నెక్కడమే వాళ్లందరి లక్ష్యమని ఆరోపించారు. ఎంత మంది కలసి వచ్చినా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ దరిదాపుల్లోకి రాలేరన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగాలంటే వైసీపీ మరల అధికారంలోకి రావాలన్నారు. ప్రతిపక్షాల కుట్రలను క్షేత్ర స్థాయిలో తిప్పి కొట్టి, వాస్తవాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలని శ్రేణులకు సూచించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చామన్నారు. చంద్రబాబు పాలనలో అంతా దోచుకోవటమే జరిగిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన దాఖలాలు లేవని, వైసిపి హయాంలో బడుగులకు అత్యధిక ప్రాధాన్యత సీఎం జగన్ ఇచ్చారని చెప్పారు. ఎంతమంది పవన్ కళ్యాణ్ నులు, చంద్రబాబులు వచ్చినా జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేరని ధీమా వ్యక్తంచేశారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రజలకు సేవ చేసుకుంటూ మీ గుండెల్లో పదిలంగా ఉంటానన్నారు. వై నాట్ 175 అనే అర్హత మనకుందని, పేదలు పేదరికం నుంచి బయటికి రావాలన్న సంకల్పం జగన్మోహన్ రెడ్డికి ఉన్న కారణంగానే పేదలు ఆత్మగౌరవంగా జీవించేలా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన అందించారని కొనియాడారు. పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరావు మాట్లాడుతూ

నా కొడుకు సునీల్ ను ఏలూరు జిల్లాకు అప్పగిస్తున్నానని, జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ఆధ్వర్యంలో ఏడు నియోజకవర్గాల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తాడని చెప్పారు. ఏలూరు పార్లమెంట్ బాధ్యతలు తన తనయుడు సునీల్ కు ఇచ్చినందుకు జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, ఏలూరు పార్లమెంటు బీసీ సామాజిక వర్గానికి కేటాయించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ మొత్తం క్లీన్ స్వీప్ చేసి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. లక్షల కోట్లు ఒకే చోట పెట్టుబడి పెట్టె కన్నా మూడు రాజధానులతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చంద్రబాబు అమరావతి అనే అబద్ధాన్ని మరోసారి ప్రజలకు బూచిగా చూపాలని చూస్తున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ బృందం సిద్ధంగా ఉందని, ఈ ఎన్నికల్లో జిల్లాలో ఏడు నియోజక వర్గాలు గెలుపొంది సీఎం జగన్ కి కానుకగా అందిస్తామన్నారు. విద్యా వ్యవస్థ యొక్క రూపురేఖలు మార్చి విలువలతో కూడిన విద్యను అందిస్తుంది




జగనన్న మాత్రమేనని, ప్రతి పేదవాడికి వైద్యం అందుతుందంటే దానికి కారణం కూడా సీఎం జగన్ అన్నారు. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇచ్చేకార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు. ఏలూరు పార్లమెంట్ లో కారుమూరు సునీల్ ను లక్ష ఓట్లు మెజార్టీ తో గెలిపిస్తామని అన్నారు. ఏలూరు పార్లమెంట్ నూతన ఇన్ ఛార్జ్ కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి మనని గెలిపిస్తాయన్నారు. నాడు నేడుతో విద్యా వ్యవస్థలో సీఎం జగన్మోహన్ రెడ్డి సమూల మార్పులు తీసుకొచ్చారని, దేశంలో ఎక్కడా కూడా ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యా సదుపాయాలు లేవని కొనియాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి ప్రజలకు వివరిద్దామని, తన తండ్రి రాజకీయ ప్రస్థానం ఏలూరు నుంచి మొదలైందని, తన రాజకీయ ప్రస్థానం కూడా ఇక్కడ నుండి ప్రారంభం కావడం సంతోషంగా ఉందన్నారు. నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ పవర్ లోకి రావడానికి అడ్డ దారులు తొక్కే వ్యక్తి చంద్రబాబు అని, బీజేపీలోకి తన ఎంపీలను కోవర్టులుగా పంపిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. కనీసం అభ్యర్థులు కూడా దొరకని స్థాయిలో టిడిపి ఉందని ఎద్దేవా చేశారు.

# పదివేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం
## - మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య




చాట్రాయి, జనవరి21, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో పదివేల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య చెప్పారు. ఆదివారం మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో తన కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న చాట్రాయిలో పదివేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా నూజివీడు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించానని దానికి అనుకూలంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఈ ప్రాంత ప్రజానీకం లో చైతన్యం తీసుకొచ్చిన స్వర్గీయ గద్దం సత్యనారాయణ రెడ్డి స్వగృహం నుండి కార్యకలాపాలు కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన వివరించారు. పెత్తందారీ వ్యవస్థ కారణంగానే నూజివీడు నియోజకవర్గం వెనుకబడిపోయిందని నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకే తాను నడుం బిగించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే చాట్రాయి మండలంలో 18 గ్రామాలకు గాను 14 గ్రామాల్లో తన సానుభూతిపరులు పనిచేస్తున్నారని మరికొద్ది రోజుల్లోనే అన్ని గ్రామాలలో పాగా వేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు వ్యూహాన్ని రచిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అనుభూతిపరులు కొమ్ము సుజనరావు, అత్తునూరి సుబ్బారెడ్డి, మేకల చందు, పుచ్చకాయల శేఖర్ రెడ్డి, గోళ్ళ సురేష్, దారా సుందరం, చిన్నంపేట మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, ములగలంపాటి శ్రీనివాసరావు, కలపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన ఆడుదాం ఆంధ్ర

నరసాపురం రూరల్ ప్రభాతవార్త : నరసాపురం మండలం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమమును శనివారం లింగనబోయిన చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమమునకు రాష్ట్ర మత్స్యకార సొసైటీ చైర్మన్ తిరుమాని నాగరాజు, మండల పరిషత్ అధ్యక్షులు మైలాబత్తుల సోని, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సభ్యులు పాల్గొని మండల స్థాయి నందు ఐదు క్రీడా విభాగాలు నందు పురుషుల విభాగంలో క్రికెట్ వేముల దేవి తూర్పు, వాలీబాల్ వేములదీవి తూర్పు, కబాడీ సీతారాంపురం సౌత్, కో కో చామకూరిపాలెం, బ్యాట్మెంటన్ లక్ష్మణేశ్వరం 1 సచివాలయాలు మరియు స్త్రీల విభాగంలో క్రికెట్ వేములదీవి తూర్పుతాళ్ళు2, వాలీబాల్ వైఎస్ పాలెం, కబాడీ పీఎం లంక, కో కో వైయస్ పాలెం, బ్యాడ్మింటన్ చామకూరిపాలెం సచివాలయాల విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయి క్రీడా పరికరములను అందజేసి ఉన్నారన వారు పత్రికానరసాపురం మండలం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమమును శనివారం లింగనబోయిన చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. సదరు కార్యక్రమమునకు రాష్ట్ర మత్స్యకార సొసైటీ చైర్మన్ శ్రీ తిరుమాని నాగరాజు, మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి మైలాబత్తుల సోని, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు శ్రీ బొక్కా రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సభ్యులు పాల్గొని మండల స్థాయి నందు ఐదు క్రీడా విభాగాలు నందు పురుషుల విభాగంలో క్రికెట్ వేముల దేవి తూర్పు, వాలీబాల్ వేములదీవి తూర్పు, కబాడీ సీతారాంపురం సౌత్, కో కో చామకూరిపాలెం, బ్యాట్మెంటన్ లక్ష్మణేశ్వరం 1 సచివాలయాలు మరియు స్త్రీల విభాగంలో క్రికెట్ వేముల తూర్పుతాళ్ళు2, వాలీబాల్ వైఎస్ పాలెం, కబాడీ పీఎం లంక, కో కో వైయస్ పాలెం, బ్యాడ్మింటన్ చామకూరిపాలెం సచివాలయాల విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయి క్రీడా పరికరములను అందజేసారు.

# ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన
# శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారు



నిడదవోలు డిసెంబర్ 21 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శనమిచ్చారు.దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఆదాయ వివరాలు దర్శనం : 55,680/-. అన్నదానం: 20,245/-ప్రసాదం వలన: 50,300/ - ఇతరటికెట్స్:1,14,495/- మొత్తము. : 2,40,720/- ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ మరియు ధర్మకర్తలమండలి సభ్యులు అయినీడి వెంకట కృష్ణ, రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు గారులు పర్యవేక్షించారు.

# కోడికత్తి శ్రీను కు బెయిల్ కోసం నిరసన



అత్తిలి - జనవరి 21( ప్రభాత వార్త ):అత్తిలి బస్టాండ్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్న కోడి కత్తి శ్రీను గురించి అత్తిలి మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కోడి కత్తి శ్రీనుకు బెయిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తేలి చిట్టిబాబు, ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులు మేడపాటి బాలకృష్ణ, కార్యదర్శి ఉప్పల పందు, జిల్లా అధికార ప్రతినిధి దండపాటి రాజు, జిల్లా కార్యదర్శి కలిగితి దయానందమూర్తి, తెలుగుదేశం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దా సుధాకర్, సీనియర్ నాయకులు కొండే శ్రీను, నేలపాటి జాన్సన్,నారికిమిల్లి వెంకటరాజు, పిట్ట సతీష్, చదలవాడ భూషణం, నీతి పూడి శ్రీను, నీతి పూడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా ముఖ్య కార్యకర్తల సమావేశం



నిడదవోలు జనవరి 21 (ప్రభాతవార్త) : నిడదవోలులో బిజెపి కిసాన్ మోర్చా మండల కార్యవర్గం పట్టణ కార్యవర్గ సభ్యుల సమావేశం స్థానిక విక్టరీ ప్లాజా హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్య కుమార్ మాట్లాడుతూ అన్ని మండలాలలోనూ కిసాన్ మోర్చా కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిక్కి నాగేంద్ర బిజెపి నిడదవోలు అసెంబ్లీ కన్వీనర్ బండి సత్యనారాయణ పట్టణ అధ్యక్షుడు నీలం రామారావు చాగల్లు బిజెపి నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# చెంపలు వాయించుకుని అంగన్వాడీ లు వినూతన నిరసన



భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : జగనన్న నిన్ను గెలిపించి తప్పు చేశామన్నా! మా సమస్యలు పరిష్కరిస్తావు అనుకున్నాము, కానీ మమ్మల్ని రోడ్లు పాలు చేస్తావని అనుకోలేదు అన్నా!అంటూ చెంపల్ని చేతులతో కొట్టుకుంటూ వినుతంగాఅంగన్వాడీ లు నిరసనలు తెలిపారు. భీమవరం ఆదివారం ఉదయం పది గంటలకు అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో 41 రోజు సమ్మె కొనసాగింది.ముందుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలుపుతూ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ పట్టాభి రామయ్య, రాష్ట్ర కౌన్సిలర్ జి వి వి రామంజిరావు, జిల్లా కార్యదర్శిలు సిహెచ్ కుమార్ బాబ్జి, బి ఏసుబాబు,సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలన్, జిల్లా కమిటీ సభ్యులు బి వాసుదేవరావు కొబ్బరి నీళ్లు ఇచ్చి దీక్ష ను విరంప చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాలం మాట్లాడుతూ అంగన్వాడీల చట్టబద్ధమైన సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు, అనిచి వేతలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతూ అంగన్వాడి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. అంగన్వాడీల ఆకలి మరణాలతో ఆటలాడితే ఆ ప్రభుత్వాన్ని దింపే సత్తా అంగన్వాడీలకు ఉందన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల చట్టబద్ధమైన సమస్యలు పరిష్కరించి, సమ్మెను విరవింప చేయాలన్నారు. లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రామలక్ష్మి మాధవి, జీ దమయంతి, మల్లేశ్వరి, సిఐటియు మండల కార్యదర్శి ఇంజెటి శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు సహాయనిధి కూడా సేకరించడం జరిగింది.

# గ్రంధి మళ్ళీ గెలవాలని తిరుమలకు నడిచిన అభిమాని కొమ్ము



భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : గ్రంధి శ్రీనివాస్ మళ్ళీఎమ్మెల్యేగా గెలవాలి .. ఆయనే మా ఎమ్మెల్యే అంటూ అభిమాని ద్వారకా తిరుమల తిరుపతికి మోకాళ్ళపై నడక సాగించాడు. రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రానున్న ఎన్నికల్లో ఆయనే గెలవాలంటూ ద్వారకా తిరుమల తిరుపతి దేవస్థానంలో మోకాళ్ళపై నడిచి తన అభిమానాన్ని చాటుకున్నాడు భీమవరంకు చెందిన అర్చకులు కొమ్ము శ్రీనివాస్. గత ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యేగా శ్రీనివాస్ గెలిచినా తరువాత అభిమాని కొమ్ము తన మొక్కును కూడా తీర్చుకున్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గెలుస్తారని అయన అన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం

అత్తిలి - జనవరి 21( ప్రభాత వార్త ): అత్తిలి హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం , పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండపారాధన , శ్రీరామ పట్టాభిషేకం , హెూమం , పూర్ణాహుతి అనంతరం సభను నిర్వహించారు. సీహెచ్ . వెంకట సదా శివ , వాడపల్లి సూర్య తేజ తదితరులు అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. .బాలురు హనుమాన్ వేషధారణ తో అలరించారు. శ్రీరామ్ నినాదంతో శోభాయాత్ర ను నిర్వహించారు.

# పైడిపర్రు లో జనసేనలోకి చేరిక

అత్తిలి - జనవరి 21( ప్రభాత వార్త ):తణుకు పట్టణం పైడిపర్రు లో కురసాల శ్రీనివాస్ సుబ్రమణ్యం ,వడ్డీ నరసింహమూర్తి, కొర్ల సత్తిపండు ఆధ్వర్యంలో31, 32, 33, 34 వార్డుల నుండి 200 మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరికి తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణం అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్,ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకెట్ కాశి ,పుచ్చల వెంకట బాలాజీ, భవాని కామవరపు రూప పైడిపర్రు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కవరం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని లక్కవరం పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం జంగారెడ్డిగూడెం డీఎస్పీ ఎం.ధనుంజయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. అసాంఘీక కార్యకలాపాల నిరోధానికి, నేరాల అదుపునకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.

# ఏలూరు జిల్లాలో వైసీపీకి ఘన విజయం చేకూర్చాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో ఏలూరు జిల్లాలో వైసీపీ పార్టీయే ఘన విజయం సాధిస్తుందని, ఈ విజయానికి జిల్లాలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలని ఏలూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ కారుమూరి సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఏలూరులో ఆదివారం మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని నివాసం వద్ద ఏలూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ సునీల్‌కుమార్‌కు చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సునీల్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జంగారెడ్డిగూడెంకు చెందిన ఉభయగోదావరి జిల్లా బూత్ కమిటి కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరి, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ, జంగారెడ్డిగూడెం మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), సొసైటీ మాజీ డైరెక్టర్ చిప్పా వెంకన్న తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో సైకో పాలనను అంతమొందించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్రం నుంచి సైకో ముఖ్యమంత్రిని పారద్రోలాలని, సైకో పరిపాలన అంతమొందించి, టీడీపీ -జనసేనను గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవి పొందడానికి అందరూ కృషి చేయాలని పలువురు టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెంలోని పట్టణ టీడీపీ కార్యాలయంలో ఆదివారం చింతలపూడి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్, రాష్ట్ర మమిళా కార్యదర్శి పగడం సౌభాగ్యవతి, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బర రాజ్‌పాల్‌కుమార్; బీసీ నాయకులు కాసాని ప్రసాద్‌లు మాట్లాడారు. జగన్ నాలుగున్నరేళ్ళ పాలనలో ఎస్సీలకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. సబ్ ప్లాన్ నిధ/లు 75 వేల కోట్లు దారి మళ్ళింపు జరిగిందని, 27 సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దయ్యాయని ఆరోపించారు. సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ విజయానికి అందరూ సహకరించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్రంలో రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని చేయడానికి, వైసీపీ ఘన విజయానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు కోరారు. శనివారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులను ఆయన మర్యాదాపర్వకంగా కలిశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విజయరాజు ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైసీపీ నాయకులు బత్తిన చిన్నాను వారి స్వగృహంలో కలిశారు. అనంతరం ఆయన మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పామర్రు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మండవల్లి విజయసారథి (సోంబాబు), జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ, పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు దంపతులను, పీపీఎన్.చంద్రరావు, షేక్ అక్బర్‌లను వారి స్వగృహాల్లో ఆయన స్వయంగా కలిశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, కౌన్సిలర్లు మానవత రమణమూర్తి దతితరులు పాల్గొన్నారు.

# నరసింహస్వామిని దర్శించుకున్న భక్తులు





అత్తిలి - జనవరి21( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలనునుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. జన సేన తణుకు నియోజకవర్గ ఇంచార్జి విడివాడ రామచంద్రరావు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు పూలవర్తి రవీంద్ర ఫణి గోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్,గిరిజ , పూలవర్తి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానం జరిపారు.

# టీడీపీలో చేరిన యువత



అత్తిలి - జనవరి 21( ప్రభాత వార్త ):తణుకు పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో తణుకు పట్టణం నుంచి 70 మంది యువకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సదర్భంగా తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వారికిపార్టీ కండువాకప్పి స్వాగతంపలికారు. రాధాకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి న నాలుగున్నర సంవత్సరాలలో యువత భవిష్యత్తును నాశనం చేశాడని అన్నారు.యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా యువత భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైందని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే యువత భవిష్యత్తు బాగుంటుందని, యువతకు ఉద్యోగాలు వస్తాయని, ఉపాధి కలుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఆశ కలిగి యువత పార్టీలో చేరడం సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్.దొమ్మేటి వెంకట సుధాకర్, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, నియోజవర్గ ప్రచార కార్యదర్శి తాతపూడి మారుతీరావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బట్టవిల్లి నాగరాజు, గుత్తుల రంగారావు, జక్కంసెట్టి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే అధికారం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు ధీమా వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జెట్టి గుర్నాథరావు నాయకత్వంలో జంగారెడ్డిగూడెంలోని ఆయన కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్లతో ర్యాలీగా బయల్దేరి విజయవాడలో పీసీసీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించనున్న వైఎస్.షర్మిలకు ఆహ్వానం పలకడానికి వెళ్ళారు. ఈ ర్యాలీని గుర్నాథరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం మరలా వచ్చిందన్నారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్న సమయంలో ఎలాగ ఉందో అదే విధంగా షర్మిల నాయకురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు కూడా అదే విధంగా ఉందన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని బాగు చేయాలనే కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రావలసి ఉందన్నారు. ఏలూరు జిల్లా నుంచి సుమారు 200లకు పైగా కార్లతో ర్యాలీగా బయల్దేరి, షర్మిలకు స్వాగతం పలుకుతున్నామన్నారు. తొలుత స్థానిక పాత బస్టాండ్‌లోని దివంగత నేతలు ఇందిరాగాంధీ, రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, మద్దాల ప్రసాద్, పైడిముక్కల మురళీకృష్ణ, హీరా హకీమ్, కూనపో రాజారత్నం, నులకాని నాగబాబు, ప్రగళ్ళపాటి కాశీ, వీరవల్లి సోమేశ్వరరావు, ఉక్కుర్తి దుర్గారావు, అట్లూరి రామరాజు, తాడేపల్లి ఉమా తదితరులు పాల్గొన్నారు.

# మరో అయోధ్యలా..మార్టేరు పంచ గ్రామాలు



పెనుమంట్ర, జనవరి-21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు పంచ గ్రామాలు శ్రీరామ నామ జపంతో మరో అయోధ్యలా ఆదివారం మారు మ్రోగాయి. ప్రధాన రహదారులన్నీ శ్రీరామ రథయాత్ర, జండాల కండువాలతో కనువిందు చేసింది. అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆదివారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి యాత్ర ఘనంగా జరిగింది. మేళ తాళాలతో కోలాటంతో గొప్ప బాణసంచా కాల్చుతూ మార్టేరు లో, పెనుగొండ రోడ్డు, కోడేరు రోడ్డు, పాలకొల్లు రోడ్డు, గూడెం రోడ్డు లో పూజలో ఉంచబడిన కండువా మరియు జెండా పట్టుకుని వెయ్యి మంది భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. మార్టేరు ప్రధాన కూడలి లో ఊరేగింపులో భాగంగా శ్రీరాముని అతిపెద్ద కటౌట్ కు ప్రధాన దాత విజయ క్యాటరింగ్ సర్వీస్ అధినేత కర్రి అచ్చుత రామారెడ్డి శ్రీరాముడికి పాలాభిషేకం చేశారు, అనంతరం గుడి దగ్గర డ్రా లో గెలుపొందిన 35 మంది చిన్నారులకు శ్రీరాముని జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇంత ఘనంగా జరపడానికి సహకరించిన కమిటీ కు భక్తులకు దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆలయ ప్రాంగణం నందు విష్ణు సహస్రనామ పారాయణం హనుమాన్ సాలీసా శ్రీరామనామ సంకీర్తనం జరిపారు. అనంతరం సుమారు 1500 మంది భక్తులకు భారి అన్న సమురాధన జరిగింది. సోమవారం సాయంత్రం స్వామివారికి ఉయ్యాల సేవ మరియు దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పెనుమంట్ర, జనవరి-21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు లోని శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983 - 1984 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక వేణుగోపాల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మార్టేరు జంక్షన్ నుంచి పాఠశాల వరకు ఊరేగింపు నిర్వహించారు. నలభై సంవత్సరాల నాటి తమ చిన్ననాటి గత స్మృతులను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ..ఒకరి నొకరు పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సమ్మేళనానికి దేశ, విదేశాల నుండి సైతం పూర్వ విద్యార్థులు హాజరు కావడం విశేషమని కార్య నిర్వాహక కమిటీ సభ్యులు రావుల వెంకటేశ్వరరావు, రొబ్బి భాస్కరరావు, ద్వారంపూడి రమేష్ రెడ్డి, తేతలి వెంకటరెడ్డి, మిత్ర బృందానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# ఈనెల 30 31 తేదీలలో తణుకులో కల్లుగీత
## కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు



నిడదవోలు జనవరి 21 (ప్రభాతవార్త): ఈనెల 30 31 తేదీలలో తణుకులో జరిగే కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు జుత్తిగ నరసింహ మూర్తి విజ్ఞప్తి చేశారు. నిడదవోలు లోని రాష్ట్ర తాటి బెల్లం ఫెడరేషన్ కార్యాలయంలో బొల్లా ముసలయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా కల్లుగీత అధ్యక్షుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా గీత వృత్తిని సర్వనాశనం చేసి ఉన్న ఉపాధిని ఘోరంగా వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు. గీత కార్మికులను కూలీలుగా చేసి బోగస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పార్టీలో కొందరికి పదవులు ఇచ్చి బోగస్ కార్పొరేషన్లలో తాకట్టు పెట్టి కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చుకున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న కల్లు గీత కార్పొరేషన్ ను మూసేసి వృత్తిలో చనిపోయిన వారికి వికలాంగులైన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వకుండా ఆపేశారని ఆయన అన్నారు . ఈ ప్రభుత్వం కల్లు గీత కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కల్లు గీత వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 30 31 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని గీత కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు జువ్వాల రాంబాబు కోమటి శ్రీనివాస్ గుబ్బల నరసింహస్వామి గుబ్బల వీర రాఘవులు మేక సత్యనారాయణ మన్యం గంగరాజు గొల్ల వెంకట్రావు కుక్కల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోడి కత్తి శ్రీనుని తక్షణం విడుదల చేయాలి

## జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి డిమాండ్



మొగల్తూరు జనవరి 21 (ప్రభాతవార్త) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ మైలేజ్ కోసం ఉపయోగించుకున్న కోడి కత్తి శ్రీనుని తక్షణం విడుదల చేయాలని మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం రాయపేటలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 2018 అక్టోబర్ నెలలో వైసిపి అభిమాని, దళితుడు అయిన శ్రీను నీ అప్పటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారని విమర్శించారు. చిన్న కోడి కత్తితో దాడి చేస్తే ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ మీద నమ్మకం లేదని, హైదరాబాద్ సిటీ న్యూరో ఆస్పత్రిలో జగన్మోహన్ రెడ్డి చేరారని ఆమె గుర్తు చేశారు. ఈ దాడి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేయించారని జగన్మోహన్ రెడ్డి నానా యాగీ చేశారని ఆమె విమర్శించారు. అధికారం కోసం కోడికత్తి దాడిని వాడుకుని అధికారంలోకి వచ్చాక దళితుడైన శ్రీనుని పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అంతేగాక శ్రీనుకు కనీసం బెయిల్ కూడా రాకుండా కుట్రలు చేస్తున్నారని రాజ్యలక్ష్మి దుయ్యబట్టారు. తన రాజకీయ స్వలాభం కోసం తల్లిని, చెల్లిని వాడుకుని వదిలేసిన జగన్మోహన్ రెడ్డి నేడు కోడి కత్తి శ్రీనుని కూడా వాడుకుని వదిలేయడంలో సిద్ధహస్తుడని నిరూపించుకున్నారని డా. రాజ్యలక్ష్మి ఎద్దేవా చేశారు. సుమారుగా 5 సంవత్సరాలుగా జైల్లో మగ్గుతున్న దళిత శ్రీనుని తక్షణమే విడుదల చేయాలని డాక్టర్ రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి అలవల తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వల్లూరి మాధురి, చల్లా మల్లాపతి, తోట అరుణ, తోట నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి వ్యక్తికి మూడు లక్షల లబ్ధి



నిడదవోలు డిసెంబర్ 20 (ప్రభాతవార్త) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను నిడదవోలు మండలం కోరుపల్లి గ్రామం లో నిర్వహించిన వికసిత్ భారత్ రథం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వివరించిన బిజెపి నేతలు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రకటించిన వాటి ద్వారా ప్రతి వ్యక్తికి మూడు లక్షల రూపాయల లబ్ధి చేకూరుతుందని ఈ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు అసెంబ్లీ కన్వీనర్ జంది సత్యనారాయణ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్య కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి నాగేంద్ర మండల అధ్యక్షులు మాట్ల వెంకట దుర్గారావు కార్యదర్శి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్



చాట్రాయి, జనవరి 21, (ప్రభాతవార్త): హత్య కేసులో నిందితుడును నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ సమక్షంలో ఆదివారం అరెస్ట్ చేసి తిరువూరు కోర్టుకు పంపారు. వివరాల ప్రకారం బూరుగుగూడెం గ్రామానికి చెందిన గద్దల ఆరోగ్యం అక్రమ సంబంధం పెట్టుకోగా ఇటీవల అక్రమ సంబంధం పెట్టుకున్న మల్లెల గ్రామానికి చెందిన పత్తిపాటి నాగరాజు చీపురుగూడెం గ్రామానికి చెందిన అబ్బ దాసరి కృష్ణ ల మధ్య ఘర్షణ జరగా పత్తిపాటి నాగరాజు కృష్ణను కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యశాల పొందుతూ మృతి చెందగా నాగరాజును చనుబండ సమీపంలో నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ సర్కిల్ సెక్టర్ బాల సురేష్ మరియు చాట్రాయి ఎస్సై స్వామి సిబ్బందితో కోర్టుమండ రోడ్డులో పట్టుకుని అరెస్టు చేశారు. అబ్బ దాసరి కృష్ణను పత్తిపాటి నాగరాజు ఉద్దేశపూర్వకంగానే చంపేందుకు ప్రణాళిక చేసుకున్నాడని అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని నెపంతోనే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని డీఎస్పీ తెలియజేశారు.

# వైసీపీని గద్దె దింపితేనే రాష్ట్ర అభివృద్ధి

## - తోట సీతారామలక్ష్మి



భీమవరం జనవరి 21 (ప్రభాతవార్త): నేను ఉన్నాను నేను విన్నాను ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ జగన్ ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలను వాగ్దానాలను మరిచి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఆరోపించారు. భీమవరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ పాలనలో ఆదాయం పెరగలేదని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ లేకుండా ఉద్యోగాలు ఇవ్వలేదని నిత్యావసర సరుకులు గ్యాస్ పెట్రోల్ పై అధిక ధరలతో బాదుడే బాదుతున్నారని తన సొంత దుకాణాలను సొంత బ్రాండ్ నాసిరకం మద్యంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ ట్రూఅప్ ఛార్జీలు విద్యుత్ ఛార్జీలను పలుమార్లు పెంచి సామాన్యులపై భారం మోపారని విమర్శించారు. జగన్ ప్రవేశపెట్టిన భూరక్షణ చట్టం మన భూములను భూభక్షణగా మారుతాయని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోకి రాగానే భూరక్షణ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సామాజిక న్యాయం అంటూ విజయమ్మకు షర్మిలకు అన్యాయం చేశారని చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 75% నిర్మాణ పనులు జరిగిన పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదిక చర్య మీద వేగంగా నిర్మిస్తామని చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను రానున్న ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే అమలు చేస్తామని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీని గద్దె దింపాలని రానున్నది తెలుగుదేశం జనసేన పార్టీల ప్రభుత్వమని తెలిపారు

## అయోధ్యకు మద్దతుగా కోటలో ర్యాలీ



కామవరపు కోట, జనవరి 21, ప్రభాతవార్త : అయోధ్యలో సోమవారం జరగబోయే శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టకు మద్దతుగా ఆదివారం కామవరపు కోట ఆర్యవైశ్య సంఘం, వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనం మురళి, సంఘ పెద్దలు జండా ఊపి ప్రారంభించారు. చౌతన సెంటర్ వద్ద గల సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద నుండి కొత్తూరు చెక్ పోస్ట్ మీదుగా బస్ స్టాండ్ వరకు శ్రీరామ నామ కీర్తనలు, జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, వనితా క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 21 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక

## - కోపల్లె విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం



కాళ్ల జనవరి 20, (ప్రభాతవార్త) :21 సంవత్సరాల తరువాత అందరూ కలసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.. ఆనాడు చూసిన నువ్వేనా ఇలా మారిపోయావు.. అప్పటికి ఇప్పటికీ ఎంత తేడా.. అప్పుడు ఎలా ఉన్నావ్ ఇప్పుడు ఎలా ఉన్నావు ఎంత మార్పు ..ఎంత మార్పు ..ఎంత మార్పు.. అందరినోటా ఇదే మాట అందరి మాట ఇదే మాట..అది కోపల్లె దుర్గరాజు రాజయ్యమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులంతా కలసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను సత్కరించుకున్నారు. విద్యార్థులందరిమాట ఒకే మాట చదువు చెప్పిన గురువులకు వందనం... మీ దయవల్ల మేమందరం ఉన్నతులుగా ఎదిగాము.. సంక్రాంతి పండుగకు చిన్నప్పుడు కలిసిమెలిసి చదువుకున్నస్నేహితులు అంతా ఒకే చోట కలుసుకోవడంఎంతో ఆనందంగా ఉంది... సుమారు 180 మంది విద్యార్థినీ విద్యార్థులు 2002 -2003 బ్యాచ్లో ఉండగా ఆత్మీయత కార్యక్రమానికి సుమారు 120 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఆనాడు చాలీచాలని ప్యాంట్లు, కొత్తగా సెల్ ఫోన్లు వచ్చిన కాలం, ల్యాండ్ ఫోన్ ఉంటే గొప్ప, సెల్ ఫోన్ ఉంటే ఇంకా చెప్పనవసరమే లేదు. ఒకసారి నీ దగ్గర ఉన్న సెల్ ఫోన్ చూపించరా అని వారి చుట్టూ తిరిగే రోజులవి. ఒరేయ్ సుబ్బు నువ్వు సుబ్బారావు కదూ అసలు ఆనమాలు దొరకటం లేదు రా.. ఒరేయ్ మురళి ఎలా ఉన్నావ్.. హాయ్ రాజు బాగున్నావా.. ఏరా రమేష్ ఏం చేస్తున్నావ్, ఒరేయ్ సురేష్ బాగున్నావా. అని ఒకరినొకరు పలకరించుకున్నారు. ఏరా తాడోడ, ఏరా బట్టబుర్రోడా, పొట్టి నాయాల, ఏరా సుబ్బిగా అని అనుకునేవాళ్లం గుర్తుందా.. అని ఒకరి నోకరు అనురాగంతో పలకరించుకుంటూ ఆనందోత్సాహాలు వెల్లబుచ్చుకున్నారు. ఆనందగా 2002-2003 సంవత్సరం కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులంతా పులకించిపోయారు. మండలంలోని కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. విద్యార్థులంతా కలిసి ఆనాడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులందరిని పేరుపేరునా సత్కరించి ఆనాడు వారు ఏ విధంగా బోధించేవారు పాఠశాలలో ఎలా ఉండేవారు అనే విషయాన్ని ముచ్చటించుకుని ఆనందం వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలలో ఏవిధంగా ఉండేవారో చర్చించుకుని ఆనందించారు. చిన్ననాటి తీపి గుర్తులు ఎన్నటికీ మరచిపోమని ఎవరు ఎక్కడ ఉన్నా ఎంత ఎత్తు ఎదిగిన ప్రతి సంవత్సరం ఏదో ఒక రోజు అందరూ ఒకసారి కలుసుకోవాలని తీర్మానించుకున్నారు. ఒకరికొకరు చిన్ననాటి తీపి గుర్తులు స్మృతి పదం లోకితెచ్చుకున్నారు. ఆట పాటలు, విందు వినోదాలతో కుటుంబాల సమేతంగా ఆత్మీయసమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ విధంగా అందరూ ఒక చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. తమతో చదివి స్వర్గస్థులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను స్మరించుకుని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పితాని ఎన్నికల ప్రచారం ప్రారంభం





పెనుమంట్ర, జనవరి-21, ప్రభాతవార్త: మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల శంఖారావానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పెనుగొండ మండలం దొంగ రావి పాలెం శ్రీ నాగదేవత, కొండాలమ్మ, కనక దుర్గమ్మ అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టారు. ప్రజల వద్దకు పితాని పేరుతో నేటి నుండి గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం విజయ దుందుబి మోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దమన్సుతో... మానవతకు తోడు..




భీమవరం జనవరి 21 ప్రభాతవార్త :భీమవరం మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు రిటైర్డ్ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ భూపతి రాజు సత్యనారాయణ రాజు కుటుంబ సభ్యుల సహకారంతో అంబులెన్స్ వాహనాన్ని చిన అమిరం లోని విశ్వశాంతి వృద్ధాశ్రమ ఆవరణలో ఆదివారం సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆనంద ఫౌండేషన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు, మానవతా రాష్ట్ర విస్తరణ కమిటీ కన్వీనర్ సాగిరాజు జానకిరామరాజు, భీమవరం మానవతా సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు వెంకటపతి రాజు, కార్యదర్శి కార్మూరి నరసింహమూర్తి(బాబు), చేకూరి ఝాన్సీలు భూపతి రాజు సత్యనారాయణ రాజు ను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల్లో భాగంగా, పేద రోగుల అత్యవసర వైద్య సేవల అవసరార్థం వారికి అందుబాటులో ఉండేందుకు ఈ అంబులెన్స్ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దాత భూపతి రాజు సత్యనారాయణ రాజు వారి కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని చాటుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కంతేటి వెంకట్ రాజు, వంకాయల రామారావు, కాకర్ల వినాయక్ ,చెరుకువాడ రంగసాయి సన్నిధి నాగభూషణం ,దాయన చంద్ర జి, అల్లు శ్రీనివాస్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## 23 న ఎబియస్ వికె లో బాలలకు ఉచిత గుండె వైద్య శిబిరం

భీమవరం జనవరి 21 ప్రభాతవార్త బాలలకు సంబంధించిన గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ను మంగళవారం ఉదయం మేంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో నిర్వహించనున్నారు . వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ కు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ (ఇంటర్ నెషనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్) 15 సంవత్సరం లోపు వయసు ఉన్న పిల్లలను పరిశీలించి,2డి ఎకో పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య చికిత్సలు అందిస్తారు.. ఈ వైద్యశిబిరం ను భీమవరం పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు కోరారు..


# మానవ సేవే మాధవ సేవ - బొప్పన రాధమ్మ.....



చింతలపూడి ప్రభాతవార్త జనవరి 21.... చింతలపూడి లోని నాగిరెడ్డిగూడెంలో వికలాంగుడైన భూక్యా బాలు కి బొప్పన రాదమ్మ ఆర్థిక సహాయంతో లితెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోలి 3 చక్రాల ట్రై సైకిల్ అందించటం జరిగిందని లిఐటీడిపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ తెలియజేశారు. ఏపీలో వికలాంగులను జగన్ రెడ్డి ప్రభుత్వం అసలు పట్టించుకోవట్లేదని, లిటీడిపి ప్రభుత్వ హయాంలో వికలాంగులకు మోటార్ సైకిళ్లు కూడా అందించే వారమని,లి ప్రస్తుత వైసిపి ప్రభుత్వం వికలాంగుల సమస్యలను గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. బిలిఎస్సీ సెల్ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను మాట్లాడుతూలి %చీ=% ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న నారా లోకేష్ గారిని,భువనేశ్వరి గారిని ఆదర్శంగా తీసుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు చేస్తున్నామని,వికలాంగులకు సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని పల్లి శ్రీను అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ మహిళా నాయకురాలు యాళ్ల లీలా ప్రశాంతి,జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి పిల్లల శ్రీనివాస్ యాదవ్, ఎన్ ఎల్ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి , లింగపాలెం మండల మహిళా కార్యదర్శి మాకే సంగీత, ఎన్ ఎల్ వై ఎఫ్ అధ్యక్షులు కొమ్ము తిరుపతిరావు, బీసీ నాయకులు చక్రారపు మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# భీమవరంలో ఘనంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేకం..

## స్వామి,అమ్మవార్లకుపట్టు వస్త్రాలు సమర్పించిన విప్,గ్రంధి శ్రీనివాస్



భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : అయోధ్యలో సోమవారం రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి పట్టణంలోని త్యాగరాజ భవనంలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సామ్రాజ్య పట్టాభి షేక మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ భక్తులు శ్రీరామ జపాన్ని స్మరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి పుణ్య కార్యక్రమంలో తనని కూడా భాగస్వామిని చేసినందుకు ఆర్యవైశ్యులందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. నేడు భారతదేశమంతటా జైశ్రీరామ్ నామం మారు మ్రోగుతుందని, ప్రతి ఒక్కరి మనసులో కూడా అయోధ్య రాముడి ఆరాధన నెలకొందని అన్నారు. అన్ని యుగాలలో కూడా రాముడు ఆదర్శంగా నిలిచారని, ఏకపత్నీవృతుడిగా, భార్యను ఏ విధంగా గౌరవించాలి అనే ధర్మాన్ని తెలిపిన దేవుడిగా, సమాజంలో సనాతన ధర్మాన్ని కాపాడాలని అనేక కష్టాలను భరించి రామరాజ్య పాలనను చేసిన శ్రీరాముడి చరిత్రను ప్రతి భక్తుడు కూడా తమ మనసులోనే పదిల పరుచుకున్నారని అన్నారు. శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ఈ మంత్రాన్ని ఒకసారి జపిస్తే 1000 సార్లు మహావిష్ణువును జపించినట్లుగా పురాతన ధర్మ శాస్త్రం తెలియజేస్తుందని అన్నారు. ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వామివారి పట్టాభిషేక మహోత్సవం ఎంతో ఘనంగా జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మావుళ్ళమ్మ కమిటీ ఆలయ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, సభాపతి, బొండా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లాకు ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటు అయింది. జిల్లా మహాసభలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వి ఎస్ సాయి బాబా( సాక్షి, భీమవరం) ప్రధాన కార్యదర్శిగా గజపతి వరప్రసాద్ (వార్త, తాడేపల్లిగూడెం) కోశాధికారిగా ముత్యాల శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి, పాలకొల్లు) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తులాభాస్కర్ (తాడేపల్లిగూడెం), ఉపాధ్యక్షులుగా కేవస్ గోపాలకృష్ణ ( వీరవాసరం), డి కృష్ణమోహన్ (ఉండి ) జి శ్రీను బాబు, ఎస్. లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులుగా కే .గోపాలరావు, కే సుభాజీ, కే. పాండురంగారావు,టీ.తమ్మి రెడ్డి, జి ఆనందరావు ఎన్నికయ్యారు. యు .ప్రసాద్ బాబు, జే. ఉదయ్ శంకర్, బి. బాల బాలాజీ, కే. మోజెస్ బాబు, వి ఎన్ లింగమూర్తి , ఎన్ సత్యనారాయణ, జి సత్యనారాయణ (గోపి), మానాపురం సత్యనారాయణ, జి ఎస్ ఎస్ వి సూర్యనారాయణ రావు, జిఎం రాంబాబు, ఎన్ సంతోష్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక అయ్యారు.

## సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధం



భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని, వ్యాపారస్తులందరూ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని గ్రంధి వెంకటేశ్వరరావు మార్కెట్ నాయకులు రామాయణం సత్యనారాయణ, రామాయణం చిన్నారి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు అవగాహనా - ఓటు విలువ - ఓటు అవశ్యకతపై అవగాహనా సదస్సు ప్రతిజ్ఞ నిర్వహించారు. వారు మాట్లాడుతూ సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి ఓటర్ గా నీ కర్తవ్యం విస్మరించరాదని, ఓటు కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వేయడానికి వేయించడానికి కృషి చేయాలని అన్నారు. రైతు సోదరులు సంపూడి బుజ్జి, బొల్లం ప్రసాద్, బాదం సత్యనారయణ, కొల్లి రాములు, వినియోగదారులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు కళారూపాలు దోహదపడతాయి - ఎమ్మెల్యే నిమ్మల



ప్రభాతవార్త పాలకొల్లు : సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది ప్రశాంతతో సంతోషంగా, ఆనందంగా మెలిగేందుకు చిత్రకారులు గీసే ఎన్నో కళారూపాలు దోహదపడతాయని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం వపా బాపు ఆర్ట్స్ అకాడమీ, లైన్స్ కమ్యూనిటీ హాల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన చిత్రకళా ప్రదర్శన, స్పాట్ పెయింటింగ్ ప్రభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ చిత్ర కళాకారులు ఎంతో శ్రమతో కష్టంతో గీసే ఎన్నో చిత్రాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సానుకూల ఆలోచనలకు అద్దం పడుతుంటాయన్నారు. తనకు చిత్ర కళాకారులు అంటే ఎంతో అభిమానం అని, తాను ఏ కార్యక్రమం తలపెట్టిన భాగస్వాములు అవుతుంటారని కొనియాడారు. ప్రతి ఏటా వ్యయ ప్రయాసలతో వపా బాపు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిత్రకళా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయం అంటూ నిర్వాహకులను కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే రామానాయుడు సత్కరించి జ్ఞాపిక అందజేశారు.



# కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవికి అయోధ్య అక్షింతలు అందజేత



భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, 500 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో నేడు సిద్ధించుకోగలిగి బలరాముని విగ్రహ ప్రతిష్టతో జాతీయ సమైఖ్య భావాలతో ఆ బాల గోపాలం ఆనందంతో పండుగ జరుపుకుంటున్నామని మాజీమంత్రి, మాజీ ఎంపి స్వర్గీయ ఉప్పలపాటి కృష్ణంరాజు సతీమణి శ్యామల దేవి అన్నారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, బి సత్యనారయణలు మొగల్తూరు లోని కృష్ణంరాజు స్వగృహంలో కలిసి అయోధ్య శ్రీరాముని అక్షింతలు చిత్రపటాన్ని అందించి సత్కరించారు. కృష్ణంరాజు ఎంపిగా ఉండగా ఈ రామమందిరం విషయంపై మద్దతుతో ఉండేవారని ఆమె అన్నారు. రంగసాయి మాట్లాడుతూ ఈనెల 22న మధ్యాహ్నం 12.20 నిమిషాలకు ఈ అక్షింతలు వేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటా ఈ అక్షింతలు అందిస్తున్నామని అన్నారు.

# పుస్తకాలని ఇలా సర్దేయండి !




మనసుకు నచ్చిన పుస్తకాలు కొంటాం. స్నేహితుల నుంచి కానుకగానూ అందుకుంటాం. ఇంట్లో శ్రీహరిలో, పిల్లలకో ఆ అభిరుచి ఉంటే ఇక చెప్పేదేముంది? ఇంటి నిండా అవే. చిక్కంతా ఎక్కడంటే.. ఒక్కసారి అలమరలో సర్దితే ఏళ్లపాటు వాటిని బయటకు తీయం. దీనికన్నా గృహాలంకరణ వస్తువులతో కలిపి సర్దితే.. నిత్యం కంటికి కనిపిస్తూ, సమయం దొరికినప్పుడల్లా చదువుతాం. పద్ధతిగా సర్దితే పుస్తకాలూ ఇంటి అందాన్ని పెంచేస్తాయి అంటున్నారు ఇంటీరియల్ డిజైన్లు. ముందుగదిలో సెరామిక్ డెకటేటివ్ వస్తువులు, పలురకాల అలంకరణ వస్తువుల మధ్య నాలుగైదు పుస్తకాలను సైజుల వారీగా సర్దాలి. రచయితపేరు కనపడేలా పెడితే మరీ మంచిది. చేతికందేట్లుగా ఉంచితే చదవాలనిపించినప్పుడు తేలికగా తీసుకోవచ్చు. మొక్కలు, పుస్తకాలు జత చేసి సర్దితే కొత్త లుక్ వస్తుంది. ఇందుకోసం మనీప్లాంట్ వంటి తీగజాతి ఇండోర్ ప్లాంట్స్‌తోపాటు స్నేక్‌ప్లాంట్స్‌నూ ఎంచుకోవచ్చు. అలమరాల్లో ఒక కుండీ.. ఆపక్కనే ఆరేడు పుస్తకాలుంటే చూడ్డానికి బాగుంటుంది.

**కళాకృతులతో..** ఇంట్లో గోడలకి లేతరంగులున్నాయా? అయితే షెల్ఫ్‌కి ముదురు రంగు వేయండి. ఇందులో ప్రతి అలమరలో రెండు నుంచి నాలుగు పుస్తకాలను మాత్రమే సర్దుతూ.. వాటికి పక్కగా ఏదైనా కళాకృతులను ఉంచాలి. ఫొటోఫ్రేంలుంచినా అందమే. ❑

# ఈ గిరి పుత్రికలు ప్రత్యేక నైపుణ్యాలతో ..

గిరిజనులంటే సమాజంలో ఒక రకమైన చిన్న చూపు ఉంటుంది. చదువురాదు, లోక జ్ఞానం తెలియదన్న అపవాదూ వారిపై ఉంది. కానీ రోజులు మారుతున్నాయ్. గిరిజన ప్రాంతాల్లో పుట్టిన కొందరు మహిళలూ పై చదువులు చదువుకొని ఉన్నత స్థానాల్ని అధిరోహిస్తున్నారు. తమలో ఉన్న ప్రత్యేక నైపుణ్యాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. వైకల్యాన్ని జయించి దేశానికి పేరు తెచ్చిన వారి కొందరు. మరి, ఈ ఏడాది తమ శక్తి యుక్తులతో మేటిగా నిలిచిన కొందరు గిరి పుత్రికల స్ఫూర్తి ప్రయాణం మీకోసం.

**గాజు తెరను బద్దలుకొట్టి !** చదువుతోనే జీవితంలో



గోల్మెయ్

ఉన్న స్థానాల్ని అధిరోహించ్చు. మణిపూర్‌కు చెందిన గోల్మెయ్ కాబుయ్ కూడా ఇదే సిద్ధాంతాన్ని నమ్మింది. అక్కడి నాగా గిరిజన తెగలో పుట్టినా చదువుతోనే తన జీవితానికి పూల బాట వేసుకోవాలని నిర్ణయించుకుందామె. లాయర్ కావాలన్న ఆశయాన్ని పెట్టుకున్న ఆమె. ఇంఫాల్‌లోనే ఎల్ఎల్‌బి పూర్తి చేసింది. ఆపై 1995లో మణిపూర్ జ్యూడీషియల్ సర్వీస్‌లో గ్రేడ్-3 ఆఫీసర్‌గా చేరిన కాబుయ్. ఈ ఏడాది మార్చిలో మణిపూర్ హైకోర్టులో రిజిస్ట్రార్ జనరల్‌గా పదవీ విరమణ పొందారు. ఇలా మణిపూర్ హైకోర్టులో రిజిస్ట్రార్‌గా, రిజిస్ట్రార్ జనరల్‌గా పనిచేసిన తొలి మహిళగా గుర్తింపు పొందారు కాబుయ్. ఇక ఈ ఏడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం ఆమెను మణిపూర్ హైకోర్టు జడ్జిగా నియమించింది. తద్వారా ఆ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి జడ్జిగా బాధ్యతలందుకున్న తొలి మహిళగా, తొలి గిరిజన మహిళగా కీర్తి గడించారామె. ఇలా గిరిజన మహిళే అయినా గాజు తెరల్ని బద్దలుకొట్టి తన కమ్యూనిటీలో ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు కాబుయ్.

**చూపు లేకపోయినా సాధించింది....** శారీరక, మానసిక వైకల్యాలుంటే జీవితంలో ఏదీ సాధించలేమనుకుంటాం. కానీ ఇలాంటి వైకల్యాల్ని జయిస్తూ సరికొత్త చరిత్ర లిఖిస్తున్నారు కొందరమ్మాయిలు. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామ రాజు జిల్లాకు చెందిన వలసనైన రవని ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. పేద కుటుంబంలో పుట్టినా, పుట్టకతోనే చూపు లేకపోయినా.. క్రికెట్‌లో రాణించాలని లక్ష్యంగా పెట్టుకుందామె.

రంగసింగపాడుకు చెందిన గిరిజన బాలిక అయిన రవని. విశాఖలోని భీమిలికి దగ్గర్లోని నేత్ర విద్యాలయంలో చదువుకుంటూ క్రికెట్ కోచింగ్ తీసుకుంది. కుటుంబ పరిస్థితుల్ని, తనకు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఒక్కో మెట్టూ ఎక్కుతూ ముందుకు సాగిన ఆమె. ఈ ఏడాది బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ప్రపంచ పోటీల్లో భారత క్రికెట్ జట్టు తరపున ఆడింది. ఈ సారే క్రీడల్లో క్రికెట్‌ను తొలిసారి ప్రవేశపెట్టారు. అయితే ఈ పోటీల్లో ఫైనల్ చేరిన మన అమ్మాయిలు.. ఆస్ట్రేలియాను చిత్తు చేసి బంగారు పతకంతో తిరిగొచ్చారు. ఇలా ఈ టోర్నీలో భారత విజయంలో కీలకపాత్ర పోషించింది రవని. మేం ఐదుగురం సంతానం. అందులో ముగ్గురం అంధులమే మా తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబంమాది. ఇలాంటి పరిస్థితుల్లోనూ అమ్మానాన్నలు నా ఇష్టాయిష్టాలకే ప్రాధాన్యమిచ్చి క్రికెట్‌లో నన్ను ప్రోత్సహించారు. అందుకు వారికి రుణపడి ఉంటా. భవిష్యత్తులో మరింతగా రాణించి దేశానికి పేరు తీసుకురావడమే నా



రవని

లక్ష్యం. అంటోన్న ఈ గిరిజన కెరటం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది.

**రాయమతి..మిల్లెట్ క్వీన్ ...** ఈ ఏడాదిని మిల్లెట్ సంవత్సరంగా గుర్తించి.. చిరుధాన్యాల గొప్పదనాన్ని ప్రపంచవ్యాప్తం చేస్తోంది భారత ప్రభుత్వం. ఇలాంటి చిరుధాన్యాల్ని సాగు చేస్తూ మిల్లెట్ క్వీన్ ఆఫ్ ఇండియాగా పేరు సంపాదించుకుంది రాయమతి గివురియా. ఒడిశాలోని కుందురా అనే గ్రామానికి చెందిన గిరిజన మహిళ ఆమె. చిధాన్యాల్ని సాగు చేయడమే కాదు.. వాటిలోని పోషకాల గురించీ అందరికీ వివరిస్తోంది. రోజంతా పొలంలో కష్టపడ్డా. నీరసం ఉండదు. జబ్బుల బారినా పడను. చిన్నప్పుడు నాన్న, నానమ్మ చిరుధాన్యాలను పండిస్తుంటే వెంట వెళ్లేదాన్ని. వాటి పేర్లు తెలుసుకునేదాన్ని. ఇంత ఆరోగ్యంగా ఉన్నామంటే వాటి పుణమే అన్న నాన్నమ్మ మాటనాకింకా గుర్తే! అవి కనుమరుగవడం నా మనసును కలచివేసింది. అలా వదిలేస్తే.. రేపటి తరాల పరిస్థితేంటి అనిపించింది. అందుకే సేకరించడం మొదలు పెట్టానంటోన్న 36 ఏళ్ల రాయమతి వద్ద అంతరించిపోతున్న 72 రకాల వరివంగడాలు, 30 రకాల సిరిధాన్యాలు ఉన్నాయి. వాటిని ఇతరులకూ పంచుతూ వాటి ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు తోటిరైతులకు శిక్షణ కూడా ఇస్తోంది. ఇప్పటివరకూ 2500 మందికి చిరుధాన్యాలసాగు, సేంద్రియ వ్యవసాయంలో శిక్షణ ఇచ్చిన రాయమతిని ఒడిశా ప్రభుత్వం రిసోర్స్ పర్సన్‌గానూ నియమించింది. ఇక ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన జి20 సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం అందుకొని వార్తల్లోకెక్కింది గిరిజన మహిళా రైతు. జీనోమ్ సేవియర్, ఉత్తమ రైతు వంటి ఎన్నో పురస్కారాలనూ అందుకుందామె.



రాయమతి

**రాత మార్చిన రాగి ....** రోజంతా పొలంలో కూలీనాలీ చేసినా, నిర్మాణాలు జరిగే చోట రాళ్లెత్తినా పిల్లలకు కడుపు నిండా తిండి పెట్టలేని పరిస్థితి ఆమెది. ఆకలిని ఆపడానికి ఉన్న మార్గాలేంటా అని వెతుకుతోన్న తరుణంలోనే రాగి కనిపించింది. సుబాస మొహంతాకు, ఇక అప్పటి నుంచి వాళ్ల కుటుంబం ఆకలితో పడుకోలేదు. సుబాసది ఒడిశాలోని సింగార్‌పూర్ అనే పల్లె. అక్కడి గిరిజన మహిళ అయిన ఆమె.. అప్పటివరకూ వరి సాగుతో నష్టాలే చవిచూసింది. ఆపై రసాయనాలను పక్కన పెట్టి సేంద్రియ సాగువైపు దృష్టి మళ్లించింది. ఉన్న ఎకరం పొలంలో అప్పు చేసి రాగి సాగు మొదలు పెట్టింది. తొలి తిగుబడిలో కొంత ఇంటికీ, విత్తనాలకీ ఉంచి, మిగతాది స్నేహితులకు పంచింది. తమతోపాటు కొందరికైనా ఆకలి బాధ తప్పించాలన్న తాపత్రయం ఆమెది. నెమ్మదిగా ఇంటి ఆర్థిక పరిస్థితి మారడం చూసి.. చాలా మంది ఆమెను అనుసరించారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల మహిళా రైతులకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించింది. కొంత పొలాన్ని కౌలుకి తీసుకొని ఇతర



సుబాస

చిరుధాన్యాలపై దృష్టిపెట్టింది. ఇలా మిల్లెట్స్‌ను సాగుచేస్తూ, వీటి ప్రాముఖ్యతను అందరికీ తెలియజేస్తూ తనదైన రీతిలో వీటిపై అవగాహన కల్పిస్తోన్న సుబాస కూడా ఈ ఏడాది జీ 20 సదస్సులో పాల్గొనే అరుదైన అవకాశం అందుకొని వార్తల్లో నిలిచింది. చిరుధాన్యాల సాగుకు ఎక్కువ నీరు అవసరం లేదు. పైగా తక్కువ వ్యవధిలో దిగుబడి చేతికొస్తుంది. వీటిపై దృష్టిపెడితే పస్తులతో పడుకొనే వారుండరు అని ఈమె ప్రస్తుతం ఒడిశా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోంది. చిరుధాన్యాలను ఇతర రాష్ట్రాలకూ పంపిణీ చేసి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తోంది. గ్రామంలోని వారంతా 45ఏళ్ల సుబాసను మండియా మా అంటే రాగిమాత అని పిలుచుకుంటారు. ఈ ఏడాది గ్లోబల్ మిల్లెట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొని ప్రధాని మోదీ చేతా ప్రశంసలందుకుంది మహిళా రైతు. ఉత్తమ రైతుగా రాష్ట్ర జాతీయ పురస్కారాలనూ అందుకుందీమె. ❑

# టొమాటో నిగారింపు



**వంటకాలకు అదనపు రుచిని అందించే టొమాటో ఆరోగ్యానికే కాదు, చర్మ సంరక్షణకూ ఉపయోగపడుతుంది. అదెలాగంటారా?**

- దుమ్ముధూళీ చేరితే చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. దీంతో మృతకణాలు మొదలై మోము నిర్జీవంగా మారుతుంది. ఇలాంటప్పుడు టొమాటో రసంలో కాస్త కలబంద గుజ్జుని కలిపి రాసి ఆరాక చల్లటి నీటితో కడిగేస్తే సరి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లూ, సహజ యాంటీ టానింగ్ లక్షణాలూ. చర్మ లోతుల వరకూ శుభ్రం చేస్తాయి. ఫలితంగా ముఖం కాంతిమంతంగా మెరిసిపోతుంది.
- కాలం ఏదైనా కొందరి చర్మం జిడ్డుగా ఉంటుంది. ఇలాంటప్పుడు అదనపు నూనెల్ని తొలగించి మెరిసిపోయేలా చేయాలంటే. టొమాటో రసంలో కాస్త తేనె కలిపి రాయండి. పావుగంటయ్యాక గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకుంటేసరి. ఇందులోని పోషకాలు అదనంగా ఉత్పత్తి అయ్యే నూనెల్ని అడ్డుకోవడమే కాదు.. ముఖాన్నీ మెరిపిస్తాయి.
- వీటిలో ఉండే విటమిన్ ఎ,సి,కెలు సహజ కెన్సర్లుగా పని చేస్తాయి. పిహెచ్ స్థాయుల్ని కాపాడతాయి. రెండు చెంచాల టొమాటో గుజ్జులో నాలుగైదు చుక్కల టీ ట్రీ ఆయిల్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి ఆరాక శుభ్రం చేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తుఉంటే క్రమంగా చర్మంపై ఏర్పడే పగుళ్లు, ముక్నే తుగ్గముఖం పడతాయి. తేమగానూ ఉంటుంది. ❑

# ఉంగరం బ్రేస్‌లెట్ జోడీ..







ఎన్ని నగలున్నా 'కొత్తగా ఏమున్నాయి' అని ఆలోచించే యువతరం.. ఇప్పుడు ఈ బ్రేస్‌లెట్ ఉంగరాల జోడీపై మనసు పడుతోంది. ఫ్యాన్సీవైనా, బంగారం వంటి విలువైన లోహమైనా సరే.. రెండూ ఒకేలా ఉండాలని కోరుకుంఓంది. వారిని మెప్పించేందుకు పచ్చలూ, కెంపుల, వజ్రాలను పోలి ఉండే విలువైన రాళ్లతో చేసిన ఈ ఫ్యాన్సీ నగల డిజైన్లు కూడా అలాంటివే వీటిని చూస్తే మీరూ మనసు పారేసుకుంటారు. ఓ లుక్కేయండి.









# శబ్ద తీవ్రత సమస్యకు..

ఉదయాన్నే నిద్ర లేపే అలారం దగ్గర నుంచి.. పడుకునే ముందు చూసే టివి వరకు రోజూ రకరకాల తీవ్రతలు గల శబ్దాలు వింటుంటాం. అయితే మన చెవిలో చాలా సున్నితమైన కణాలుటాయి. ఇవి శబ్ద తీవ్రతను కొంతవరకు మాత్రమే తట్టుకోగలవు. కానీ.. మనం వినే మితిమీరిన శబ్దాలు ఈ కణాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంటాయి. ఈ క్రమంలో మనం పూర్తిగా వినికిడి శక్తిని కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. పైగా ఇలా కోల్పోయిన వినికిడి శక్తిని తిరిగి మనం పొందగలిగే అవకాశాలు చాలా తక్కువని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అధిక బరువు సమస్యను వ్యాయామాలు డైటింగ్‌లతో ఎలాగైతే పరిష్కరిస్తామో.. శబ్ద తీవ్రత సమస్య ను కూడా 'నాయిస్ డైటింగ్'తో నియంత్రించవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం..

మనం సాధ్యమైనంత వరకు చెవులకు ప్రమాదం కలిగించే శబ్దాల నుంచి దూరంగా ఉండడం మంచిది. శబ్ద తీవ్రత ఎంత ఎక్కువగా ఉంటే మన చెవులకు అవి అంత ప్రమాద మని గుర్తుపెట్టుకోండి.



**ఇవి పాటిం చండి...** శబ్ద కాలుష్యం గురించి విశ్లేషించేటప్పుడు మనం రెండు విషయాలు దృష్టిలో పెట్టుకోవాలి. మొదటిది. మనం వినే శబ్దం ఎంత తీవ్రత కలిగుంది? రెండోది.. ఆ శబ్దాన్ని మనం ఎంతసేపు వింటున్నాం. 80-85 డెసిబెల్స్ తీవ్రతతో ఉన్న శబ్దాన్ని 15-30 నిమిషాల పాటు వింటే మన వినికిడి శక్తి దాదాపు పాడవుతుందని నిపుణుల అంచనా. ఈ క్రమంలో మనం తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలేంటో చూద్దాం..


**ఇయర్ ప్లగ్స్ వాడండి..** అధిక తీవ్రత గల శబ్దాల నుంచి చెవులను రక్షించేందుకు ఇయర్ ప్లగ్స్‌ను వాడండి. ఒకవేళ శబ్దం వెలువడే చోట మీరు కచ్చితంగా ఉండాల్సిన పరిస్థితి ఉంటే ఇయర్ ప్లగ్స్ వాడడం వల్ల చెవులకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.

**అంత సౌండ్ వద్దు ...** వివిధ రకాల గ్యాడ్జెట్లలో మ్యూజిక్ వినేటప్పుడు తక్కువ సౌండ్‌తో వినడం అలవాటు చేసుకోండి. వాటివల్ల మనం అధిక శబ్దాల నుంచి మన చెవులను రక్షించిన వాళ్లమవుతాం. ఇది కాకుండా ఫోన్‌లో సంభాషించేటప్పుడు ఫోన్ వాల్యూమ్ తక్కువ చేసి మాట్లాడండి.

**60:60 రూల్ పాటించండి...** సంగీతం వినేటప్పుడు మ్యూజిక్ ప్లేయర్‌లో 60% వాల్యూమ్ పెట్టి వినండి. అది కూడా 60 నిమిషాల పాటే. ఆ తర్వాత చెవులకు కొద్దిసేపు విశ్రాంతి ఇవ్వడం అవసరం. ప్రైవేట్ పార్టీలు, కన్సర్ట్స్‌కి వెళ్లినప్పుడు స్పీకర్స్‌లో మ్యూజిక్ వినాల్సి వచ్చినప్పుడు ఇయర్ ప్లగ్స్ వాడండి. అవి దాదాపు 15 నుంచి 35 డెసిబెల్స్ వరకు శబ్దాన్ని మన చెవుల్లోకి వెళ్లడం నియంత్రిస్తాయి.

**కారులో జాగ్రత్త ..** సాధారణంగా కారులో ప్రయాణం చేసేటప్పుడు ఎక్కువ సౌండ్‌తో మ్యూజిక్ వింటుంటారు చాలామంది. కానీ అది ప్రమాదకరం. తక్కువ సౌండ్‌తో మ్యూజిక్ ఎంజాయ్ చేయడానికి ప్రయత్నించండి. ❑

# సృష్టికర్త భగవంతుడు



చాలా మంది మేము భగవంతుని పూర్తిగా నమ్మాం. అయినా దేవుడు మా మొర ఆలకించలేదు అంటూ ఉంటారు. అయితే భగవంతుని ఏదైనా కోర డానికి సర్వస్వ శరణాగతి ఎంత తేడా ఉందో తెలిపే ఉదాహరణ మనకు రామాయణంలో ఒకటి కనపడుతుంది. సీతమ్మ వారిని వెదుకుతూ వచ్చిన రామలక్ష్మణులకు హనుమ సుగ్రీవులు తారసపడటం వారి మైత్రి తర్వాత వాలి వధ గురించి చర్చకు వస్తుంది. ఈ సందర్భంలో సుగ్రీవుడికి రాముని మీద నమ్మకంలేక రెండు పరీక్షలు పెడతాడు. ఒకటి వాలి వధించిన దుందుభి కళేబరాన్ని కొంతదూరం అవతల పడేలా తన్నమనడం, రాముడు ఇది చేసినా, పూర్తిగా సుగ్రీవుడు వాలి రోజు కదిల్చే ఏడు సాల వృక్షాలలో కనీసం ఒకదానినైన కొట్టమంటాడు. రాముడు ఒకే బాణంతో ఏడు సాల వృక్షాలను కూల్చితే అపుడు సుగ్రీవుడు వెళ్లి వాలిని యుద్ధానికి పిలుస్తాడు. అయితే మొదటిసారి సుగ్రీవుడు యుద్ధంలో ఓడి వచ్చి తనను రక్షించలేదని రాముడిని అడిగితే ఇద్దరిలో తేడా గుర్తించ లేక పోయినందువల్ల వాలిని సంహరించలేదని చెబుతాడు రాముడు. రెండోసారి సుగ్రీవుడు మెళ్లో దండవేసి పంపిన తర్వాత కూడా వాలి సుగ్రీవుల మధ్య భీకరమైన యుద్ధం జరుగుతుంది. చివరకు సుగ్రీవుడు తన శక్తి కోల్పోయి ప్రాణాలు పోతున్నాయనే స్థితిలో రామునికోసం వెదికిన తర్వాతే రాముడు వాలిని సంహరిస్తాడు. ఎందుకిలా అని ఆలోచిస్తే ఇక్కడో మర్మం కనబడుతుంది. నిజానికి భగవానుడు సర్వాంతర్యామి. సకల చరాచర సృష్టికర్త అయిన భగవంతుడు. వాలిని గుర్తించలేకపోవడం అన్నది నిజం కాదు. దీనికి మొదటి కారణం రాముడు రామావతారంలో మానవుడిగానే ప్రవర్తిస్తాడు. కనుక ఒక మానవుడు ఒకే పోలికలతో ఉన్న ఇద్దరు కొత్త వ్యక్తులను ఎలా గుర్తించ లేడో అదే అక్కడ జరిగినట్లు మనం అర్థం చేసుకోవాలి. ❑

ఆధ్యాత్మికం

# అలిగి కూర్చుంటే..

భార్యాభర్తల మధ్య గొడవలు, అలకలు సహజం. అలక కొంత వరకు ముద్దుగానే ఉంటుంది. హద్దు దాటితేనే దాంపత్య బంధం బీటలు వారటానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే...



- ఇచ్చిన మాట తప్పినప్పుడు, పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాలను మర్చిపోయినప్పుడు భాగస్వామి మీద అలుగుతుంటారు. అయితే ఆ అలకను రోజుల తరబడి కొనసాగించొద్దు. గొడవ సద్దుమణకపోగా మరింత జఠిలమవుతుంది. వారే తెలుసుకోవాలి అనే పంతం ప్రదర్శించకుండా మీరే విషయాన్ని ముందు చెప్పేయండి. ఎదుటివారు చెప్పే కారణాన్నీ అర్థం చేసుకునేందుకు ప్రయత్నించండి.
- పని ఒత్తిడిలో ఉన్నప్పుడు నిజంగానే కొన్ని విషయాలు గుర్తుండకపోవచ్చు. అంతమాత్రాన విషయాన్ని అర్థం చేసుకోకుండా అలక చూపించవద్దు. ప్రతి చిన్న విషయానికీ ఇలా చేస్తుంటే వారి దృష్టిలో చులకన భావం ఏర్పడుతుంది. మర్చిపోయినందుకు అవతలి ఆరు పశ్చాత్తాపాన్ని ప్రదర్శిస్తే, బెట్టు చేయకుండా శాంతించండి. వాళ్లూ మరోసారి ఇలా జరగకుండా ఆలోచిస్తారు. కాదూకూడదు నా పంతమే నెగ్గాలి అనుకుంటే ఒక్కోసారి మీకు నిరాశే ఎదురుకావొచ్చు. ఏదో ఒక దశలో రాజీకి రావడమే అలకకు అందం. ❑

## ఇంగ్లండ్ సిరీస్ నుంచి హ్యారీబ్రూక్ ఔట్

**న్యూఢిల్లీ:** భారత గడ్డపై ఈసారి టెస్టుసిరీస్ గెలిచే పట్టుదలతో నెలన్న రరోజులముందేజట్టును ప్రకటించి ప్రత్యేకశిబిరం ఏర్పాటుచేసి ముమ్మర సాధనచేస్తోంది. మరో నాలుగురోజుల్లో మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా జట్టుకు భారీషాక్ తగిలింది. కొన్ని రోజులుగా




ఇంగ్లీష్‌జట్టుటెస్టు విజయాల్లో కీలకంగా ఉన్న యంగ్‌ప్లేయర్ హానయరీబ్రూక్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఈ సంగతి ఇంగ్లండ్‌వేల్స్ క్రికెట్‌బోర్డు ధృవీకరించింది.

ఈనెల 25నుంచి షురూ అయ్యే టెస్టుసిరీస్‌నుంచి హ్యారీబ్రూక్ తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలవల్ల ఆతడు ఈ సిరీస్‌మొత్తానికి అందుబాటులో ఉండటంలేదని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. ఇంగ్లండ్‌టెస్టు విజయాల్లోబ్రూక్‌ది కీలకపాత్ర. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి వన్డే తరహాలోపరుగులుచేయడం ఈతడి స్పెషల్. బ్రూక్‌స్థానంలో మరోప్లేయర్‌ని ఎంపికచేసారు. సర్రే బానయటర్ డాన్ ఆలరెన్స్‌ను జట్టుకు నియమించింది. 26 ఏళ్ల లారెన్స్ ఇప్పటివరకూ 11 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 29 సగటుతో 551పరుగులుచేసాడు.

## అండర్19 మ్యాచ్‌లో... భారత్-బంగ్లా ఆటగాళ్ల వాగ్వాదం




**బ్లూఫోంటీన్:** అండర్19 వన్డేప్రపంచకప్‌లో భారత్ బంగ్లాజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో క్రికెటర్లమధ్య ఘర్షణ జరిగింది. టీమిండియా కెప్టెన్ ఉదయ్ సహారన్ బంగ్లాదేశ్ ఆటగాడు ఆరిఫుల్ ఇస్లాంమధ్య మాటల యుద్ధం జరిగింది. టీమిండియా ఇన్నింగ్స్ 25వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారత జట్టు 31 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయి కష్టాల్లో ఉన్న దశలో ఓపెనర్ ఆదర్శ్ సింగ్ కెప్టెన్ ఉదయ్ సహారన్‌లు కలిసి మూడో వికెట్‌కు 116 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ఈజోడీని చీల్చడంలో బంగ్లా బౌలర్లు విఫలం అయి సహనం కోలన్పయారు. ఈక్రమంలో ఫీల్డర్లలో ఒకరయిన ఆరిపుల్ ఇస్లాం ఉదయ్ సహారన్‌ను ఏదో అన్నాడు. అదివిన్న సహారన్ ఆరిపుల్‌లో వాగ్వాదానికి దిగాడు.మరో బంగ్లా ఆటగాడు ముహ్ఫుజుర్ రేమాన్ రబ్బీకూడా అక్కడికి వచ్చాడు. మాటలయుద్ధం మరింతపెరిగింది. బంగ్లా ఆటగాడిపైకి ఉదయ్ దూసుకెళ్లడం విడియోలోకనిపించింది. ఇంతలోనే అంపైర్‌జోక్యంచేసుకుని ఆటగాళ్లకు సర్దిచెప్పాడు. దీనితో ఘర్షణ సద్దుమణిగింది.

## అయోధ్యరాముడికి సెంచరీ అంకితమిచ్చిన కీపర్ భరత్



**ముంబయి:** భదారత జట్టు వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ శ్రీరాముడిపై తన భక్తిని చాటుకున్నాడు. స్వదేశంలో ఇంగ్లండ్ లయన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అజేయ శతకంతోమెరిసిన భరత్ ఈ సెంచరీని అయోధ్యరాముడికి అంకితంచేసాడు. సెంచరీ కొట్టాక ఈ బ్యాటర్ వినూత్న సంబరాలుచేసాడు. శ్రీరాముడిలా విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలినట్లు అభినయించి కెమేరా కంటపడ్డాడు. ప్రస్తుతం ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ట జరగనుంది. రెండురోజుల క్రితమే 51 అడుగుల ఎత్తయిన రామ్‌లల్లా కృష్ణశిలా విగ్రహాన్ని గర్భగుడిలో పెట్టారు. ఈ బాలరాముడికే తన సెంచరీని అంకితమిస్తున్నట్లు శ్రీకర్‌భరత్‌ప్రకటించి తన భక్తిభావాన్ని చాటుకున్నాడు. భరత్ భారత్‌ఏజట్టు తరపున మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతున్నాడు. రెండోమ్యాచ్‌లో భరత్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 165 బంతుల్లో 116 పరుగులుచేసి జట్టును ఓటమినుంచి బయటపడేశాడు. భరత్ వీరోచిత ఇన్నింగ్స్‌తో భారత ఏ జట్టు మ్యాచ్‌ను డ్రాచేసుకుంది. ఈసెంచరీతో భరత్ తన ఎంపిక సరైనదేనని చాటాడు. అయితే తొలిమ్యాచ్‌లో వికెట్‌కీపర్ ఛాన్స్‌వస్తుందో లేదో అనుమానంగానే ఉంది.

## ప్రీక్వార్టర్స్‌తో ముగిసిన ఆండ్రీవా పోరు!



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచనల విజయాలతోనాలుగోరౌండ్‌కుచేరుకున్న రష్యా స్టార్ మిర్రా ఆండ్రీవా పోరాటం ప్రీక్వార్టర్స్‌లోనే ముగిసింది. రెండో రౌండ్‌లో ఆరో సీడ్‌ఓనస్ జబేర్‌ను ఓడించిన ఈ 16 ఏళ్ల యువతి ప్రీక్వార్టర్స్‌లో తొమ్మిదోసీడ్ బార్బరా క్రెజికోవా చేతిలో ఓడింది. ఆదివారంజాన్‌సెనా ఎరీనా వేదికగా ముగిసిన మహిళల ప్రీక్వార్టర్స్ పోరులో ఆండ్రీవా 6-4,3-6,2-6 తేడాతో క్రెజికోవా చేతిలో పరాజయం పాలయింది. ఈ విజయంతో క్రెజికోవా క్వార్టర్‌నసలో డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో పోటీపడుతోంది. తొలిసెట్ గెలిచిన ఆండ్రీవా తర్వాత అదేజోరు చూపించలేదు. రెండోసెట్‌నుంచి నరకెజికోవా పుంజుకుంది. ఆండ్రీవాను కోలుకోనీయకుండాచేసింది. వరుస సెట్లలో గెలిచి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. తొలిరౌండ్‌లోబ్రిటన్‌కుచెందిన పెరాను ఓడించిన ఆండ్రీవా రెండోరౌండ్‌లోజబేర్‌నుచిత్తుచేసింద.ఇ మూడోరౌండ్‌లో ప్యారీని ఓడించి ప్రీక్వార్టర్స్ అర్హత సాధించింది. అయితేప్రీక్వార్టర్స్‌లో మాత్రం గెలవలేకపోయింది.




## ఖేల్‌రత్న జోడీకి ఇండియా ఓపెన్‌లో నిరాశే!

**న్యూఢిల్లీ:** ఖేల్ రత్న అవార్డుగ్రహీతలజోడీ రుత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలకు ఇండియా ఓపెన్‌లో నిరాశే ఎదురయింది. స్వదేశంలోజరుగుతున్న టోర్నీలో ఈజోడీ 21-15, 11-21, 18-21 తేడాతో దక్షిణకొరియాకు చెందినమిన్ హ్యుక్ సియో సియుంగ్ జేలచేతిలో ఓడింది. ఇటీవలే మలేషియా ఓపెన్ ఫైనల్‌లోనున తదిపోరులో తడబడిన ఈ భారత్‌జోడీ తాజాగా ఇండియా ఓపెన్‌లో కూడా తడబడింది. ఆదివారం ముగిసిన పురుషుల డబుల్స్‌లో సాత్విక్ చిరాగ్‌లు తొలిసెట్‌ను గెలుచుకున్నారు. కానీ దక్షిణ కొరియా జోడీ రెండో రౌండ్‌లో అనూహ్యంగాపుంజుకుని సెట్‌ను చేసుకుంది. మిన్ సియోల దూకుడు ముందు భారత ద్వయం తేలిపోయింది. ఇక మూడో రౌండ్‌లోమన షట్లర్లు పోరాడినామూడు పాయింట్ల తేడాతో దక్షిణకొరియా జంటనే సెట్‌తోపాటు మ్యాచ్‌ను కూడా సొంతంచేసుకుంది. అలాగే పురుషుల సింగిల్స్ టైటిల్:లో చైనా ప్లేయర్ షియుకి 23-21, 21-17 తేడాతో హాంకాంగ్ కు చెందిన లీచెక్‌యూను చిత్తుచేసి టైటిల్‌సాధించాడు. మహిళల సింగిల్స్‌లోచైనీస్ తైపీకిచెందిన తైజూయింగ్‌టైటిల్ సాధించింది. తుదిపోరులో ఆమె 21-16, 21-12 తేడాతో చైనా క్రీడాకారిణి చెన్‌యూఫీని ఓడించింది. మహిళల డబుల్స్‌లోజపాన్ ద్వయం మత్సుమొటో నగహర 21-12, 21-13తేడాతో ఝంగ్ షుగ్జియన్ జెంగ్‌యు చైనా షట్లర్లనోడించి విజేతగా నిలిచింది.

## షోయబ్ మాలిక్ అరుదైన రికార్డు!



**కరాచి:** పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ సృష్టించిన ఓ రికార్డు నెట్టింట వైరల్ అవుతోంది. మళ్లీపెళ్లిచేసుకున్నట్లుప్రకటించిన తర్వాత షోయబ్ అరుదైన రికార్డు సాధించాడు. టి20ల్లో 13 వేలకుపైగా పరుగులుచేసిన తొలి ఆసియా క్రికెటర్‌గా అవతరించాడు. బంగ్లాదేశ్‌ప్రీమియర్‌లీగ్‌లో ఫార్చ్యూన్ బరిషల్‌తరపున బరిలోకి దిగాడు. రాంగ్‌పుర్ రైడర్స్ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యఛేదనలో షోయబ్ 18 బంతుల్లో 17 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి తన జట్టును గెలిపించాడు. టి20 కెరీర్‌లో 13,010 పరుగులుచేసిన బ్యాటర్‌గా షోయబ్ నిలిచాడు. ఆతడి కంటేక్రిస్‌గేల్ 14,562 పరుగులు చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. మాలిక్ మొత్తం 526 మ్యాచ్‌లు ఆడాడు. 124 అంతర్జాతీయ టీ20ల్లో 2435 పరుగులుచేసాడు. మిగిలినవన్నీ కూడా ఫ్రాంచైజీక్రికెట్‌లోనే ఆడాడు. పిపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్, కరిబియన్ లీగ్, బిపిఎల్‌తోసహా ఇతర టోర్నీల్లో పాల్గొన్నాడు. ఇక టెస్టులు వన్డేలకు వీడోనకలుపలికిన మాలిక్ టి20లకు రెస్ట్ ఇవ్వలేదు. ఫ్రాంచైజీ లీగుల్లో ఆడుతూనే జాతీయ జట్టులోకి వచ్చే ఛాన్స్‌కోసం ట్రైచేస్తున్నాడు. జూన్‌నుంచి ప్రారంభం అయేనయ పొట్టికప్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

## ఎలాంటి ఒటిపి లేకుండా కొత్త రకం చీటింగ్..కేంద్రం అలర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 21:** సైబర్ నేరాలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇలాంటి నేరాల విషయంలో కేంద్రం వినియోగదారులను పదేపదే హెచ్చరికలు జారీ చేస్తోంది. తాజాగా మరో మోసం గురించి హెచ్చరిక జారీ చేసింది. దేశ ప్రజలను సురక్షితంగా ఉండాలని



కోరింది. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖ కొత్త హెచ్చరికలు జారీచేసింది. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఎలాంటి ప్రమేయం లేకుండానే వినియోగదారుల బ్యాంకు ఖాతాలో డబ్బు ఖాళీ అవుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీచేసిన హెచ్చరిక. చాలా సందర్భాల్లో వినియోగదారులు ఒటిపిని అడగకుండానే బ్యాంకులో సొమ్ము ఖాళీ అవుతోంది. హ్యాకర్లు వ్యక్తులను ట్రాప్ చేసేందుకు ఫోన్‌కు సందేవం పంపుతున్నారు. మరో మాటలో చెప్పాలంటే, మీరు హ్యాకింగ్‌ను నివారించాలనుకుంటే ఇలా చేయండి అంటూ ఓ మెసేజ్ వస్తోంది. ఇది ఒక సంఖ్యను కూడా ఇస్తుంది. ఈ నంబర్‌కు దయల్ చేయాలని, లేని పక్షంలో తన ఫోన్ స్విచ్ ఆఫ్ అవుతుందని మెసేజ్ ఉంటుంది. అంటే ఫోన్ వల్ల ఉపయోగం ఉండదు. చాలా మందికి ఇది తెలియదు. మెసేజ్‌లో హ్యాకర్లు పంపుతున్న నంబర్‌కు మీరు దయల్ చేస్తే వారు ముందుగా మీ ఫోన్‌కు అన్ని యాక్సెస్‌ను కలిగి ఉంటారు. ఫలితంగా మీరు ఫోన్‌లో ఏమి చేస్తున్నారో హ్యాకర్ లేదా స్కామర్ తెలుసుకోవచ్చు. అప్పుడు మీరు ప్రమాదంలో పడిపోతారు. అంటే మీరు ఫోన్‌లో ఒటిపిని పొందరు. కానీ మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలు వారు తెలుసుకుంటారు. మీరు ఇలాంటి మోసాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలనుకుంటే, ముందుగా అలాంటి సందేశాలకు ప్రత్యుత్తరం ఇవ్వకండి. ఎందుకంటే ఫోన్ లేదా సిమ్ కార్డు హ్యాక్ అయితే ఫోన్లలో ఎలాంటి సమాచారం ఇవ్వరు. చాలా సందర్భాలలో మీరు యాప్‌ని ఫోన్‌కి డౌన్‌లోడ్ చేయమని కూడా అడగబడతారు. వాస్తవానికి ఇది విపిఎన్ యాప్, ఇది మీ ఫోన్ నుంచి మొత్తం డేటాను దొంగిలిస్తుంది. అయితే తెలియని నంబర్‌ల లింక్‌పై క్లిక్ చేయవద్దు.

## భారత్‌లో గ్లోబల్ కంపెనీల రిటైల్ బాట !

**న్యూఢిల్లీ, జనవరి 21:** అభివృద్ధి చెందుతున్న ఎమర్జింగ్ ఎకానమీగా ఇండియా ఎదుగుతోంది. దాంతో అంతర్జాతీయంగా చాలా దేశాల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తోంది. అందులో భాగంగానే గ్లోబల్ రిటైల్ కంపెనీలు ఇండియా బాట పడుతున్నాయి. దేశీయ వినియోగదారులను ఆకర్షించడానికి పెద్ద మొత్తంలో స్టోర్లు ఓపెన్ చేస్తున్నాయి. యువత గ్లోబల్ బ్రాండ్లకు ఆకర్షితులు అవుతుండడంతో ఇండియాలో తమ మార్కెట్ పెంచుకోవాలని కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఈ యేడాది ఇండియాలో విదేశీ కంపెనీలు స్టోర్లు ఓపెన్ చేయడానికి సుమారు 160 బ్రాండ్లు లోకల్ సంస్థలతో లేదా సొంతంగా స్టోర్లు పెట్టడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. విదేశీ కంపెనీలకు లోకల్ పార్టనర్లను వెతకడంలో సాయపడే ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ తాజాగా నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఒక యేడాదిలో ఇంత భారీగా విదేశీ బ్రాండ్లు ఇండియాకు రావడం ఇదే మొదటిసారి. విదేశీ కంపెనీలు వచ్చే ఐదేళ్లలో సుమారు 5వేల స్టోర్లను ఓపెన్ చేస్తాయని అంచనా. ఫలితంగా దాదాపు రూ.2078 కోట్లు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంది. ఇండియాలో తమ కార్యకలాపాలు సాగించాలనుకుంటున్న కంపెనీల్లో ఫుడ్ అండ్ బెవరేజెస్ సెక్టార్ సంస్థలే ఎక్కువగా ఉన్నాయని ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ చైర్మన్ గౌరవ్ మౌర్య పేర్కొన్నారు. ముఖ్యంగా కేఫ్, కాఫీ, చెయిన్స్ ఏర్పాటు చేయడానికి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు. సాధారణంగా బర్గర్లు, పిజ్జా స్టోర్లను విదేశీ కంపెనీలు ఎక్కువగా ఓపెన్ చేయడానికి ఆసక్తి చూపిస్తుంటాయి.



## మరిన్ని లేఆఫ్స్ తప్పవు: సుందర్ పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 21:** టెక్ కంపెనీల్లో కొలువుల కోతల కాలం కొనసాగుతోంది. రోజుకో కంపెనీ మొహమాటం లేకుండా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ నుంచి అతిపెద్ద ప్రకటన ప్రస్తుతం ఉద్యోగుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సహా కొత్త ప్రాధాన్యతలపై దృష్టిసారించిన గూగుల్ సెర్చ్ ఇంజిన్ దిగ్గజంలో మరిన్ని ఉద్యోగాల తొలగింపులు తప్పవని భారత సంతతికి చెందిన సిఇఒ సుందర్ పిచాయ్ టెక్కీలను హెచ్చరించారు. ఈ రోల్ ఎలిమినేషన్‌లు కూడా సంవత్సరం తగ్గింపుల స్థాయిలో లేవని, ప్రతి బృందాన్ని తాకబోవని సిబ్బందికి తాజాగా పంపిన ఇ-మెయిల్ ద్వారా వెల్లడించారు. మార్చుల్లో చాలా వరకు ఇప్పటికే ప్రకటించబడ్డాయని, కొన్ని బృందాలు అవసరమైన చోట యేడాది పొడవునా నిర్దిష్ట వనరుల కేటాయింపు నిర్ణయాలను తీసుకుంటాయని, కొన్ని పాత్రలు ప్రభావితం కావచ్చున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణ ప్రమాదాల కారణంగా గూగుల్ గడచిన యేడాది కాలంలో ఏకంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే క్రమంలో పనిలో సమర్థత, సృజనాత్మకత కోసం ఏఐని ఉపయోగించాలనే ఒత్తిడి మధ్య కంపెనీ తన గ్లోబల్ యాడ్ టీమ్ నుంచి వందల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గూగుల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రకటనలు చేసే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు మెరుగైన మద్దతును అందించే క్రమంలో తీసుకున్న కోతలుగా చెప్పబడింది. కొత్త యేడాది 2024 ప్రారంభం నుంచి గమనిస్తే అమెజాన్ తన ట్విచ్ విడియో స్ట్రీమింగ్, మెజాన్ ఎంజిఎం స్టూడియోలలో వందలాది మంది వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని సిబ్బందిని కూడా తగ్గించింది. కరోనా కాలంలో అమెరికాకు చెందిన సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ దాదాపు 20వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. అలాగే అమెజాన్ మొత్తంగా 27వేల మందిని తొలగించాల్సి వచ్చింది.




## వాణిజ్యం

## కంపెనీల ఆర్థికవృద్ధిపై సిఇఒల ధీమా

**ముంబై, జనవరి 21:** పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల్లో భారతీయ సిఇఒ హవా కొనసాగుతూ ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి తాజాగా వారిపై జరిపిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఎక్కువ శాతం మంది ఒకే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్‌లోని మెజారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సిఇఒ) రాబోయే 12 నెలల్లో దేశ ఆర్థిక వృద్ధిపై ఆశాజనకంగా ఉన్నట్లు పిడబ్ల్యుసి సర్వే వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 4,702 మంది సిఇఒలలో దేశంలోని 79 సిఇఒలు అభిప్రాయాల ఆధారంగా నివేదిక తయారైంది. వారిలో 86 శాతం మంది ఆర్థిక వ్యవస్థ మెరుగుదలపై నమ్మకంతో ఉన్నారు. గతయేడాది తో పోలిస్తే 30శాతం మంది పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. ఇందుకు విరుద్ధంగా గ్లోబల్ సిఇఒలలో కేవలం 44 శాతం మంది మాత్రమే తమ భూభాగాల్లోని ఆర్థిక అవకాశాల గురించి ఒకే విధమైన ఆశావాదాన్ని పంచుకుంటున్నారు. 2023లో తొమ్మిదవ ర్యాంకు సాధించిన ఇండియా, గ్లోబల్ సిఇఒలకు ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా ఐదవ స్థానానికి చేరుకుంది. దీంతో ప్రపంచ స్థాయిలో భారతదేశ సానుకూల ఆర్థిక దృక్పథం కనిపిస్తోంది. దేశంలోని 62 శాతం మంది బిజినెస్ హెడ్స్ వచ్చే యేడాది తమ కంపెనీల వృద్ధిపై చాలా నమ్మకంగా అంచనాలను వ్యక్తం చేశారు. అయితే గ్లోబల్ సిఇఒలలో కేవలం 37శాతం మంది మాత్రమే ఇలాంటి విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు సర్వే హైలైట్ చేస్తోంది. ద్రవ్యోల్బణం, సైబర్ అటాక్‌లు రాబోయే 12నెలల్లో తమ కంపెనీలకు ప్రాథమిక ముప్పుగా భారత సిఇఒలు గుర్తించారు. ఇండియన్ సిఇఒలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని సగం మంది ప్రధాన ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నట్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఇటీవల నివేదించింది. కఠినమైన ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ చీలికలు, జనరేటివ్ ఏఐ వేగవంతమైన అభివృద్ధి వంటి సవాళ్లు ఉన్నాయి. ఇందుకు అదనంగా నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ డేటా ప్రకారం ఆహార ధరల పెరుగుదల కారణంగా డిసెంబరు 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుంది.



## టైర్ల పరిశ్రమకు రెడ్ సీ ఎఫెక్ట్..

**ముంబై, జనవరి 21:** భారతదేశంలోని టైర్ల పరిశ్రమ ఎర్ర సముద్రం అంతరాయం కారణంగా రవాణా సమయాలు, సరకు రవాణా ధరలపై ప్రభావం చూపుతోంది. ఈ పరిణామాలు టైర్ల ఎగుమతులతో పాటు వాటికి అవసరమైన ముడిపదార్థాల దిగుమతులను కూడా భారీగా దెబ్బతీస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కేప్ ఆఫ్ గుడ్ హోప్ ద్వారా నౌకలను మళ్లించడం వల్ల ఇండియా-రోటర్‌డ్యామ్ సరకు రవాణా ధరలు 3-4రెట్లు పెరిగాయని, అలాగే రవాణా సమయం 14 రోజులు పెరిగిందని ఆటోమోటివ్ టైర్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ బుధ్రాజా వెల్లడించారు. తూర్పు తీరానికి 8-10 రోజులు పెరిగిందన్నారు. పశ్చిమ తీరానికి సరకు రవాణా ధరలు రెట్టింపు కాగా, తూర్పు తీరానికి 40 శాతం పెరిగింది. కంటైనర్ లభ్యత కూడా కొంతమేర ప్రభావం చూపిందని, అయితే కార్యకలాపాలకు అంతరాయం కలగలేదని స్పష్టం చేశారు. భారత్ నుంచి యుఎస్ ఈస్ట్ కోస్ట్, యూరప్, పశ్చిమ ఆసియా తూర్పు, ఆఫ్రికా దేశాలకు సరకులను పంపడానికి ఎర్ర సముద్రం ఒక ప్రముఖ ఛానెల్. సౌత్‌ల్యాండ్ రబ్బర్ గ్రూప్‌తో కలిసి పనిచేస్తున్న రాజీవ్



థారియన్, భారతీయ మార్కెట్‌కు సహజ రబ్బరు ప్రధాన ప్రాసెసర్ అలాగే దిగుమతిదారు కూడా. ప్రస్తుత సమయంలో వివిధ దేశాల మధ్య రవాణా ఛార్జీలు 100 నుంచి 300శాతం మేర పెరిగాయి. కంటైనర్‌ల కొరత తీవ్రంగా ఉంది. సముద్రయానంలో బాక్సులకు ఎక్కువ సర్క్యులేషన్ సమయం ఉండడం వల్ల అన్ని ప్రదేశాల నుంచి ప్రణాళికాబద్ధమైన సరుకులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా, యూరప్‌లోని అనేక టైర్ కంపెనీలు సమీప షిప్‌మెంట్‌ల కోసం దూకుడుగా కొనుగోలు చేయడానికి, రాబోయే వారాలు, నెలల్లో షిప్పింగ్‌లో ఆలస్యం అయ్యే ప్రమాదం కారణంగా ఎన్ఆర్‌తో సహా ముడిపదార్థాల బఫర్ స్టాక్‌ను పెంచడానికి దారితీసిందన్నారు. సాధారణంగా రబ్బర్ ఉత్పత్తి అత్యధికంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో ఉంటుంది. ఆ తర్వాత చలికాలం కారణంగా చాలా దేశాలు తక్కువ ఉత్పత్తి సీజన్‌లోకి వెళతాయని తెలుస్తోంది. ఎర్ర సముద్ర సంక్షోభం పరిశ్రమ దేశీయ కొనుగోళ్లను ప్రభావితం చేయలేదని ఇండియన్ రబ్బర్ డీలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.